


కలిసి పుట్టారు..
కలిసే పోయారు!

- రైలు ఢీకొని కవలల మృత్యువాత
- మృత్యుశకటంగా మారిన రైలు
- ఆడుకుంటూ వెళ్లి.. అనంత లోకాలకు..
- చెల్లా చెదురుగా పడిన మృతదేహాలు
- కామారెడ్డి జిల్లా నర్సన్నపల్లిలో ఘటన
- కంటతడి పెట్టిన గ్రామస్థులు

..వివరాలు 9లో

ఆంధ్రజ్యోతి
www.andhrajyothy.com



నిజామాబాద్
20
మంగళవారం 22 ఆగస్టు 2017



ఖజానా ఖాళీ!

- మూడేళ్లయినా నయా పైసా నిధులకు నోచుకోని జిల్లా పరిషత్
- మండలాలకు సైతం గ్రాంట్‌లు కరువు
- సీనరేజ్ నిధులూ ప్రభుత్వ ఖాతాల్లోకి
- నిలిచిపోయిన బీఆర్‌జీ నిధులు
- ఉత్సవ విగ్రహాల్లా మారిన జడ్పీటీసీలు
- చైర్మన్ సహా గ్రామాల్లో తిరగలేకపోతున్న సభ్యులు
- ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని వేడుకోలు

జిల్లా పరిషత్ పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు గడిచింది. అయినా నేటికీ నయా పైసా కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి విడుదల కాలేదు. కేంద్ర ప్రభుత్వ నిధులు సైతం నిలిచిపోయాయి. దీంతో జడ్పీ చైర్మన్ సహా.. సభ్యులంతా ఉత్సవ విగ్రహాలుగా మారిపోయారు. వారి స్థాయిలో ఒక్కటంటే ఒక్క పనిని కూడా చేయించుకోలేని దుస్థితిలో వారున్నారు. ఈ క్రమంలో వారు గ్రామాల్లో తిరగలేక పోతున్నారు. చివరకు వారు చిన్నచిన్న పనుల కోసం ఎమ్మెల్యేలు, ఎంపీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. నిధులు లేక.. వచ్చే పన్నులు రాక.. పోయిన చోటల్లా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతుండడంతో ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోవాల్సి వస్తోందని జడ్పీటీసీ సభ్యులు వాపోతున్నారు. ఇకనైనా సీఎం కేసీఆర్ స్పందించి జిల్లా, మండల పరిషత్‌లకు నిధులు కేటాయించాలని వారు కోరుతున్నారు. మరి రాష్ట్ర సర్కారు ఎప్పుడు స్పందిస్తుందో వేచి చూడాల్సిందే..

(ఆంధ్రజ్యోతి, నిజామాబాద్)

జిల్లాపై పోలీసుల నిఘా

- పండుగల సందర్భంగా భారీ పోలీస్ బందోబస్తు
- మొబైల్ పెట్రోలింగ్‌కు ప్రత్యేక బృందాల ఏర్పాటు
- జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టులు
- సభలు, సమావేశాలకు అనుమతి తప్పనిసరి చేసిన పోలీస్ శాఖ



నగరంలో మోహరించిన స్పెషల్ మొబైల్ పెట్రోలింగ్ బృందం


7

ఎస్సారెస్పీకి జలకళ

- భారీగా వచ్చి చేరుతున్న వరద
- ఒకేరోజు వచ్చి చేరిన పదకొండు టీఎంసీల నీరు
- ఇంకా కొనసాగుతున్న వరద
- మంగళవారం సాయంత్రం వరకూ వచ్చే అవకాశం
- ఆయకట్టు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పెరిగింది. మహారాష్ట్రతో పాటు నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో పడిన వర్షంతో గోదావరి, మంజీరా నదులు పోటెత్తాయి. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఒక్కరోజులోనే ఎస్సారెస్పీకి 11 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ఎస్సారెస్పీ పరీవాహక ప్రాంతాలలో శని, ఆదివారాలలో కురిసిన భారీ వర్షానికి వరద ఉధృతి పెరిగింది. మంగళవారం సాయంత్రం వరకు వరద ఇలాగే కొనసాగే అవకాశం ఉన్నట్టు ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.

......వివరాలు 7లో



కొత్త నీటితో జలకళను సంతరించుకున్న ఎస్సారెస్పీ. 1065.60 అడుగులకు చేరిన నీటిమట్టం (ఇన్‌సెట్లో..)

నేడు 'మంచిప్ప'పై ప్రజాభిప్రాయ సేకరణ

- 120 గ్రామాల రైతులకు ఆహ్వానం
- నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వద్ద ఏర్పాట్లు
- రైతుల అభిప్రాయాలను సేకరించనున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు
- జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను సైతం సేకరించే అవకాశం -2లో

వినాయక చవితి ఉత్సవాలు, జెండా జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

● నాగేశ్వర్, కమిషనర్, నగర పాలక సంస్థ

వినాయక చవితి, జెండా బాలాజీ జాతర తదితర ఉత్సవాలకు నగరపాలక సంస్థ తరపున ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్ తెలిపారు. కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి సుమారు 15లక్షల రూపాయలు వెచ్చించి రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చడం, తాత్కాలిక మరమ్మతులు చేపడుతున్నామన్నారు. ఈ నేపథ్యంలో కమిషనర్ నాగేశ్వర్‌తో 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూ..



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: వినాయక చవితి ఉత్సవాలకు నగరంలో ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

కమిషనర్: నగరంలోని వినాయక రథయాత్ర సాగే రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చడం, తాత్కాలికంగా కంకర పౌడర్, మట్టి వేసి చదును చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే ప్రదేశాల్లో కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

కమిషనర్: గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభమయ్యే దుబ్బ ప్రాంతం నుంచి గణపతుల బావి వరకు రోడ్లు చదును చేయిస్తున్నాం. అపారిశుధ్య సమస్య లేకుండా తగిన ప్రణాళిక రూపొందించాం. తాగు నీటి వసతి కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నిమజ్జనానికి ఎన్ని క్రేన్‌లు ఏర్పాటు చేస్తున్నారు?

కమిషనర్: వినాయక విగ్రహాల నిమజ్జనానికి నగరంలోని వినాయక్‌నగర్‌లో గణపతుల బావి వద్ద ఒక క్రేన్, నిర్మల్ జిల్లా బాసర గోదావరి నది వద్ద రెండు భారీ క్రేన్లను ఏర్పాటుచేస్తున్నాం. గణపతుల బావి చుట్టూ బారికేడ్లను ఏర్పాటు చేసి రద్దీని నియంత్రించనున్నాం.

ఆంధ్రజ్యోతి: ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

కమిషనర్: గణేష్ నిమజ్జనాన్ని పురస్కరించుకుని గోదావరి నది వద్ద ఆరుగురు గజ ఈతగాళ్లను నియమిస్తున్నాం. అలాగే ఫ్లడ్‌లైట్లు, పోలీస్ శాఖ సూచించిన ప్రదేశంలో సీసీ కెమెరాలు బిగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.

ఆంధ్రజ్యోతి: ఉత్సవాలను పురస్కరించుకుని మరమ్మతులకు ఎంత మొత్తం నిధులు కేటాయించారు?

కమిషనర్: నగరపాలక సంస్థ ద్వారా రోడ్లపై ఏర్పడిన గుంతలు పూడ్చేందుకు ఐదు జోన్లకు కలసి సుమారు 15 లక్షల రూపాయలు కేటాయించాం. టెండర్ల ప్రక్రియ మంగళవారం పూర్తవుతుంది. అనంతరం పనులు ప్రారంభిస్తాం.

ఆంధ్రజ్యోతి: జెండా జాతర ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

కమిషనర్: జెండా జాతర ఉత్సవాలు జరిగే ప్రదేశంలో పారిశుధ్యం, వీధిలైట్లు ఏర్పాటు, తాగునీటి వసతి తదితర సౌకర్యాలు కల్పించేందుకు నిర్ణయించడం జరిగింది. తదనుగుణంగా సిబ్బందిచే పనులు జరుగుతాయి.

- ఇందూరు

బాసర సమాచారం

అక్షర శ్రీకార పూజ: ఆలయంలోని రెండు మండపాల్లో ఈ పూజలు జరుపుతారు. రూ.100 టికెట్టువారికి ఆలయం వెలుపలున్న మండపం, రూ.1000 టికెట్టువారికి ప్రధానాలయ ముందుభాగంలో పూజలు నిర్వహిస్తారు. ఉదయం ఆరున్నర నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ప్రతిరోజూ పూజలు నిర్వహిస్తారు.

అభిషేక పూజ: ఉదయం నాలుగున్నర నుంచి ఆరు గంటల వరకు జరుగును. రూ.200 టికెట్టుతో ఇద్దరికి అనుమతిస్తారు.

సాధారణ దర్శనం: ఉదయం ఏడు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు అమ్మవారిని దర్శించుకోవచ్చు.

కుంకుమార్చన: రూ.150 టికెట్టుతో ఆలయ ప్రాంగణంలోని మండపంలో ఈ పూజ నిర్వహించుకోవచ్చు. ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటల నుంచి పది గంటల వరకు జరుపుతారు. విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ పూజను నిర్వహిస్తారు.

ఇతర పూజలు: ప్రతి శుక్రవారం మాత్రమే సువర్ణ పుష్పార్చన ఉదయం ఎనిమిది నుంచి పది గంటల వరకు (రూ. 1116/-)

పల్లకి సేవ : రాత్రి అమ్మవారి హారతి అనంతరం

నేడే మంచిప్పపై ప్రజాభిప్రాయ సేకరణ

● 120 గ్రామాల రైతులకు ఆహ్వానం ● రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వద్ద ఏర్పాట్లు
● రైతుల అభిప్రాయాలను సేకరించనున్న అధికారులు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

మంచిప్పపై ఎట్టకేలకు ప్రభుత్వం కదిలింది. ప్రాణహిత-చేవెళ్ల ప్యాకేజీ పనుల్లో వేగం పెంచింది. ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వేదికగా రైతులు, పార్టీల నేతలు, వివిధ సంఘాల నుంచి మంగళవారం ప్రజాభిప్రాయం సేకరించనుంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు శాఖ ఆధ్వర్యంలో ఈ ప్రజాభిప్రాయ సేకరణను చేపడుతున్నారు. జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డితోపాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, ఇరిగేషన్, వ్యవసాయ శాఖ, అటవీ శాఖ అధికారులతోపాటు పలు శాఖల అధికారులు ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొంటున్నారు. జిల్లాలో ప్రాణహిత-చేవెళ్ల 20, 21 ప్యాకేజీలు దశాబ్దం కింద చేపట్టారు. ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్ మీద ఆధారపడి చేపట్టిన ఈ ప్యాకేజీ పనుల సొరంగ మార్గాలు పూర్తయ్యాయి. వైఎస్ హయాంలో 20, 21, 22 ప్యాకేజీలకు శంకుస్థాపనలు చేశారు. సుమారు 3.02 లక్షల ఎకరాలకు సాగునీరందించేలా వీటిని డిజైన్ చేశారు. ఈ ప్యాకేజీ పనులు కాంగ్రెస్ హయాంలో కొంత ఆలస్యంగా మొదలయ్యాయి. రాష్ట్రం ఏర్పడే వరకు 20, 21 ప్యాకేజీ పనుల సొరంగ మార్గాలు కొంతమేర పూర్తయ్యాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ పనులను కొంత కాలం నిలిపివేశారు. ప్రాజెక్టుల రీడిజైన్ కింద 20, 21 ప్యాకేజీలను కాళేశ్వరం పథకం కింద కలిపారు. పనులకు ఆమోదం తెలిపారు. ప్రాజెక్టుకు అతి ముఖ్యమైన సొరంగం పనులు దాదాపు పూర్తయ్యాయి. అతి ముఖ్యమైన మంచిప్ప ప్రాజెక్టు, కాలువల నిర్మాణానికి పర్యావరణ అనుమతులు తప్పనిసరి కావడంతో ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నారు. మొదట ఈ ప్యాకేజీల కోసం కొండెం చెరువును అభివృద్ధి చేశారు. రీడిజైన్‌లో భాగంగా అది సరిపోయే పరిస్థితి లేకపోవడంతో మంచిప్ప చెరువును, కొండెం చెరువును కలిపి మూడున్నర టీఎంసీల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం కోసం సుమారు రెండువేల ఎకరాల భూమి అవసరమవుతుంది. దీనిలో అటవీ భూములు 786 ఎకరాలు కాగా, మిగిలిన 12వందల ఎకరాలు రైతుల భూములున్నాయి. ఈ ప్రాజెక్టుకు పెద్ద కాలువల పైపులు వేసేందుకు భూములు అవసరమున్నాయి. ఈ రెండు ప్యాకేజీల పరిధిలో 1.80లక్షల ఎకరాలకు సాగునీరందించే విధంగా డిజైన్ చేస్తున్నారు. సాగునీరు సరఫరా చేసే ప్రెషర్ పైపులకు కూడా రైతుల అనుమతి తప్పనిసరి కావడంతో ఈ ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణకు ఈ రెండు ప్యాకేజీల పరిధిలోని నిజామాబాద్ రూరల్, ఆర్మూర్, బాల్కొండ నియోజకవర్గాల పరిధిలోని 120 గ్రామాల రైతులను ఆహ్వానించారు. రైతులు భూములు, ఇళ్లు కోల్పోతే వారి అభిప్రాయాలను అధికారులు సేకరిస్తారు. పార్టీల నేతలు, ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను కూడా తీసుకుంటారు. ఈ పనులను వేగంగా చేసేందుకు నిర్ణయించడంతో ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నారు. ఈ సమావేశం సందర్భంగా ఆయా గ్రామాల వారిని మాత్రమే అనుమతించే అవకాశం ఉంది. ఈ ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా రాజీవ్‌గాంధీ ఆడిటోరియం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు ఏ విధమైన అభిప్రాయాలు వెల్లడిస్తారో మంగళవారం తేలనుంది. అధికారులు మాత్రం అన్ని ఏర్పాట్లను చేశామని తెలిపారు. రైతుల అభిప్రాయాలతో పాటు సమావేశాన్ని వీడియో తీయనున్నారు. కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ప్రజల అభిప్రాయాలను పంపిస్తారు. ఇప్పటికే మంచిప్ప ప్రజలకు సీఎం హామీ ఇచ్చినందున ఎమ్మెల్యేల అభిప్రాయాలకు అనుగుణంగానే ఆయా గ్రామాల రైతులు వచ్చే అవకాశం ఉంది. కాలువల నిర్మాణం కాకుండా పైపులు వేయడం కారణంగా రైతుల నుంచి కూడా ఎక్కువగా వ్యతిరేకత రాదని ప్రజాప్రతినిధులు భావిస్తున్నారు. అధికారులు మాత్రం పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేశారు. కొన్ని సంఘాలు మాత్రం వ్యతిరేకంగా కార్యకలాపాలు చేసే అవకాశం ఉండటంతో ముందస్తుగా జిల్లా యంత్రాంగం అన్ని చర్యలను చేపట్టింది. మంచిప్పకు ఎన్ని ఎకరాల భూములు అవసరం ఉన్నాయనేది ఈ ప్రజాభిసేకరణలో పూర్తిస్థాయిలో తేలనుంది.



మంచిప్ప చెరువు

భక్తిశ్రద్ధలతో ఎడ్ల పొలాల అమావాస్య

నిజామాబాద్ కల్చరల్: జిల్లావ్యాప్తంగా వ్యవసాయదారులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో ఎడ్లపొలాల అమావాస్య ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. ఉదయం నుంచే బసవన్నలకు మంగళస్నానాలు చేయించి కొత్త దుస్తులు, గొంగళ్లు, మూదాళ్లు, గజ్జెలతో బసవన్నలను ముస్తాబుచేశారు. బసవన్నలకు ఇష్టమైన నైవేద్యాలను తయారుచేసి సమర్పించిన అనంతరం గ్రామాల్లో ఊరేగింపు నిర్వహించారు. ఊరేగింపు దారిపొడవునా బసవన్నలకు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపారు. బసవన్నా.. పాడిపంటలతో మమ్మల్ని చల్లగా చూడండి అని వేడుకుంటూ భక్తులు పూజలు చేశారు. పలు ప్రాంతాల్లో బసవన్నలు, గోవులకు వేడుకగా కల్యాణాలను నిర్వహించారు. ఉదయం నుంచే గ్రామీణ ప్రాంతాల్లో సందడి నెలకొంది. ఎడ్లతో ఎలాంటి పనులు చేయించకుండా, వాటిని ముస్తాబుచేసి గ్రామ దేవతల చుట్టూ తిప్పుతూ ఊరేగింపుగా తీసుకువెళ్లారు.

గృహాల్లో మహిళల ప్రత్యేక పూజలు

ఎడ్లపొలాల అమావాస్యను పురస్కరించుకుని గృహాల్లో మహిళలు ప్రత్యేక పూజలను చేపట్టారు. ఉదయాన్నే నిద్రలేచి ఇళ్లంతా శుభ్రం చేసుకుని, వేదికపై మట్టితో తయారుచేసిన ఎడ్ల ప్రతిమలకు ప్రత్యేక పూజలు జరిపారు. బసవన్నలకు పంచామృతాభిషేకాన్ని నిర్వహించారు. గృహాలకు వచ్చిన బసవన్నలకు మంగళహారతులతో స్వాగతం పలికి దాణాను సమర్పించారు. ముత్తయిదులకు వాయినాలను ఇచ్చి పుచ్చుకున్నారు.

సోమావతి వ్రతాలను ఆచరించిన సుహాసినులు

శ్రావణ అమావాస్య రోజు సుహాసినులు సోమావతి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఉదయాన్నే సోమావతి వ్రతానికి కావాల్సిన వస్తువులను సమకూర్చుకుని యథాశక్తిగా కళశ, గణపతి, గౌరీ, శివపార్వతుల సోమావతి వ్రతాలను నిర్వహించారు. సోమావతి వ్రత విశిష్టతను తెలిపే కథను బ్రాహ్మణుల ద్వారా విన్నారు. అమ్మా.. మమ్మల్ని చల్లగా చూడు తల్లీ.. అని వేడుకుంటూ పెసర్లు, శనగలు, మినుములతో చేసిన నైవేద్యాలను సమర్పించుకున్నారు. సోమావతి రూపంగా భావించే మర్రిచెట్టుకు దారాలు చుడుతూ ప్రత్యేక పూజలు జరిపారు. ముత్తయిదువులకు పండ్లు, ఆకు, వక్కను వాయనాలుగా ఇచ్చుకున్నారు.



బోధన్ మండలం సాలూరలో ఎడ్లకు పూజలు

ఆధ్యాత్మికం

ఓంకారం విశిష్టత

ఓం అన్నది మంత్రం కాదు... మత సంబంధమైనది అసలే కాదు... వేదాలతో నిక్షిప్తమైన ఓంకార నాదం మావన ఆరోగ్య రహస్యానికి ఒక సూత్రం. ప్రాచీన కాలంలో రుషులు వాతావరణ ప్రతికూల పరిస్థితులను తట్టుకుని ఉపవాస దీక్షలతో కూడా ఆరోగ్యవంతులుగా ఉండటం వెనుక ఓంకార నాదమే రహస్యం. నాభిలోంచి లయబద్దంగా ఓంకార పదాన్ని పలక గలిగితే మానవుడి ఆరోగ్యం పరిపూర్ణంగా ఉంటుంది. ఓంకారం పదిహేను నిమిషాలపాటు ఉచ్ఛరించగలిగితే రక్తపోటు తగ్గుతుందట. రక్తప్రసరణ సక్రమంగా జరిగి గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇలా ఓంకారంలో ఉన్న మహాత్యం ఇదే.

- కామారెడ్డి టౌన్

లీడర్ వాయిస్

ఏకీకృత సర్వీసు రూల్స్‌ను అమలు చేయాలి

● బాలచందర్, ఎస్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు



ఉపాధ్యాయులందరికీ ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు చేయాలి. జడ్పీ ఉపాధ్యాయులకు సైతం పదోన్నతుల్లో అవకాశం కల్పించాలి. జీవో నెంబర్ 223ను రద్దుచేసి, జీవో నెంర్ 302ను పునరుద్ధరించాలి. లెక్టరర్ పోస్టుల్లో 50 శాతం వరకు ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలి. డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారి పోస్టులను రద్దుచేయరాదు

- నిజామాబాద్ రూరల్

వృద్ధుల సంరక్షణ కనీస బాధ్యత
● సీనియర్ సివిల్ జడ్జి చంద్రకళ

మోపాల్: వృద్ధులనుకాపాడవల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సూర్యచంద్రకళ అన్నారు. సోమవారం ఆమె నిజామాబాద్ మండలం బోర్గాం గ్రామంలోని సాయిగంగ శరణాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వృద్ధుల పోషణకు, రక్షణకు చట్టపరమైన ఏర్పాట్లు ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ వృద్ధుల జీవితాలలో వెలుగులు నింపాలన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఆమె కోరారు. వారికి సమాజం, స్వచ్ఛంద సేవాసంస్థలు సహాయం అందించాలన్నారు. తోడు ఉన్నారనే భావన, నమ్మకం వారిలో కలిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో యువకుడి అదృశ్యం

బోధన్: పట్టణంలోని శక్కర్‌నగర్‌కు చెందిన నాగుల రాజశేఖర్ (22)అనే యువకుడు అదృశ్యమయ్యాడు. రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి మోహన్‌రావు రెండో కుమారుడైన శేఖర్ ఈ నెల 19న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సురేందర్‌రెడ్డి తెలిపారు.

'ఆధార్' చేయని పాఠశాలలపై కొరడా

● బోగస్ విద్యార్థుల నమోదు ఆపడమే విద్యాశాఖ లక్ష్యం
● గడువు పొడిగించినా పట్టని పాఠశాలలు
● 674 మంది ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తాఖీదులు

నిజామాబాద్ అర్బన్: విద్యార్థుల సంఖ్యను కచ్చితంగా నిర్ధారించే లక్ష్యంతో ఆధార్ కార్డు నెంబర్‌తో విద్యార్థుల వివరాలను 'ఆన్‌లైన్'లో నమోదు చేయాలన్న ప్రభుత్వ ఆదేశాలను పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బేఖాతరు చేశారు. ఆధార్‌తో విద్యార్థుల వివరాలు నమోదు చేయడానికి ఈ నెల 10తో ముగిసింది. దీంతో విద్యాశాఖ గడువు తేదీని 20కి పొడగించింది. అయినా ఆశించిన ఫలితం పెద్దగా కనిపించలేదు. మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఉచిత పుస్తకాల పంపిణీ, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు చేపట్టే లక్ష్యంతో ప్రభుత్వం రూపొందించిన ఈ కొత్త విధానాన్ని అటు ప్రభుత్వ, ఇటు ప్రైవేటు పాఠశాలలు పట్టించుకో లేదు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,015 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల్లో 91,443 మంది విద్యార్థులు చదువుతున్నారు. కాగా, మిగిలిన 545 ప్రైవేటు పాఠశాలల్లో 1,20,000 మంది విద్యనభ్యసిస్తున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 886 పాఠశాలలు మాత్రమే విద్యార్థుల వివరాలను ఆధార్‌తో సహా నమోదు చేశాయి. 674 పాఠశాలలు విద్యార్థుల వివరాలు నమోదు చేయలేదు. ఇందులో 300 ప్రభుత్వ పాఠశాలు, 374 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. విద్యాశాఖ ఆదేశాలను బేఖాతరు చేసిన 674 పాఠశాలలపై జిల్లా విద్యాశాఖ అధికారి సీరియస్ అయినట్లు తెలిసింది. సదరు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు నోటీసులు ఇచ్చేందుకు జిల్లా విద్యాశాఖ సిద్ధమైంది. ఇప్పటికే ఆ నోటీసులపై జిల్లా విద్యాశాఖ అధికారి సంతకం చేసినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లో సదరు ప్రధానోపాధ్యాయులకు నోటీసులు అందజేయనున్నారు. ఈనెల 31లోగా పూర్తి చేయని వారిపై శాఖపరమైన చర్యలు ఉంటాయని జిల్లా విద్యా శాఖ అధికార వర్గాల ద్వారా తెలిసింది. ప్రభుత్వ పథకాలను విద్యార్థులకు సక్రమంగా అందేలా విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు ఆదేశాలు ఇచ్చినా.. ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ సహకారం తీసుకుంటూ బోగస్ విద్యార్థులతో నడుస్తున్న పాఠశాలలు ఎక్కడ మూత పడతాయోననే భయంతో కొంతమంది విద్యా శాఖ ఆదేశాలను బేఖాతరు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బోగస్ విద్యార్థుల సంఖ్యను అరికట్టి, మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పుస్తకాల పంపిణీ తదితర సంక్షేమ పథకాలపై అనవసర వ్యయాన్ని తగ్గించడం ద్వారా ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో నిధులు ఆదా చేసేందుకు విద్యాశాఖ చేస్తున్న ప్రయత్నాలు ఏ మేరకు సత్ఫలితాలిస్తాయో కాలమే సమాధానం చెప్పాలి.

డయల్ యువర్ సీపీలో 8 ఫిర్యాదులు

● ఫిర్యాదీల సమస్యలను పరిష్కరించని అధికారులకు సీపీ కార్తికేయ చివాట్లు

ఖిల్లా: పోలీసు శాఖలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ సీపీ' కార్యక్రమానికి మొత్తం 8 ఫిర్యాదులు వచ్చినట్లు నగర పోలీస్ కమిషనర్ కార్తికేయ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి 11 గంటల వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలో నుండి ప్రజలు తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై 08462-228433 ఫోన్ నెంబర్ ద్వారా ఫిర్యాదులు ఇచ్చినట్లు సీపీ వివరించారు. ఆ ఫిర్యాదులపై స్పందించని అధికారులను మందలించామన్నారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ సీహెచ్ వెంకన్న పాల్గొన్నారు.




నగర పోలీస్ కమిషనర్ కార్తికేయ

ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ అర్బన్: 5న గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ఎంపిక కోసం అన్ని కేటగిరిల ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో నాంపల్లి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్‌లో ఉన్న సమాచారం ఆధారంగా దరఖాస్తు చేసుకొని జిరాక్స్ కాపీలను మండల కార్యాలయంలో అందించాలన్నారు. అలాగే జిల్లాలోని అన్ని ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న పిల్లల వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఈనెల 28లోపు పూర్తి వివరాలు ప్రింట్ కాపీతో ఎంఈవో కార్యాలయంలో అందించాలని డీఈవో కోరారు.

●●● ప్రాజెక్టుల సమాచారం ●●●



	గరిష్ఠ మట్టం (అడుగుల్లో)	ప్రస్తుత మట్టం (అడుగుల్లో)	గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	నీటి చేరిక (క్యూసెక్కుల్లో)	విడుదల (క్యూసెక్కుల్లో)
శ్రీరాంసాగర్	1,091.90	1,065.60	90.31	19.918	91,287	500
నిజాంసాగర్	1,405.00	1,381.82	17.5	2.679	2947	0

బంగారం ధరలు



బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 30,300
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,900
వెండి	10 గ్రాములకు	రూ. 425

సినిమా గైడ్ నిజామాబాద్



లలితమహల్ : జయ జానకి నాయక 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : లై - 11.15, 2.15, 6.15, 9.15
నటరాజ్ : నేనే రాజు నేనే మంత్రి - 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : ఆనందోబ్రహ్మ - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : టాయిలెట్ (హిందీ) - 11.15, 2.15, 6.15, 9.15

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్
స్ర్కీన్ 1 - ఆనందో బ్రహ్మ- 11.00, 7.30.
జయ జానకీ నాయక - 4.30
నేనే రాజు నేనే మంత్రి -1.30, 10.15.
స్ర్కీన్ 2 - జయ జానకీ నాయక - 10.40, 07.20
ఆనందో బ్రహ్మ - 01.25
ఫిదా - 04.20.
టాయిలెట్ (హిందీ) - 10.20
స్ర్కీన్ 3 - నేనే రాజు-నేనేమంత్రి -10.40, 7.15.
లై - 1.30, 10.10
పార్టిటెన్ 1947 (హిందీ)- 4.20

- నిజామాబాద్ అర్బన్

'ఈ-లెర్నింగ్' ద్వారా ఎన్నో ప్రయోజనాలు

● జిల్లా విద్యాశాఖ అధికారి రాజేష్

డిచ్‌పల్లి: 'ఈ లెర్నింగ్' ద్వారా ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు ఎంతో ప్రయోజనం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి నాంపల్లి రాజేష్ అన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయంలో పర్సనల్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ లెర్నింగ్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలు అర్హులకు అందించేందుకు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. గ్రామాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపు నిచ్చారు. అలాగే బాల కార్మిక నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలను కూడా నిరుద్యోగులు సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో నైపుణ్యం పెంపుచేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అధ్యాపకులతో పాటు ప్రతీ ఒక్కరి జీవితాల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమైందన్నారు. ఈ ముగింపు శిక్షణ కార్యక్రమంలో సీపీవో శ్రీరాములు, శిక్షణ ప్రతినిధులు కార్తిక్, ఆంజనేయులు, రామారావు, పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారులు ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్డీవో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఫైఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

దేగాం పాఠశాలలో కనీస సౌకర్యాలు కరువు

జర దేఖో!!


అసంపూర్తిగా నిలిచిపోయిన మరుగుదొడ్ల నిర్మాణం


ప్రాథమిక పాఠశాల భవనం

- తాగునీరు, మరుగుదొడ్ల వసతి కరువు
- మధ్యలో నిలిచిన పోయిన ప్రహరీ
- మూడులో ఎనిమిది తరగతులు చేసి బోధన
- ఇబ్బందుల్లో విద్యార్థులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం దేగాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్ల వసతి లేకపోవడంతో విద్యార్థులకు అసౌకర్యంగా మారింది. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యం మరుగుదొడ్లు నిర్మించాలని ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. బాల బాలికలకు రెండు మరుగుదొడ్ల నిర్మాణానికి ఒక్కొక్క యూనిట్‌కు లక్షా 25 వేల రూపాయల చొప్పున రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూరు కావల్సిఉంది. వీటితో ఒక యూనిట్‌లో నాలుగు మూత్రశాలలు, ఒక మరుగుదొడ్డి , స్లాబ్ పైన వాటర్‌ట్యాంక్ నిర్మించాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు లక్ష్యా 30 వేలు మాత్రమే మంజూరయ్యాయి. నిధుల కొరతతో పనులు అసంపూర్తిగా ఉన్నాయి. స్లాబ్‌వేసి గోడలు నిర్మించారు. డబ్బులు లేకపోవడంతో పనులు నిలిచిపోయాయి. వీడీసీ, సర్పంచ్ బియాంక్ గణేష్ గ్రామస్థుల సహకారంతో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. రెండు ఈ సంవత్సరాల క్రితం 40 మంది విద్యార్థులతో ఉన్న పాఠశాల గత సంవత్సరం 70 మంది విద్యార్థులుండగా ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య 206కు చేరింది. విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంతో విద్యను బోధిస్తున్నారు. ఉపాధ్యాయులు ఉన్నప్పటికి పాఠశాలలో మౌలిక వసతులు కరువు విద్యార్థులను ఉపాధ్యాయులను వేధిస్తోంది. మూడు తరగతి గదుల్లో ఎనిమిది తరగతులు బోధిస్తున్నారు. తరగతి గదులు కొరత తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు లేకపోవడం విద్యార్థిని, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందిగా మారింది. మరుగుదొడ్ల నిర్మాణం పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయాలని, అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసి తరగతి గదుల కొరత తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిధుల కొరతతోనే పనుల్లో జాప్యం..



ప్రాథమి పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణంలో నిధుల కొరతవల్లనే పనుల్లో జాప్యం జరుగుతోంది. నిధుల మంజూరు విషయం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు చేయాలని కోరాం. నిధులు రాగానే వెంటనే పనులు పూర్తి చేస్తాం. మరుగుదొడ్లు లేక విద్యార్థులకు ఇబ్బందిగానే ఉంది.

- బియాంక్ గణేష్, సర్పంచ్,దేగాం

ఇంటర్వ్యూ

బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల సంఖ్య పెరిగింది


రాజగంగారాం,
మండల విద్యాధికారి, ఆర్మూర్

ఆంధ్రజ్యోతి: విద్యార్థులకు యూనిఫాంలు వచ్చాయా ?

ఎంఈవో: గత విద్యాసంవత్సరంలో మార్చి నెలలో వచ్చాయి. వాటిని విద్యార్థులకు అందజేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: పాఠశాలలో తరగతి గదులు ఎలా వున్నాయి. ?

ఎంఈవో:ఆలూర్, దేవూర్, మిర్దాపల్లి, రాంపూర్ గ్రామాలలోని పాఠశాలలో రెండేసి తరగతి గదులు శిథిలావస్థలో ఉన్నాయి. జిరాయత్‌నగర్‌లో కూడా శిథిలావస్థకు చేరింది. ఇక్కడ మూడు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి.పనులు ప్రారంభించాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి: పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నాయా ?

ఎంఈవో: మరుగుదొడ్లు అన్ని పాఠశాలల్లో ఉన్నాయి. కొన్ని చోట్ల మరుమ్మత్తులు చేయిస్తున్నాం. దేగాం ప్రాథమిక పాఠశాలతో పాటు మరో రెండు చోట్ల అవసరమున్నాయి.

ఆంధ్రజ్యోతి: బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులు పెరిగారా ?

ఎంఈవో:జూన్‌లో బడిబాట కార్యక్రమం నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాం.

ఆంధ్రజ్యోతి:అన్ని పాఠశాలల్లో కిచెన్ షెడ్లు ఉన్నాయా ?

ఎంఈవో: మండలంలోని దాదాపు అన్ని పాఠశాలలో ఉన్నాయి. ఆరు పాఠశాలల్లో కిచెన్ షెడ్లు నిర్మించాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం.

-ఆర్మూర్‌రూరల్

లెన్స్ స్టోరీ

రోడ్డుపై గుంతలు పూడ్చాలి..



ఆర్మూర్ మండలం పెర్కిట్ శివారులోని పాత జాతీయ రహదారి నుంచి ఎంజే ఆసుపత్రి వైపు వచ్చే రోడ్డు గుంతలు పడి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. గతంలో సీసీ రోడ్డు వేసినప్పటికి గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతల్లో నీరు నిలిచి వాహనాల రాకపోకలకు అసౌకర్యంగా మారింది. గుంతలను పూడ్చివేయించాలని ప్రజలు కోరుతున్నారు.

-ఆర్మూర్‌రూరల్

ఉచిత కంటి వైద్య నిర్ధారణ శిబిరం

ఆర్మూర్ అర్బన్: ఆర్మూర్ పట్టణంలోని లయన్స్ భవన్‌లో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య నిర్ధారణ శిబిరం నిర్వహించారు. ఆప్తాల్మిక్ భుజంగరెడ్డి 28 మందిని పరీక్షించి నలుగురికి మోతి బిందు ఉన్నట్లు నిర్ధారించారు. వీరిని నిజామాబాద్ లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. ప్రతి సోమ, బుధ, శుక్ర వారాలలో కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు కంటి శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు గడ్డం గంగారెడ్డి, కార్యదర్శి ఆకుల రాజు, కోశాధికారి నీరజ్‌కుమార్, గుజరాతి నివేదన్, చెన్నరవి, బిజ్జు సంతోష్, సుదీర్‌బాబు, తిరుపతి పాల్గొన్నారు.

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

ఆర్మూర్: వస్తుసేవా పన్నుపై వ్యాపారులకు,డీలర్లకు,వినియోగదారులకు మంగళవారం మామిడిపల్లిలోని నిమ్మల గార్డెన్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని చార్టెడ్ అకౌంటెంట్ రాజశేఖర్ తెలిపారు. సదస్సును ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ప్రారంభిస్తారని, వాణిజ్య పన్నుల అధికారి కె. రమేష్ , హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటెంట్ ప్రవీణ్ జీఎస్టీ మీద అవగాహన కల్పిస్తారని తెలిపారు.వ్యాపారులు, డీలర్లు, వినియోగదారులు సదస్సును హాజరై సందేహాలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో డిపో ఎదుట ధర్నా

ఆర్మూర్ అర్బన్ : విద్యార్థులకు బస్సు కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూఆధ్వర్యంలో సోమవారం ఆర్మూర్ ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి వచ్చే విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు జారీ చేయాలని, విద్యార్థులకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని బస్సులు సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 5 కోట్లతో బస్సు, 4 కోట్లతో కారు వినియోగించుకుంటున్నారని, విద్యార్థులకు కనీస బస్సు సౌకర్యం కల్పించడం లేదని విమర్శించారు. విద్యార్థులకు బస్సు సౌకర్యం ఉచిత బస్సు మంజూరు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం డీఎంకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్ , ఏరియా ఉపాధ్యక్షుడు దుర్గా ప్రసాద్, జే. సంతోష్, వినీత్, నిఖిల్, పవన్, విజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.



బస్‌డిపో ఎదుట ధర్నా నిర్వహిస్తున్న పీడీఎస్‌యూశ్రేణులు

'జానపద కళాకారుల సభను విజయవంతం చేయాలి'

ఆర్మూర్ అర్బన్: జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించనున్నా జానపద కళాకారుల సభను విజయవంతం చేయాలని కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు చౌకె లింగం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ జానపద కళాకారుల దినోత్సవం మేరకు సాయంత్రం 5 గంటల నుంచి 6 వరకు ర్యాలీ 6.30 గంటలకు సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ శ్రీనివాస్, కార్యదర్శి లింగన్న హాజరుకానున్నట్లు తెలిపారు. కళాకారులు, అభిమానులు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ

మాక్లూర్: మండల కేంద్రంలోని మాక్లూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రైమరీ ఉర్దూ మీడియం పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన పథకాన్ని తహసీల్దార్ ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన మెనూ ప్రకారం విద్యార్థులకు సమయానికి నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో సక్రియనాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.


వండిన భోజనాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

'బ్యాంక్ లింకేజీ, రుణాల మంజూరును సకాలంలో పూర్తి చేయాలి'


మాట్లాడుతున్న జిల్లా మేనేజర్ నీలిమా

నందిపేట: పొదుపు సంఘాల మహిళ కోసం నిర్దేశించిన బ్యాంకు లింకేజీ, రుణాల మంజూరును సకాలంలో పూర్తి చేయాలని ఇందిర క్రాంతి పథం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమా కోరారు. సోమవారం నందిపేట మండల పరిషత్ సమావేశపు హాలులో 30 గ్రామాల ఐకేపీ సీసీ, ,సీఏలకు బ్యాంకు లింకేజీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నీలిమా మాట్లాడుతూ శ్రీ నిధి రుణాలకు అర్హులైన సంఘాలకు తప్పని సరిగా ఇప్పించాలని అన్నారు. మండలంలోని పొదుపు సంఘాలకు శ్రీ నిధి ద్వారా 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.7.5 కోట్లు, బ్యాంకుల ద్వారా రూ.21కోట్లు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు డీపీఎం వివరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మహిళా రైతులకు ప్రత్యేక రుణాలు ఇవ్వాలని సూచించారు. కొత్త గ్రూపులకు రూ.లక్ష వరకు సీనియార్టీ గ్రూపులకు పొదుపు నిల్వలను బట్టి రూ. 10లక్షల వరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ అవగాహన సదస్సులో ఏపీఎం మాణిక్యం, సిబ్బంది తదితరులు ఉన్నారు.

నవనాథ సిద్దులగుట్టపై గల శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్ అర్బన్: సోమాదతి శ్రావణ మాసం అనుహ్యన సందర్భంగా సోమవారం ఆర్మూర్‌లోని నవనాథ సిద్దుల గుట్టపై భక్తులతో కిక్కిరిసి పోయింది. మూడేళ్లకో సారీ వచ్చే సోమాదతి అమావాస్యకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 42 జంటలు సామూహికంగా శివాలయంలో శివకిని అభిషేకం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వాతి సింగ్ బబ్లు శివనికి పాలాభి షేకం , ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏనుగు శేఖర్‌రెడ్డి, భారత్ గ్యాస్ సుమన్, కిషన్, ఆనంద్, పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ఆర్మూర్
5
నిజామాబాద్ । మంగళవారం 22 ఆగస్టు 2017
ఆర్మూర్ । నంది పేట । మాక్లూర్

హలో..హలో..

నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	9959558287				

పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ పంపిణీ


మాదాపూర్ పాఠశాలలో వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

మాక్లూర్: మండలంలోని గొట్టుముక్కల, బొంకన్‌పల్లి, మాదాపూర్, బోర్గాం(కె) ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ పంపిణీ చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సంజీవ్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజిల్స్ రూబెల్లా ప్రాణాంతకరమైన వ్యాధుల నివారణ కోసం 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వయస్సుగల పిల్లలందరూ తప్పక ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 25 వరకు టీకాలు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రధానోపా ధ్యాయులతో పాటు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు

నందిపేటలో..

నంది పేట: మండలంలోని తల్వేద గ్రామంలో జిల్లా పరిషత్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 229 మంది విద్యార్థులకు సోమవారం మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మీజిల్స్, రూబెల్లా టీకాలు వేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై వివరించారు. మీజిల్స్, రూబెల్ల టీకాల గురించి తెలిపారు. టీకాలు వేసుకునే పద్ధతుల గురించి వివరించారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలు తప్పని సరిగా టీకాలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగుల మురళి, ఏఎన్ఎంలు రేణుక, సుల్తాన, భారతి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

క్లాక్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని వినతి

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని కెనాల్ సమీపంలో నిర్మిస్తున్నా క్లాక్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ టిడిపి మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జివి నర్సింహారెడ్డి సోమవారం ఆర్మూర్ ఆర్డీవో శ్రీనివాస్ కు ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. అక్రమంగా కెనాల్ బౌండ్రి రోడ్డుపై నిర్మిస్తున్న క్లాక్ టవర్ నిర్మాణం నిలిపి వేయాలని గతంలో మున్సిపల్ కమిషనర్‌కు , సిడిఎంపేకు ఫిర్యాదు చేసిన ఇంతవరకు చర్యలు తీసుకోలేదని , పట్టణంలోని నాల్గవ వార్డు పరిధిలోని ఎస్‌బిఐ బ్యాంక్ సమీపంలో కెనాల్ బౌండ్రి , ఎస్‌హెచ్ 63రోడ్డు ఆక్రమించి క్లాక్‌టవర్ నిర్మాణం అక్రమంగా నిర్మిస్తున్నారని వెంటనే స్పందించి క్లాక్ టవర్ నిర్మాణ పనులను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కెనాల్ బౌండ్రి పై నిరసిస్తున్న ప్రజలకు అక్కడే డబుల్ బెడ్‌రూం మంజూరు చేయాలని వినతి పత్రం లో పేర్కొన్నారు.

బ్యాంకు లింకేజీని సమాఖ్య సభ్యులు వినియోగించుకోవాలి

మాక్లూర్: ప్రభుత్వం సంఘ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన బ్యాంకు లింకేజీని అందరూ వినియోగించుకోవాలని ఆర్‌ఎం రాంచందర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని సమాఖ్య కార్యాలయంలో వీవోఏలకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీనిధి లోన్‌తో పాటు బ్యాంకు లింకేజీ ప్రతినెల ప్రతి సభ్యురాలు వినియోగించుకోవాలన్నారు. వీవోఏ గ్రామాల వారిగా టార్గెట్ అచీవ్‌మెంట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నీలిమ, డీఎల్ ఏపీఎం ప్రసాద్, క్రెడిట్ మేనేజర్ లక్ష్మణ్, బ్యాంకు మేనేజర్లు శంకర్, సుధీర్, రాములు, మండల సమాఖ్య ఏపీఎం అనిల్‌కుమార్, సీసీలు శ్రీధర్,రెడ్డి, దిలీప్‌కుమార్, అశోక్, కామాక్షి, లత, పాల్గొన్నారు.

గోదావరిలో పెరిగిన వరద ఉధృతి

నంది పేట: మండలంలోని ఉమ్మెడ వద్ద గోదావరి నదిలో వరధ ఉదృతి భాగా పెరిగింది. నిన్న, మొన్నటి వరకు నాటు పడవల ద్వారా ప్రయాణం చేసే ఉన్న నీరు ఇటీవల మహరాష్ట్ర, తెలంగాణ జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటి ఉదృతి పెరిగింది. 2015లో మహ పుష్కరాలకు ఏర్పాటు చేసిన మెట్లు పూర్తిగా మునిగి పోయాయి. వాటి పై నుంచి నీరు ప్రవహిస్తోంది. ఇలాగా కొన సాగితే గోదావరి రెండు గట్లపై నుంచి ప్రవహిస్తోదని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

కేసీఆర్‌కు అవార్డు రావడం పట్ల హర్షం

ఆర్మూర్: సీఎం కేసీఆర్‌కు వ్యవ సాయ నాయకత్వ అవా ర్డు రావడం పట్ల టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కలిగోట గంగాధర్ హార్షం వ్యక్తం చేశా రు. స్వయంగా రైతు అయి నందున రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దేశ చరిత్రలో ఏముఖ్యమంత్రి చే యని విధంగా రైతుల సంక్షే మానికి చర్యలు తీసుకున్నా రని, సాగు నీరం దించాలనే ఉద్ధేశంతో ప్రాజెక్టులకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి యుద్ధప్రాతి పదికన పనులు చేపడుతున్నారని, మిషన్ కాకతీయ కింద గ్రామాల లో చెరువులు మరమ్మతు చేస్తున్నారని తెలిపారు. రైతాంగానికి కరెంట్ కష్టాలు దూరం చేశారని, పెట్టుబడి రాయితీ ఎకరాన రూ.8 వేలు ఇవ్వాలని నిర్ణయించారని ఆయన పేర్కొన్నారు. రైతులకు భూవి వాదాలు ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్ధేశంతో భూసర్వే చేయాలని నిర్ణయించారన్నారు. రైతు సమస్యల పరిష్కా రానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక అవార్డు లభించిందన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు విద్యార్థినుల ఎంపిక

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం మామిడిపల్లిలోని నలంద హైస్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపాల్ సాగర్, కారస్పాండెంట్ ప్రసాద్ తెలిపారు. ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ఎంపికయ్యారన్నారు. కబడ్డీలో అండర్ -17 బాలికల విభాగంలో ఎం. మేఘన, ఎస్. శృతిక, ఖోఖో అండర్ -17 బాలికల విభాగంలో ఎస్. అశ్విని, మనీష, కె. రాజశ్రీ, బి. మాదవి, జాయతి స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఈ నెల 25వ తేదీనుంచి బెంగుళూరులో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థినిలను ఉపాధ్యాయులు అభినందించారు.

క్షత్రియలో విద్యార్థులకు శిక్షణా తరగతులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం చేపూర్‌లోని క్షత్రియ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జి (టాస్క్) ఆధ్వర్యంలో విద్యార్థులకు సాఫ్ట్‌స్కిల్స్ పై రెండు రోజుల శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ప్రతినిధి కవిత మాట్లాడుతూ నేడు ఇండస్ట్రీకి కావల్సిన నైపుణ్యత గల యువతలు కలిగిన అభ్యర్థులు లభించడం లేదని విద్యార్థుల సాఫ్ట్‌స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్‌ను నేర్చుకుని ఆంగ్లభాష పరిజ్ఞానం పెంపొందిం చుకోవాలన్నారు. ఇండస్ట్రీకి కావల్సిన పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో నేర్చుకున్నప్పుడే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అల్జాపూర్ దేవేందర్, డైరెక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, డీన్ రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

వేల్పూర్‌లో బీజేపీ నాయకుల బైక్‌ర్యాలీ

వేల్పూర్ : మండలంలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూంలు ఇళ్లు నిర్మించాలంటు సోమవారం బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. డబుల్ బెడ్‌రూంల ఇళ్లకోసం వివిధ గ్రామాలలోని నిరుపేదలు డబుల్ బెడ్‌రూంల ఇళ్లకోసం దరఖాస్తులు చేసకున్నప్పటికి ఏ గ్రామలో కూడా ఇళ్ళు నిర్మించక పోవడం పట్ల బీజేపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తు బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ బీజేపీ ఇన్‌చార్జి రొయ్యాడి రాజేశ్వర్, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బట్టు లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు

తపాలా గ్రామీణ ఉద్యోగుల వినూత్న నిరసన


శిబిరంలో అర్ధనగ్నంగా నిరసన తెలుపుతున్న తపాలా గ్రామీణ ఉద్యోగులు


నందిపేటలో తపాలా ఉద్యోగులకు సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆర్మూర్ అర్బన్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమా ండ్ చేస్తూ తపాల గ్రామీణ ఉద్యోగులు సోమవారం ఆర్మూర్‌లో వినూత్న నిరసన చేపట్టారు. ప్రధాన తపాల కార్యాలయం ఎదుట శిబిరంలో అర్ధనగ్న బైఠాయించి నిరసనను వ్యక్తం చేశారు. ఆరు రోజులుగా సమ్మె కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం తమ సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన దీక్షలో గుండ శ్రీనివాస్, రమేష్‌రెడ్డి , శ్రీనివాస్‌రెడ్డి, కాంతయ్య, భూమన్న, తపాల గ్రామీణ ఉద్యోగులు పాల్గొన్నారు.

నందిపేటలో..

నంది పేట: నందిపేట మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట అలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెకు సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి నర్సాగౌడ్, ఆర్మూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ఇంద్రుడు సంఘీబావం ప్రకటించారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహ జీడీఎస్ కమిటీ రిపోర్టు వెంటనే అమలు చేయాలని, జీడీఎస్‌లకు 8 గంటలు పని కల్పించి సివిల్ సర్వేంట్ హోదా కల్పించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరింది. క్యాట్ డెత్, క్యాట్ మద్రాస్‌ల తీర్పును అనుసరించి పెన్షన్ సౌకర్యం కల్పించాలి, టార్గెట్‌ల పేరుతో మానసిక వేధింపులు మానుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అలిండియా గ్రామీణ డాక్ సేవక్స్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ టి గంగాధర్ గౌడ్, సభ్యులు ఎం గంగారాం, టి సాగర్, గంగాకిషన్, మోహన్, మౌజం అలీ, మండలంలోని బీపీఎంలె, జీడీఎస్‌ఎంలు, ఎండీలు తదితరులు ఉన్నారు.

'కస్తూర్బాలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి'

ఆర్మూర్ రూరల్: ఆర్మూర్ మండలం పెర్కిట్ లోని కస్తూర్బా పాఠశాలలో 6, 7, 8 తరగతులలో ప్రవేశాలకు విద్యార్థినిలు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేకాధికారిణి గంగామణి తెలిపారు. 6వ తరగతిలో ఆరు సీట్లు 7వ, 8వ, 9వ తరగతిలో అయిదు సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ప్రవేశం పొందగోరె విద్యార్థినిలు కస్తూర్బా పాఠశాలలో సంప్రదించాలన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నంది పేట: మండలంలోని వెల్మల్‌లో గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో జీవన్‌రెడ్డిని కలుసుకున్నారు. కల్వర్టుల నిర్మాణం రూ.13లక్షలు, శ్మశాన వాటికకు రూ.12 లక్షలు, గ్రామాభివృద్ధి కమిటీ భవనంకు రూ.5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా గ్రామంలో నీటి కుండీల ఏర్పాటుకు నిధులు ఇస్తున్నట్లు చెప్పారు. . నిధులు మంజూరుకు సంబందించి ప్రోసీడింగ్‌లను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వన్నెల్ దాస్ శేఖర్, సొసైటీ డైరెక్టర్ మేతరి సాయన్న, టీఆర్ఎస్ నాయకులు కోమన్‌పల్లి రాజన్న, ముప్పెడ గంగుబాయి, ఇస్సాపల్లి పోతన్న, రఫీక్, దొబ్బల సంతోష్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు.

ఆధునిక దోబీఘాట్ నిర్మించాలని వినతి

ఆర్మూర్ రూరల్: ఆధునిక దోబీఘాట్ ను ఆర్మూర్‌లో నిర్మించాలని కోరుతూ సోమవారం రజక ఐక్యవేధిక ప్రతినిధులు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ కల్వకుంట్ల కవితకు వినతి ప్రతం అందజేశారు. రాష్ట్రంలోని రజకుల సంక్షేమానికి బడ్జెట్ లో కేటాయించిన 250 కోట్ల రూపాయలనుంచి నిర్మించనున్న మాడర్న్ దోభీఘాట్ ను ఆర్మూర్ లో నిర్మించాలని కోరారు. పైలట్ ప్రాజెక్టుగా ఆర్మూర్‌ను ఎంపిక చేయాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్మూర్‌కు వచ్చిన సందర్భంగా రజకులు విన్నవించగా ఆధునిక దోభీఘాట్ మంజూరు చేస్తానని సీఎం హమి ఇచ్చారని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ఎంపీ కవితకు వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ ధోభీఘాట్ మంజూరుకు కృషి చేస్తానని హామి ఇచ్చినట్లు రజక ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ మానస గణేష్ తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షుడు ధమ్మన్న స్వామి, భరత్‌చంద్ర మల్లయ్య, బాస్ రమేష్, పాల్గొన్నారు.


ఎంపీకి వినతి పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే , రజక ఐక్యవేదిక సభ్యులు

టంగ్ ట్విస్టర్స్

1. Farrell's features fablous food 'n' fantastic fountain fantasies for frolicking, fun-filled festive families.
2. Thomas Tattamus took two T's to tie two tots to two tall trees.
3. The Final Fixing of the Foolish Fugitive

సూక్తి

మానవుడు ఎంత గొప్పవాడు అయితే.. అంత కఠినమైన పరీక్షలు దాటవలసి ఉంటుంది.

నవ్వుల్ నవ్వుల్

సాంబా : వాస్తు తెలిసిన డాక్టరు దగ్గరకు వెళ్లడం తప్పైపోయింది.
లింగం : ఏమన్నాడేంటి?
సాంబా : వాస్తు బాగాలేదు. గుండె వేరే ప్రదేశానికి మార్చమంటున్నాడు.
లింగం : !!!!!!!!

ముళ్లతో ఉండే గులాబీలు ఎవరికి ఏ హానీ చేయవు.. బురదలో పుట్టే కమలం సుగంధ పరిమళాల్నే వెదజల్లుతుంది. కానీ విషపూరితమైన పువ్వులను, చెట్లను చూశారా? ఆ చెట్లను ముట్టుకున్నా, వాటి గాలి పీల్చినా ప్రాణాలు పోవాల్సిందే. అలాంటి విష పూరిత చెట్లతో ఇంగ్లాండ్‌లో 'పాయిజన్' అనే ఓ పూదోట ఉంది. ఆ విశేషాలు..



పాయిజన్ ప్లాంట్స్

పాయిజన్ గార్డెన్‌లోని రకరకాల రంగు రంగుల పూలు ఇంగ్లాండ్ వాసుల్ని రారమ్మని స్వాగతం పలుకుతాయి. కానీ ఆ పూదోట గేటుపై 'ఈ చెట్లు మిమ్మల్ని చంపేస్తాయి' అని రాసుంటుంది. అంతేకాదు గేటు దాటి లోపలికి అడుగు పెట్టగానే 'ఈ పూలను తుంచకూడదు, ముట్టుకోకూడదు, ఇక్కడి గాలి కూడా పీల్చకూడదు. పిల్లలు ఈ చెట్లకు వీలైనంత దూరంగా ఉండాలి' అంటూ పుర్రె గుర్తుతో ఉన్న ఓ బోర్డు ' డేంజర్ ' అంటూ మిమ్మల్ని హెచ్చరిస్తుంది. ఈ పాయిజన్ గార్డెన్‌లో అనేక ఆకర్షణలున్నాయి. ట్రీ హౌస్,



అందమైన ఫౌంటెయిన్లు, గులాబీ, టొపీరియ పూల వనాలు అందరిని ఆకట్టుకుంటాయి. పూదోట మధ్యలో ఉండే వాటర్ కాస్కేడ్ మరో ప్రధాన ఆకర్షణ. ప్రతి సంవత్సరం వేలాది మంది సందర్శకులు ఈ పూదోటను చూడటానికి వస్తుంటారు.

మొక్కలయందు విషపు మొక్కలు వేరు..

దాదాపు 100 విషపూరిత మొక్కలు ఈ పూదోటలో ఉన్నాయి. ఈ మొక్కలున్న చోట ప్రమాద హెచ్చరిక బోర్డుతో పాటు వాటి చుట్టూ కంచె ఉంటుంది. వీటి గురించి వివరాలు తెలపడానికి గైడ్లు ఉంటారు. ఈ విషపూరిత మొక్కలపై పరిశోధనలు కూడా చేస్తుంటారు. వీటిని మెడిసిన్ తయారీలో ఉపయోగిస్తారు. ఈ విషపూరిత మొక్కల గురించి తెలియజేసే పుస్తకాలు ఈ పూదోటలోని బుక్ షాప్‌లో లభిస్తాయి.

ప్రకృతిలో నడక

పూదోటలో వుడ్‌ల్యాండ్ వాక్ బాగుంటుంది. అందమైన ప్రకృతి సాక్షిగా వేవేల వర్ణాల పువ్వుల మధ్యలో వెళ్లడం ఓ మధురానుభూతి. ఈ దారిలోనే ట్రీ హౌస్ ఉంటుంది. ఇది సందర్శకులను ప్రధానంగా ఆకర్షిస్తుంది. చెట్లపై ఉండే ఈ ట్రీహౌస్‌లో ఓ రెస్టారెంట్ ఉంటుంది. చవులూరించే స్థానిక ఆహార పదార్థాలెన్నో ఉంటాయి.





పువ్వుల్లో దాగున్న...

అక్విల్జియా : ఈ మొక్క వేర్లు, విత్తనాలు చాలా విషపూరితమైనవి.
అట్రోపా బెల్లడోన : ఈ మొక్క మరింత విషపూరితమైనది. ఇది చాలా ప్రమాదకరమైన మొక్క. దీని వాసన పీల్చడం వల్ల శ్వాసలో ఇబ్బందులు వస్తాయి. అంతేకాదు హృదయం వేగంగా కొట్టుకుంటుంది.

బ్రగ్స్‌మాన్సియా, డిజిటాలిస్, రిసినస్ కొమ్యునిస్, నక్స్ వొమిక, హెమ్‌లాక్ వంటి మొక్కలు కూడా ప్రమాదకరమైనవే.


పదాలు కనుక్కోండి

w	f	a	k	o	i	x	h	p	k
a	i	b	r	e	l	l	i	m	f
r	z	s	p	i	n	n	i	n	g
t	r	i	c	k	d	l	o	g	q
s	k	s	d	f	p	o	t	k	h

gold
straw
miller
trick
spinning



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

1. సఆక్తి ▶ ....
2. డిరాబ ▶ ....
3. వియంష ▶ ....
4. క్కుఎవ ▶ ....


జంబ్లింగ్ వర్డ్స్

1. HNTU ▶ ....
2. MBOB ▶ ....
3. WODO ▶ ....
4. DETI ▶ ....


రంగులు వేయండి



దారి కనుక్కోండి



ఔనా!



వాహనాలకు సరైన పార్కింగ్ దొరకాలని అమెరికాలో 7 శాతం మంది ప్రార్థన చేస్తారు.

చెప్పగలరా?

విరిలో ఉన్నా
కానీ పురిలో లేను
లుప్తంలో ఉన్నా
కానీ గుప్తంలో లేను
వరిలో ఉన్నా
కానీ గిరిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : విలువ
జంతర్‌మంతర్
1. ఆసక్తి 2. రాబడి
3. విషయం 4. ఎక్కువ
జంబ్లింగ్ వర్డ్స్ :
1.HUNT 2.BOMB
3.WOOD 4.TIDE

మీకు తెలుసా?



తేనె తిన్న తర్వాత కేవలం 20 నిమిషాల్లోనే రక్తంలో కలిసిపోతుంది.

ఎస్సారెస్పీకి పెరుగుతున్న వరద

● పోటెత్తిన గోదావరి, మంజీరా నదులు ● ఆయకట్టు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పెరిగింది. మహారాష్ట్రతో పాటు నిజామాబాద్, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో కురిసిన వర్షాలకు గోదావరి, మంజీరా నదులు పోటెత్తాయి. ఎస్సారెస్పీలోకి ఒకేరోజు 11 టీఎంసీల నీళ్లు చేరాయి. ఎస్సారెస్పీ పరివాహక ప్రాంతాలలో శని, ఆదివారాలు కురిసిన భారీ వర్షానికి ఈ వరద ఉధృతి పెరిగింది. మంగళవారం సాయంత్రం వరకు వరద ఉధృతి కొనసాగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఎస్సారెస్పీకి జూన్ నుంచి ఆగస్టు 19 వరకు వరద నీరు రాలేదు. ఆగస్టు 20న ఉదయం నుంచే 5వేల క్యూసెక్కులతో మొదలైన వరద సోమవారం మధ్యాహ్నం లక్షా 90వేల క్యూసెక్కులకు చేరింది. సాయంత్రానికి లక్షా 16వేలకు చేరింది. ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091 అడుగులు. ప్రాజెక్టులో 90 టీఎంసీల సామర్థ్యం ఉంది. ఎస్సారెస్పీలో ఆదివారం మధ్యాహ్నం వరకు 1,055.50 అడుగుల నీటి మట్టం ఉంది. ప్రాజెక్టులలో 9.656 టీఎంసీల నీరు ఉంది. సోమవారం సాయంత్రానికి 1,065.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టులో నీటిసామర్థ్యం 18.601 టీఎంసీలకు చేరింది. ఒకేరోజులో భారీ వర్షాలకు 11 టీఎంసీల నీళ్లు వచ్చి చేరాయి. ప్రాజెక్టులోకి మంగళవారం ఉదయంకు 20 టీఎంసీల వరకు నీరు వచ్చి చేరే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మహారాష్ట్రలోని అందూరా, బాలేగాం ప్రాజెక్టుల నుంచి 50 వేల క్యూసెక్కులకు పైగా నీళ్లు విడుదల చేశారు. వీటితో పాటు నిజాంసాగర్ ప్రాజెక్టు కింద ప్రాంతంలో పడిన వర్షాలకు మంజీరా, నల్లవాగు నుంచి భారీగా వరద రావడంతో ఎస్సారెస్పీలోకి వరదనీరు చేరింది. మహారాష్ట్రలోని విష్ణుపురితో పాటు జైక్వాడ్ ప్రాజెక్టులు నిండితే మరింత వరద ప్రవాహం పెరుగనుంది. ఆ ప్రాజెక్టులలో నీటిమట్టాలు పూర్తిస్థాయికి చేరుకోలేదు. రెండు రోజులు పడిన వర్షాలకు ఉభయ జిల్లాల్లోని చెరువులు, కుంటలు నిండటంతో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల పరిధిలోని ఖరీఫ్ పంటలు గట్టెక్కనున్నాయి. భూగర్భ జలాలూ పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. వరివేసిన రైతులు కూడా ఊపిరిపీల్చుకున్నారు. ఈ వర్షాలు జిల్లాలోని రైతులను కాపాడిందని వ్యవసాయ శాఖ ఇన్‌చార్జి జేడీఏ వాజిద్ హుస్సేన్ తెలిపారు.

చిగురిస్తున్న ఆశలు..

ఎస్సారెస్పీలోకి వరద నీరు వస్తుండడంతో ఆయకట్టు రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఒక్క పంటైనా పండుతుందని రైతులు అంచనా వేస్తున్నారు. గత సంవత్సరంలాగానే ఈ సంవత్సరం కూడా ఆగస్టు చివరిలో, సెప్టెంబరులో పడే వర్షాల వల్లనే ప్రాజెక్టులోకి నీళ్లు వస్తాయని వారు భావిస్తున్నారు. వర్షకాలం మొదలైనప్పటి నుంచి ప్రాజెక్టుపైన రైతులు ఆశలు పెట్టుకున్నారు. వర్షాలు మొదలైనా ప్రాజెక్టు క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షాలు పడలేదు. దీంతో ఎస్సారెస్పీకి నీళ్లు రాలేదు. రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు ప్రస్తుతం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. ఎస్సారెస్పీలోకి ఇప్పుడిప్పుడే వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రాజెక్టులోకి 30 టీఎంసీల నీళ్లు వస్తే ఆయకట్టుకు నీళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఎస్సారెస్పీ పరిధిలో నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, భూపాలపల్లి, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో ప్రస్తుతం 9.2 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. వీటితో పాటు ఎత్తిపోతల పథకాల కింద 2.2 లక్షల ఎకరాలు ఉంది. ప్రాజెక్టు నిండితే వీటన్నింటికి నీటిని విడుదల చేస్తారు. ప్రాజెక్టులోకి మహారాష్ట్రతో పాటు ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో పడిన వర్షాలకే ఈ వరద వచ్చిందని ఎస్సారెస్పీ ఎస్ఈ శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ రామారావులు తెలిపారు. మహారాష్ట్రలో మరిన్ని వర్షాలు పడితే గోదావరి వరద పెరుగుతుందని వారు తెలిపారు.



కొత్త నీటితో ఎస్సారెస్పీ

శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 11 టీఎంసీల నీరు

ఆర్మూర్, మెండోర : అల్పపీడన ప్రభావం వల్ల శనివారం కురిసిన వర్షానికి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 11 టీఎంసీల నీరు వచ్చి చేరింది. ఆదివారం అంతంత మాత్రంగానే ఇన్‌ఫ్లో వచ్చినప్పటికీ, సోమవారం భారీగా వరదనీరు వచ్చి ఆ తర్వాత సాయంత్రానికి తగ్గిపోయింది. ఆదివారం ప్రాజెక్టులో కేవలం 9.656 టీఎంసీల నీరు మాత్రమే ఉండగా, సోమవారం సాయంత్రం ఐదు గంటలకు 18.019 టీఎంసీలకు పెరిగింది. నీటిమట్టం 1055.62 అడుగుల నుంచి 1065.50 అడుగులకు పెరిగింది. రాత్రి వరకు మరింత పెరిగే అవకాశముంది. మధ్యాహ్నం వచ్చిన ఇన్‌ఫ్లో కొనసాగి ఉంటే ఆయకట్టుదారులకు ఊరట కలిగేది. లక్షా 90 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొద్దిసేపు మాత్రమే కొనసాగింది. ఆదివారం ఉదయం ఐదువేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, రాత్రి 8 గంటల వరకు 10250 క్యూసెక్కులకు పెరిగింది. మరుసటి ఉదయానికి మూడు టీఎంసీల నీరు చేరింది. 39,445 ఇన్‌ఫ్లో వచ్చింది. ఆ తర్వాత గంట గంటకు ఇన్‌ఫ్లో పెరిగింది. సోమవారం ఉదయం 9 గంటలకు 69,100 క్యూసెక్కుల, 11 గంటలకు 1,18,387 క్యూసెక్కులు 12 గంటలకు లక్షా 80 వేలు, రెండు గంటలకు 1,90,963 క్యూసెక్కులకు పెరిగింది. ఆ తర్వాత తగ్గుముఖం పట్టింది. నాలుగు గంటలకు లక్షా 16 వేలకు పడిపోయింది. గోదావరి కంటే మంజీర నుంచే ఎక్కువగా ఇన్‌ఫ్లో వచ్చింది.

మహారాష్ట్రలో నిండిన ప్రాజెక్టులు

గోదావరి ఎగువన మహారాష్ట్రలో ఉన్న ప్రాజెక్టులు దాదాపుగా నిండిపోయాయి. 100 టీఎంసీల సామర్థ్యం కలిగిన గైక్వాడ్, విష్ణుపురి తదితర ప్రాజెక్టులు నిండాయి. ఈ ప్రాజెక్టుల నుంచి ఇంతవరకు ఇన్‌ఫ్లో రాలేదు. ఇకనుంచి కురిసే వర్షాల వల్ల ఈ ప్రాజెక్టుల నుంచి ఇన్‌ఫ్లో వచ్చే అవకాశముంది.

ప్రాజెక్టులపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం

❖ టీడీపీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి

సుభాష్‌నగర్: టీఆర్ఎస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల పాలనలో నిజామాబాద్ ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం చేసిందని ఇంతవరకు నిజామాబాద్ ప్రాజెక్టుల గురించి సమీక్ష నిర్వహించలేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు అరికెల నర్సారెడ్డి విమర్శించారు. నగరంలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కింద ఉన్న నిజామాబాద్‌కు చెందిన ప్యాకేజీలను పూర్తిచేస్తే ఒకేసంవత్సరంలో సాగునీరు ఇచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇందుకు కేవలం రూ. 200 కోట్లే అవసరమని అన్నారు. 20, 21, 22వ ప్యాకేజీలు కాళేశ్వరంతో సంబంధం లేదని వీటిని పూర్తిచేస్తే నిజామాబాద్ జిల్లా సశ్యశామలం అవుతుందని అన్నారు. కానీ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మంచిప్ప, కడెం ప్రాజెక్టుల కోసం ప్రజాభిప్రాయం అనేది కేవలం కాలయాపన చేయడానికేనన్నారు. ఈ ప్రాజెక్టులను ఎప్పుడు పూర్తిచేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. పర్యావరణ క్లియరెన్స్ కేంద్ర ప్రభుత్వ చేతిల్లో ఉందని పర్యావరణానికి సంబంధించిన క్లియరెన్స్‌ను కేంద్ర ప్రభుత్వమే చూసుకుంటుందని దీనికి ప్రజల అభిప్రాయ సేకరణ ఎందుకన్నారు. సింగూరు ప్రాజెక్టులో 14టీఎంసీల నీరు ఉందని హైదరాబాద్ తప్పించి మిగతా నీటిని నిజామాబాద్, మెదక్‌కు జిల్లాలకు ఇవ్వాలని నిబంధనలు ఉన్నా ఇప్పటి వరకు నిజామాబాద్ జిల్లాకు నీటిని ఎందుకు విడుదల చేయలేదని అన్నారు. సింగూరు జలాలు నిజామాబాద్ హక్కు అని గతంలో కేసీఆర్ సింగూరు జలాలను నిజామాబాద్ జిల్లాకు విడుదల చేస్తామని పలుమార్లు చెప్పినా.. సింగూరు నుంచి నిజామాబాద్ వరకు నీటిని విడుదల చేయడం లేదని అన్నారు. ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకంతో నిజామాబాద్ జిల్లాకు ఒరిగేది ఏమీ లేదని నిజామాబాద్ జిల్లాలో మెండోరా, బాల్కొండ, మిగతాకొన్ని ప్రాంతాలు తప్ప కరీంనగర్, వరంగల్ జిల్లాలోనే సస్యశ్యామలం అవుతాయన్నారు. రూ. 2లక్షల కోట్లలో నిజామాబాద్ జిల్లాకు ఎన్ని కోట్ల రుపాయాలు ఖర్చు పెడతారని ప్రశ్నించారు. నిజామాబాద్ జిల్లా ప్రాజెక్టులపై కాలయాపన చేయకుండా ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు బాలకిషన్, ప్రధాన కార్యదర్శి సిర్పకిరణ్, వినోద్, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అరికెల నర్సారెడ్డి

పండుగలకు భారీ బందోబస్తు

● నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టుల ఏర్పాటు



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

వరుసగా పండుగలు వస్తుండటంతో నిజామాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది. వినాయక చవితి నుంచి దీపావళి పండుగ వరకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసింది. సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులను ఏర్పాటు చేసింది. ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా ఉండేందుకు సభలు, సమావేశాలు, ఇతర కార్యక్రమాలకు అనుమతులు తప్పనిసరి అని సీపీ ఆదేశాలు జారీ చేశారు. రాజకీయ పార్టీల నుంచి విద్యార్థి సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఇతరులు తప్పనిసరిగా ఏసీపీ కార్యాలయంలో అనుమతులు తీసుకోవాలని ప్రకటన చేశారు. అనుమతులు తీసుకోనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పండుగల వాతావరణం కనిపిస్తోంది. వినాయక చవితి నుంచి దీపావళి వరకు సుమారు రెండు నెలల పాటు పండుగ వాతావరణం కొనసాగనుంది. వినాయక చవితితో పాటు బక్రీద్, దేవీమాత ఉత్సవాలు, బతుకమ్మ, దసరా, దీపావళి పండుగలను జిల్లాలో జరుపుకుంటారు. ఈ పండుగల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఇప్పటికే ఆయా మండలాలు, డివిజన్, జిల్లా స్థాయిలో శాంతి కమిటీలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ముందస్తుగా సమావేశాలను నిర్వహించారు. మతసామరస్యం దెబ్బతినకుండా ఉండేందుకు అన్ని రకాల చర్యలను చేపట్టనున్నారు. జిల్లాలోని పోచంపాడ్, కమ్మర్‌పల్లి, ఇందల్వాయి, కందకుర్తి, సాలూరా, వర్ని వద్ద పోలీస్ నిఘాను పెంచారు. వచ్చే వాహనాలను తనిఖీ చేసి పంపిస్తున్నారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలను చేపట్టారు. వినాయక చవితి సందర్భంగా వాడవాడలా భారీగా వినాయక మండళ్లను ఏర్పాటు చేస్తుండటంతో ముందస్తు భద్రతలో భాగంగా నిర్ణయం తీసుకున్నారు. నిబంధనలకు అనుగుణంగా వినాయకులను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీపీ కార్తికేయ ఆదేశాలు జారీ చేశారు. వినాయక ఉత్సవాల సందర్భంగా ఎలాంటి గొడవలు జరుగకుండా ఉండేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేశారు. 24 గంటలు వినాయక మండళ్ల చుట్టూ భద్రత ఏర్పాట్లతో పాటు డ్యూటీలో ఉండే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ పండుగల సమయాల్లో నిర్వహించే బహిరంగ సభలు, సమావేశాలు, పికెటింగ్‌లు ఇతర ర్యాలీలకు తప్పనిసరిగా ఏసీపీ కార్యాలయాల్లో అనుమతి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా ఆదేశాలు పాటించకుంటే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవహరించాలని కోరారు. సరిహద్దు జిల్లాలు, రాష్ట్రాలలో జరిగిన గత సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. వినాయక మండళ్ల వద్ద డీజేలు వాడవద్దని కోరారు. మైక్ కోసం ఏఎస్పీ వద్ద అనుమతులు తీసుకోవాలన్నారు. వినాయక మండపాల వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించినా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. లౌడ్‌స్పీకర్లు 10 గంటల వరకు మాత్రమే ఉపయోగించాలని కోరారు. పండుగల సందర్భంగా ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు. గొడవలు చేసే వారిని ముందస్తుగా గుర్తించి వారికి కౌన్సిలింగ్‌ను మొదలుపెట్టారు. జిల్లాలో అన్ని మండలాలు, గ్రామాల్లో కూడా ఈ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు సీపీ కార్తికేయ తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను సీపీ కోరారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 9




మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సహోద్యోగులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ప్రియతముల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లకు అనుకూలం. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారు కీలక సమాచారం అందుకుంటారు. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు రవాణా అవుతాయి. విద్యా సంస్థల్లో ప్రవేశం లభిస్తుంది.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సోదరీ సోదరుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. బోధన, రవాణా, స్టేషనరీ, కమ్యూనికేషన్ల రంగా వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. విలువైన పత్రాలు చేతికి అందుతాయి.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సినీ, రాజకీయ రంగాల వారు కొత్త ప్రాజెక్టులు ప్రారంభిస్తారు. కొంతకాలంగా వెంటాడుతున్న స్తబ్దత తొలగిపోయి మనసు ప్రశాంతంగా ఉంటుంది. విరామ కాలక్షేపాలు ఉల్లాసం కలిగిస్తాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): దీర్ఘకాలికి పెట్టుబడులకు అనుకూలం. సినీ రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకంగా ఉంటుంది. ఆడిటింగ్, బ్యాంకింగ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. విరాళాలు, చందాలకు వెచ్చిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బృందకార్యక్రమాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్య సాధనకు పెద్దల సహకారం లభిస్తుంది. సమావేశాల్లో గౌరవ, మన్ననలు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వృత్తి, వ్యాపారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి వృత్తిపరంగా ప్రోత్సాహకరం. గౌరవ పదవులు అందుకుంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. రక్షణ, న్యాయ, బోధన రంగాల వారికి నిధులు సర్దుబాటవుతాయి. ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన పత్రాలు అందుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): క్రయవిక్రయాలకు అనుకూలం. బీమా, గ్రాట్యుటీ, పన్నుల వ్యవహారాలు పూర్తి చేస్తారు. భాగస్వామి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. శ్రీవారు, శ్రీమతి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): భాగస్వామి సహకారంతో వృత్తిపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్నేహానుబంధాలు బలపడతాయి. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇదిగో.. అదిగో!

❖ డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్పష్టత ఇవ్వని రాష్ట్ర ప్రభుత్వం ❖ కామారెడ్డి జిల్లాలో 475 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీ ❖ నిరాశలో అభ్యర్థులు


ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: అదిగో డీఎస్సీ.. ఇదిగో డీఎస్సీ అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలపై నిరుద్యోగ యువతను ఊరిస్తుందే తప్ప డీఎస్సీ నోటిఫికేషన్‌పై స్పష్టమైన ప్రకటన చేయలేకపోతుంది. మూడు సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై ప్రభుత్వం నాన్చుతోంది. తాజాగా ఈ నెల 17వ తేదీలోగా ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామని డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రకటన చేసి 10 రోజులు అవుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే డీఎస్సీ కోసం ప్రభుత్వం రెండు పర్యాయాలుగా టెట్ నిర్వహించినప్పటికీ డీఎస్సీ ప్రకటన చేయక పోవడంతో టెట్ పరీక్ష రాసిన అభ్యర్థులకు నిరీక్షణ మాత్రం తప్పడం లేదు.

ప్రకటనలకే పరిమితమవుతున్న ప్రభుత్వం

రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ డీఎస్సీ నోటిఫికేషన్‌పై ప్రభుత్వం కేవలం ప్రకటనకే పరిమితమవుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, పలువురు మంత్రులు పలు పర్యాయాలుగా ప్రకటనలే చేస్తున్నారే తప్ప ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ వెలువడడం లేదు. గత ఏడాది మే నెలలో టెట్ నిర్వహించడంతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి.

ఖాళీల వివరాలను ప్రభుత్వానికి నివేదించాం

- మధన్‌మోహన్, డీఈవో, కామారెడ్డి



కామారెడ్డి జిల్లాలోని ఉపాధ్యాయుల పోస్టుల ఖాళీల వివరాలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వానికి ఇచ్చిన జాబితా ప్రకారం జిల్లాలో 475 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. డీఎస్సీ నిర్వహణ ప్రభుత్వం చేతిలో ఉంది. డీఎస్సీ ద్వారా స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జీటీ పోస్టులు భర్తీ అవుతాయి.

సంవత్సరం గడిచినా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రభుత్వం వేయలేకపోయింది. ఈ సంవత్సరంలోనూ మే నెలలో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి డీఎస్సీపై ప్రకటన చేశారు. నెలలు గడిచిన నోటిఫికేషన్ విడుదల కాలేదు. తాజాగా ఈ నెల 10వ తేదీన ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ అమలులోకి వస్తున్న నేపథ్యంలో టీచర్ పోస్టుల భర్తీలో నూతన మార్గదర్శకాలు అమలు చేసే అంశంపై ఉప ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి, విద్యాశాఖ, టీపీఎస్సీ అధికారులతో సమావేశమై 10 రోజుల్లోగా డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తామని ప్రకటించారు. తాజాగా మంత్రి ప్రకటనతో నిరుద్యోగుల్లో మళ్లీ ఆశలు రెకెత్తాయి. మంత్రి ప్రకటించి పక్షం రోజులు అవుతున్నా డీఎస్సీపై టీపీఎస్సీ, విద్యాశాఖ సమావేశం కాకపోవడం ప్రకటన వెలువడకపోవడంతో అభ్యర్థుల్లో మళ్లీ నిరాశే మొదలవుతోంది.

'టెట్'కే పరిమితం

ఉపాధ్యాయుల పోస్టుల భర్తీకై డీఎస్సీ కన్నా ముందే టీచర్ ఎల్జిబూలిటి టెస్ట్ (టెట్)ను ప్రభుత్వం నిర్వహిస్తువస్తోంది. ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ప్రక్రియపై రాష్ట్ర ప్రభుత్వం టెట్ నిర్వాహణకు పరిమితమైందే తప్ప డీఎస్సీ ప్రకటన పై మూడు సంవత్సరాలుగా వాయిదా వేస్తూ వస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం రెండు సార్లు టెట్ నిర్వహించినప్పటికీ డీఎస్సీ నోటిఫికేషన్ మాత్రం వేయలేకపోయింది. గత సంవత్సరం మే నెలలో ప్రభుత్వం టెట్ నిర్వహించగా కామారెడ్డి జిల్లాలో సుమారు 30వేల మంది ఆభ్యర్థులు పరీక్ష రాశారు. ఫలితాలు వచ్చి సంవత్సరం గడిచినా డీఎస్సీ ప్రకటన రాకపోవడంతో అభ్యర్థులు నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జూలై 20వ తేదీన ప్రభుత్వం మళ్లీ టెట్‌ను నిర్వహించగా జిల్లాలో సుమారు 25వేల మంది అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఇటీవల ఆ టెట్ ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. తాజాగా మంత్రి కడియం శ్రీహరి చేసిన డీఎస్సీ ప్రకటనపై ఆభ్యర్థుల్లో మళ్లీ ఆశలు రేకెత్తాయి. ఈ నెల 17వ తేదీన సమావేశమై డీఎస్సీపై తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పినప్పటికీ ఇప్పటికీ సమావేశం కాకపోవడంపై అభ్యర్థులు నిరాశకు గురవుతున్నారు. ఇలా ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణపై టెట్ పరీక్షకే పరిమితమవుతుందే తప్ప నోటిఫికేషన్‌పై స్పష్టత ఇవ్వడం లేదని అభ్యర్థులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కామారెడ్డి జిల్లాలో 475 ఉపాధ్యాయ పోస్టుల ఖాళీ

కామారెడ్డి జిల్లాలో మొత్తం 1,267 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో ప్రాథమిక పాఠశాలలు 739, ప్రాథమికోన్నత పాఠశాలలు 219, ఉన్నత పాఠశాలలు 309 ఉన్నాయి. ఈ ప్రభుత్వ పాఠశాలల్లో 67,250 మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతీ 35 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. కానీ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో సరిపడా ఉపాధ్యాయులు లేరు. జిల్లాకు మంజురైన ప్రభుత్వ ఉపధ్యాయుల సంఖ్య 4,916 ఉండగా ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం 4,108ల మంది పనిచేస్తున్నారు. స్కూల్ అసిస్టెంట్‌లు, ఎస్‌జీటీలు, పీఈటీలు తదితర పోస్టులు కలిపి 475 వరకు ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు జిల్లావిద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధ్యాయులు లేని ప్రభుత్వ పాఠశాలలో 435 మంది విద్యా వలంటీర్లతో నెట్టుకొస్తు న్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు.



డీఎస్సీ వేయకపోవడం బాధాకరం

- బక్క గణేష్, నందివాడ,

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై మూడున్నర సంవత్సరాలు గడుస్తున్నా ఉపాధ్యాయుల నియామకం చేపట్టకపోవడం బాధాకరంగా ఉంది. ప్రభుత్వమే డీఎస్సీ నియామకాలు చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తామని ప్రకటనలు చేస్తుందే తప్ప ఆచరణలో పెట్టడం లేదు. ప్రభుత్వం గతంలో ఉపాధ్యాయుల నియామకం చేపట్టిన విధంగానే ఉపాధ్యాయుల నియామకాలు నిర్వహించాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే కచ్చితంగా ఉద్యోగం వస్తుందని అనుకున్నాం. ప్రభుత్వం స్పందించి వెంటనే డీఎస్సీ నిర్వహించాలి.

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 2,389 క్యూసెక్కుల వరద నీరు

- **సింగీతం రిజర్వాయర్ గేట్ల ఎత్తివేత**
- **ప్రధాన కాలువలోకి 663 క్యూసెక్కుల వరద నీరు**

నిజాంసాగర్: ఉభయ జిల్లాల వర ప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి ఎగువ ప్రాంతాల నుంచి 2,389క్యూసెక్కుల వరద నీరు వస్తుంది. సోమవారం నాటికి నిజాంసాగర్ ప్రాజెక్టులో 1,405 అడుగులకు గాను 1383.50అడుగుల నీటి సామర్థ్యానికి చేరుకుంది. ప్రాజెక్టులో 1.941టీఎంసీల నీరు నిల్వ ఉంది. సింగీతం రిజర్వాయర్‌లోనికి 663క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో 3 వరద గేట్ల ద్వారా 663 క్యూసెక్కుల వరద నీటిని నిజాంసాగర్‌ప్రధాన కాలువలోకి వదులుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి వరద నీరు వస్తుండడంతో నీటి నిల్వాలు పెరుగుతున్నాయని ప్రాజెక్టు డిప్యూటీ ఈఈ దత్తాత్రేయ తెలిపారు.



నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుత నీటిమట్టం ఇలా..

ఆడుకుంటూ వెళ్లి.. అనంత లోకాలకు..

● కవలలను బలిగొన్న రైలు ● చెల్లాచెదురుగా శరీరభాగాలు
● కంటతడి పెట్టిన నర్సన్నపల్లి


ప్రమాదంలో మృతి చెందిన బాలుడు

కామారెడ్డి రూరల్: అభం శుభం తెలియని కవలపిల్లలు ఆడుకుంటూ వెళ్లి రైలు ప్రమాదంలో అనంతలోకాలకు వెళ్లిపోయారు. దీంతో కవలల తల్లి దండ్రులు, నర్సన్నపల్లి గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. కామారెడ్డి మండలం నర్సన్నపల్లి గ్రామానికి చెందిన చందని చంద్రం-భానుశ్రీ అలియాస్ ముక్తాబాయిల కుమారులైన విఘ్నేష్-విద్వేష్(3) అనే ఇద్దరు కవలపిల్లలు సోమవారం మధ్యాహ్నం రోజూ మాదిరిగానే ఆడుకుంటామని ఇంట్లో ఉన్న నానమ్మ-తాతయ్యలు మణెవ్వ-బాల్‌రాజుకు చెప్పి వెళ్లారు. రోజూ ఆడుకుని ఇంటికి వస్తారు కదా అని వారు నమ్మారు. అయితే పిల్లలు ఇద్దరు రైల్వే ట్రాక్‌పైకి వెళ్లి ఆడుకుంటున్నారు. అప్పుడే సికింద్రాబాద్ నుంచి ముంబాయి వెళ్తున్న దేవగిరి ఎక్స్‌ప్రెస్ మృత్యువు రూపంలో వచ్చి ఢీకొంది. దీంతో చిన్నారులిద్దరూ చెల్లా చెదురుగా పడిపోయి తునాతునకలయ్యారు. కూలీనాలి చేసుకుని జీవించే తల్లిదండ్రులు అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కవల పిల్లలిద్దరిని రైలు రూపంలో మృత్యువు కబలించడంతో గ్రామం శోకసంద్రంలో మునిగిపోయింది. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకుని తల్లిదండ్రుల కన్నీటి రోదనలు చూసి చలించిపోయారు. అయ్యో రైలు ఒక్కరినైనా మిగిల్చకపాయే.. ఇద్దరినీ బలిగొన్నదే అంటూ రోదించారు. నిన్నామొన్న తోటి పిల్లలతో ఆడుకున్న చిన్నారులిద్దరూ ఒకేసారి మరణించడాన్ని గ్రామస్థులతో పాటు తోటి చిన్నారులు సైతం కంటతడి పెట్టారు. ప్రమాద విషయాన్ని తెలుసుకుని రైల్వే పోలీసులు, కామారెడ్డి రూరల్ సీఐ కోటేశ్వర్‌రావు, దేవునిపల్లి ఎస్సై సంతోష్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శవాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి దర్యాప్తు జరుపుతున్నట్లు వారు తెలిపారు.

అమ్మఒడితో.. ఆదరణ

'ఆంధ్రజ్యోతి' విజిట్



● ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెరుగుతున్న ప్రసవాలు ● ఉత్సాహంగా ఆసుపత్రులకు వస్తున్న గర్భిణులు ● 'మార్పు'తో మారిన ఫలితాలు

తాడ్వాయి: గ్రామాల్లో, పట్టణాల్లో నిరుపేద గర్భిణులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేకంగా అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించింది. అమ్మఒడి కార్యక్రమంతో ప్రభుత్వ ఆసుపత్రులకు ఆదరణ పెరుగుతోంది. గ్రామాల్లోని నిరుపేదలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీల సంఖ్య పెరుగుతోంది. జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రుల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రతీ మంగళవారం గర్భిణులకు అమ్మఒడి కార్యక్రమంలో ప్రత్యేక చికిత్సలు నిర్వహిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా గర్భిణుల కోసం కేసీఆర్ కిట్‌ను ప్రారంభించారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులకు మరింత ఆదరణ పెరిగింది. జిల్లాలో గతంలో నెలకు 600ల నుంచి 650 డెలివరీలు అయ్యేవి. ప్రస్తుతం 750 నుంచి 800ల డెలివరీలు అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతీ బాలింతకు ఉచితంగా కేసీఆర్ కిట్ అందించడంతో ప్రభుత్వ ఆసుపత్రుల వైపూ గర్భిణులు మొగ్గు చూపుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో డెలివరీలు చేయించుకున్న మహిళలు ఎంతో మంది ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కో డెలివరీకి ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.30 నుంచి రూ.40వేలు వసూలు చేస్తుండడంతో గ్రామాల్లోని నిరుపేదలు అప్పులు చేయక తప్పని పరిస్థితి. ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్ యోగితారాణా అమ్మఒడి కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే చికిత్సలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీ చేయించుకోవాలని పదే, పదే చెప్పడంతో చాలా మంది గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించి చికిత్సలు నిర్వహించుకున్నారు. ఇందు కోసం ప్రతీ మంగళవారం గర్భిణులకు ప్రత్యేక చికిత్సలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. జిల్లాలోని ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతి మంగళవారం 50 నుంచి 60 మంది గర్భిణులు చికిత్సల కోసం వస్తున్నారు. చికిత్స కోసం వచ్చిన గర్భిణులకు ప్రత్యేక మందులు పంపిణీ చేస్తున్నారు. జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఏరియా ఆసుపత్రుల్లో 150 నుంచి 200ల మంది గర్భిణులు చికిత్సలు పొందుతున్నారు. ప్రతీ నెల చికిత్సలు పొందిన గర్భిణులకు ఉచితంగా మందులు అందించడంతో పాటు డెలివరీ సైతం ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా కేసీఆర్ కిట్‌ను అందించడంతో చాలా మంది ప్రభుత్వ ఆసుపత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో ఒకే ఒక్క గైనకాలజిస్ట్ ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అందరికి చికిత్సలు నిర్వహించాలన్నా వారికి డెలివరీలు నిర్వహించాలన్నా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వైద్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం కేసీఆర్ కిట్‌ను ప్రారంభించడం ఎంతో బాగుందని వారు పేర్కొంటున్నారు. జిల్లాలో గైనకాలజిస్ట్‌ల సంఖ్యను పెంచాలని వైద్యులు కోరుతున్నారు.

● ఇప్పటి వరకు జిల్లాలో 1450 కేసీఆర్ కిట్‌ల పంపిణీ..

కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1450 కేసీఆర్ కిట్‌లను అధికారులు పంపిణీ చేశారు. కామారెడ్డి ఏరియా ఆసుపత్రిలో 760, బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో 330, జుక్కల్‌లో 80, పిట్లంలో 70, మద్నూర్‌లో 41, ఎల్లారెడ్డిలో 21, బిచ్కుందలో 50, మిగతా ఆసుపత్రుల్లో 98 కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేయడం జరిగిం ది. కిట్లపంపిణీతో నిరుపేదలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కేసీఆర్ కిట్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని నిరుపేద గర్భిణులు చెబుతున్నారు. ఈ కిట్‌లో చిన్నపిల్లకు సబ్బు, నూనే, దోమతేర లాంటి అన్ని రకాల వస్తువులు అందుబాటులో ఉండడంతో చాలా ఉపయోగపడుతున్నాయని గ్రామీణ మహిళలు పేర్కొంటున్నారు. కేసీఆర్ కిట్ పంపిణీ ప్రారంభం నుంచి ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలవరీ సంఖ్య మరింత పెరిగింది. గతంలో అధికారులు, వైద్యసిబ్బంది ఎంత చెప్పినా.. పట్టించుకోని ప్రజలు కేసీఆర్ కిట్‌తో ప్రభుత్వ ఆసుపత్రివైపు మొగ్గు చూపుతున్నారు.

జిల్లాలో వైద్యుల సంఖ్యను పెంచాలి..



జిల్లాలో వైద్యుల సదు తక్కువగా ఉంది. ప్రభుత్వం వెంటనే సంఖ్యను పెంచాలి. కామారెడ్డి పెద్ద ఏరియా ఆసుపత్రిలో ఒకే ఒక్క గైనకాలజిస్ట్ ఉంది. దీంతో చాలా సమస్యలు ఏర్పడుతున్నాయి. ప్రతి ఆరోగ్య కేంద్రానికి గైనకాలజిస్ట్‌ను ఏర్పాటు చేసినట్లయితే డెలివరీలు మరింత పెరుగుతాయి. గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి గర్భిణులు చాలా తక్కువ మంది వచ్చేవారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆసుపత్రికి గర్బిణీలు ఎక్కువగానే వస్తున్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో 4 నుంచి 6 డెలివరీలు అవుతున్నాయి.

- రవీందర్‌రెడ్డి, వైద్యాధికారి ఎర్రాపహాడ్

ప్రతీ నెల 750 నుంచి 800ల డెలివరీలు అవుతున్నాయి..



ప్రతీ నెల ప్రభుత్వ ఆసుపత్రుల్లో జిల్లాలో 750 నుంచి 800ల డెలివరీలు అవుతున్నాయి. కేసీఆర్ కిట్‌ను ప్రారంభించడంతో గ్రామాల్లోని పేద ప్రజల నుంచి ఆదరణ పెరిగింది. అమ్మఒడి కార్యక్రమం లేకముందు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతీ నెల 600ల నుంచి 650 డెలివరీలు అయ్యేవి. ప్రస్తుతం డెలివరీల సంఖ్య పెరిగింది. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కేసీఆర్ కిట్‌ను ప్రారంభించి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1450 కేసీఆర్ కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది. వైద్యుల కొరత కొంత ఇబ్బందిగా ఉంది. పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం.

- మధుశ్రీ, డీఎంహెచ్‌వో, కామారెడ్డి జిల్లా

ఎకో ఏకదంత !













ఏకదంతుడి భక్తులు ఎకోఫ్రెండ్లీగా మారుతున్నారు. పర్యావరణ పరిరక్షణ వైపు శ్రద్ధ చూపుతూ మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలను ప్రతిష్ఠిచేందుకు మొగ్గుచూపుతున్నారు. దీంతో యేటా మట్టితో తయారు చేసిన గణపతులకు డిమాండ్ పెరుగుతోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా సమాజానికి సందేశం ఇద్దామనే సదుద్దేశంతో వివిధ గణేష్ మండపాల్లో మట్టి గణపతులను ప్రతిష్ఠించడానికి భక్తులు ఆసక్తి కనబరుస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్(పీఓపీ)తో తయారు చేసిన ప్రతిమలతో వాతావరణానికి తీరని నష్టం జరుగుతుందన్న విషయాన్ని గుర్తించి.. మట్టి గణపతులను కొలువుదీర్చేందుకు భక్తులు సిద్ధమవుతున్నారు.

● పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల వైపు మొగ్గుచూపుతున్న భక్తులు
● నిజామాబాద్ జిల్లాలో పెరిగిన డిమాండ్
● డిమాండ్‌కు సరిపడా మట్టి గణపతులు కరువు
● చుక్కలు చూపిస్తున్న ధరలు

సుభాష్‌నగర్: ఈ యేడాది వినాయక చవితి వేడుకల్లో పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మట్టి గణపతుల వినియోగానికి మొగ్గుచూపతున్నారు. నిజామాబాద్ జిల్లాలో మట్టి గణపతుల తయారీ బాగా పెరిగింది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు వివిధ రూపాల్లో మట్టి గణపతులను తయారు చేసి అమ్మకానికి సిద్ధం చేశారు. సాధారణంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణనాధులు అచ్చుతో తేలికగా తయారు చేస్తారు. కానీ మట్టి గణపతులు మొత్తంగా కళాకారుల నైపుణ్యంపైనే ఆధారపడి ఉంటుంది.

● తయారీ విధానం ఇలా..

కలకత్తా నుంచి తెచ్చిన ప్రత్యేకమైన మట్టితో ఈ గణపతులను తయారు చేస్తారు. స్థానికంగా లభించే గడ్డి, సుతిలి, వెదురు బొంగులతో కళాకారులు అందమైన రూపాన్ని ఇస్తారు. ఒక్కో గణపతిని తయారు చేయడానికి వారం రోజుల పాటు శ్రమిస్తారు. ఎలాంటి హానికరమైన రంగులు లేకుండా సహజమైన రంగులు విగ్రహాలకు అద్దుతారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల లాగా కాకుండా మొత్తంగా కళాకారుల చేతులమీదగానే ఈ మట్టి విగ్రహం రూపుదిద్దుకుంటుంది. కిరిటాలు, పంచెలు సహజసిద్ధంగా బట్టలతో తయారు చేస్తారు. ఒక్కో మట్టి గణపతి రూ.5వేల నుంచి అత్యధికంగా 40వేల వరకు నిజామాబాద్ ప్రధాన కూడలళ్లో లభిస్తున్నాయి. మట్టి గణపతికి డిమాండ్ ఉన్నా తయారీ దారులు ఎక్కువగా లేకపోవడంతో కొరత ఏర్పడింది. దీంతో ధరలు కాస్త ఎక్కువగా ఉన్నాయి. పక్క జిల్లాల నుంచి మట్టి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు భక్తులు జిల్లాకు వస్తున్నారు.

మట్టి గణపతులకు ఆదరణ బాగుంది..



నిజామాబాద్ జిల్లాలో మట్టి గణపతులకు ఆధరణ బాగుంది. కలకత్తా నుంచి మట్టిని తీసుకొచ్చేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో మట్టి గణపతుల ధరలు అధికమవుతున్నాయి. మట్టి గణపతి తయారీ ఎంతో శ్రమ, ఓపికతో కూడుకున్నది. వీటిలో పర్యావరణానికి ఎలాంటి హానికలుగకుండా సహజసిద్ధమైన వాటితోనే విగ్రహాలను తయారు చేస్తున్నాం. వినాయకులు అయిపోగానే దుర్గామాత విగ్రహాలను ఆర్డర్‌పై తయారు చేస్తున్నాం.

- సమీర్, గణపతుల తయారీదారుడు

నగరంలో రూపుదిద్దుకుంటున్న మట్టి గణనాధుల ప్రతిమలు









పర్యావరణ పరిరక్షణకు మట్టిగణపతులు ఎంతో మేలు..




పర్యావరణ పరిరక్షణకై మట్టి విగ్రహాన్ని కొనుగోలు చేశాం. భైంసాలో మట్టి విగ్రహాల తయారీ లేకపోవడంతో నిజామాబాద్ నుండి తీసుకెళ్తున్నాం. సహజసిద్ధంగా ఉండేందుకు మేము తీసుకున్న మట్టి విగ్రహంలో రంగులు కూడా లేకుండా విగ్రహాన్ని తయారు చేయించుకున్నాం. ధరలు ఎక్కువగానే ఉన్నాయి. కానీ మట్టి గణపతి ప్రతిష్ఠించాలనే ఉద్దేశంతో ధర ఎక్కువైనా మట్టి గణపతినే కొనుగోలు చేశాం. దీంతో పర్యావరణానికి ఎలాంటి హానీ జరగదు.

- సుభాష్, వినియోగదారుడు, భైంసా

గోదావరి.. గలగల పారె !



కందకుర్తి వద్ద సోమవారం తగ్గుముఖం పట్టిన గోదావరి నీటిమట్టం



పోతంగల్ వద్ద మంజీరనదిలో జలకళ



సాలూర వద్ద మంజీర నది ఇలా..



రుద్రూరులో చేపల వేటలో సందడి



కందకుర్తి వద్ద గోదావరి ఉరకలు



శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి చేరిన వరద నీరు



యంచ వద్ద గోదావరిలో నీటి ప్రవాహం

ప్రేమికుడే సైనికుడయితే
జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30

PRASADS 11.00,2.00,7.45,10.45

PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10

PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30

PVR FORUM MALL 11.05,4.20,7.30,10.45

INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15

INOX M.P. Mall కాచిగూడ ఎ/సి - 4.30,10.30

BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20

BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM

Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40

Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40

Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ASIAN MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20

ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30

ASIAN RADHIKA MULTIPLEX KAPRA కాప్రా - 10.50,4.25,10.20

ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30

Cine Planet 10.35,4.25,7.10

MIRAJ CINEMAS ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40

ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00

MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20

ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25

GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40

SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25

SR CINEMAS WARANGAL - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 11.30,2.30,6.30,9.30

సినీటౌన్ ఎ/సి మియాపూర్ 11.15,6.15 PM

శివ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15 PM

షా ఎ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.15,9.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00

భుజంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

విష్ణు ఎ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

SVసినీప్లెక్స్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 - కాటేదాన్ 11.15,6.00,9.00

వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట్ 11.45,2.45,6.45,9.45

శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00


కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15

వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30


రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 ఎంఎ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR 10.20,1.30,4.40,7.50,11.00
PVR బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX 11.15,1.00,4.10,7.25,10.40
INOX 10.50,12.55,4.00,7.05,10.10
Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
11.30,2.30,8.00,11.00
ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
MULTIPLEX BVK 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
- వరంగల్ 12.45,3.55,7.05,10.15
ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
గెలాక్సి 70 ఎంఎం ఎ/సి - టోలిచౌకి
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్
శివశక్తి 70 ఎంఎం ఎ/సి - కాప్రా
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
కళ్యాణి 70 ఎంఎం ఎ/సి - బోయిన్‌పల్లి
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో

ఆంధ్రజ్యోతి
16 6
బాల్కొండ
నిజామాబాద్ । మంగళవారం 22 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

నేడు సంతమల్లన్న ఆలయంలో మహాయజ్ఞం

వేల్పూర్ : అంక్సాపూర్ గ్రామస్థులు ఆరాధ్య దైవంగా భావించే సంతమల్లన్న దేవుని ఆలయం వద్ద మంగళ వారం గంగాధర్ నందిగిరి స్వామి, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మహాయజ్ఞం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించనున్నారు. లోక కల్యాణం, సర్వజనుల సుఖసంతో షాల కోసం పాడిపంటల సౌగభ్య సంపద కోరకు ఈ మహాయజ్ఞం కార్యక్రమాన్ని గంగాధర నందన స్వామి ఆలయంలో శ్రావణ మాసంలో గత 20 ఏళ్ల నుంచి నిర్వహించడం ఆనావాయితీగా వస్తోందని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంక్సాపూర్‌తో పాటు చుట్టు ప్రక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని సంతమల్లన్న దేవుని అనుగ్రహం పొందాలని నిర్వహాకులు కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

అర్హులైన గొల్లకుర్మలకు గొర్ల యూనిట్లు పంపిణీ చేస్తాం



గౌతమ్‌రాజ్, పశువైద్యాధికారి, మెండోరా

ఆంధ్రజ్యోతి: మండలంలో మొత్తం ఎన్ని గొర్రెలు ఉన్నాయి ?

పశువైద్యాధికారి: మండలంలో మొత్తం అన్ని గ్రామాల్లో కలిపి 9 వేల గొర్రెలు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: గొల్ల కుర్మ కుటుంబాలకు ఎన్ని యూనిట్లు పంపిణీ చేశారు ?

పశువైద్యాధికారి: మండలంలో మొదటి విడతగా 157 మందిని ఎంపిక చేశాము. అందులో 132 మంది డిడిలు కట్టుకున్నారు. ఇందులో 104 మందికి పంపిణీ చేశాం.

ఆంధ్రజ్యోతి: ఇంకా ఎంత మంది లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సి ఉంది ?

పశువైద్యాధికారి:మండలంలోని సావెల్ గ్రామానికి పంపిణీ చేయాల్సి ఉంది. సోన్‌పోట్‌లో 13 మందికి పంపిణీ చేయాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి: పశు వైద్యశాలలో మందులు సరిపడా ఉన్నాయా ?

పశువైద్యాధికారి: పాడి పశువులకు, గొర్లకు, మందులు అందుబాటులో ఉన్నాయి. కొత్తగా వచ్చిన గొర్లకు కూడా మందులు అందుబాటులో ఉంచాం.

ఆంధ్రజ్యోతి: వర్షాకాలంలో గొర్రెలకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి చికిత్సతలు నిర్వహిస్తున్నారు ?

పశువైద్యాధికారి: వర్షాకాలంలో గొర్రెలకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయి. వాటిని నివారణ కోసం గాలికుంట వ్యాధి జబ్బులు టీకాలు వేస్తున్నాం.

సమస్యల వలయంలో సరస్వతీ నిలయం

మెండోరా: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కరువై విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో వేల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మండల కేంద్రంలోని పాఠశాలలో మరుగుదొడ్డిలో నీటి సౌకర్యం లేక నిరుపయోగంగా ఉంది. పాఠశాలలో తాగు నీటి సౌకర్యం లేక కొన్ని చోట్ల ఇంటి నుంచి నీటిని తెచ్చుకొనితాగుతున్నారు. మధ్యాహ్న భోజన నిర్వాహాకులు దూర ప్రాంతాల నుంచి నీటిని తీసుకొచ్చి వంట చేస్తున్నారు. రూ.1లక్షల వెచ్చించి పాఠశాలలో వంట గదులు నిర్మించారు. ఇరుకైన గదుల్లో వంట చేయలేక ఇరుకు గదులను కాస్త సరుకు గదులుగా మార్చుకొని ఉపయోగిస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో గదుల్లో ఆరు బయట వంట చేయడంతో సమీప తరగతి గదుల పొగ చూరుతున్నాయి. వర్షం కురిస్తే చాలు పోచంపాడ్ అమ్రాయి కాలనీలో ఉన్న పాఠశాల పూర్తిగా నీటితో నిండిపోతుంది. అమ్రాయి కాలనీలో ఉన్న పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో అక్కడక్కడ కొన్ని పాఠశాలలకు ప్రహరీ లేక పోవడంతో పందులు, పశువులు విహరించి తీవత్ర హంగామా చేస్తున్నాయి. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సరస్వతి నిలయాల్లో సమస్యలు పరిష్కరించి, విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల ప్రజలు, కాలనీ వాసులు కోరుతున్నారు.



పోచంపాడ్ అమ్రయి కాలనీలో శిథిలావస్థకు చేరిన పాఠశాల



నీటి సౌకర్యం లేక మరుగుదొడ్డి పరిస్థితి ఇలా..

పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలి..



మండలంలోని పాఠశాలల్లో ఉన్న సమస్యలు చాలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఒక్క సమ స్య కూడా ఉండకూ డదని చెబుతూనే ఇప్పుడు పాఠశాలల్లో సమ స్యలు తీవ్రంగా కనబడుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమ స్యలు ఉన్న పాఠశాలలు వసతులు పరిష్కరించాలి.

కోడార్మూర్ దేవరాజ్, గ్రామస్థుడు, మెండోర

ముప్కాల్ కస్తూర్బా గాంధీ పాఠశాల తనిఖీ


బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన కస్తూర్బా గాంధీ పాఠశాలను తహసీల్దార్ విజయ్‌కుమార్ సోమవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పాఠశాల ప్రత్యేక అధికారిణి వినోదను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లూర్ వీఆర్వో అమృత్‌రావ్ ఉన్నారు.

జలాల్‌పూర్ లిఫ్ట్ ద్వారా నీటి విడుదల

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 1060 అడుగుల వద్ద నిర్మించిన జలాల్‌పూర్ లిఫ్ట్ ద్వారా సోమవారం ఆయకట్టుకు నీరందించేందుకు గ్రామ సర్పంచ్ జక్క చిన్న గంగారాం, రైతులతో కలిసి నీటి విడుదల చేశారు. ప్రాజెక్టు ఎగువ గోదావరి పరిపాహక ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో ఎండుతున్న పంటలకు నీటిని విడుదల చేశామన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఛైర్మన్ గడ్డం గంగారెడ్డి, మోహన్‌రెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

లెన్స్ స్టోరీ

తవ్వారు.. వదిలేశారు..!



మెండోరా: మండలంలో కోడిచర్ల గ్రామంలో మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం తవ్విన గొయ్యి పూడ్చకుండా మరిచారు. గ్రామంలో మెండోర, చాకిర్యాల్ గ్రామాలకు వెళ్లేదారిలో మూల మలుపు వద్ద గొయ్యి ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎందుకంటే వర్షాకాలం కావడంతో వర్షపు నీరు రోడ్డు మీద ప్రవహిస్తుండటంతో గొయ్యి పూర్తిగా నిండి రోడ్డు నీరుతో సమానంగా ప్రవహిస్తుంది. దీంతో వాహనదారులకు గొయ్యి ఎక్కుడుందో తెలియక దానిపై ప్రయాణిస్తే ప్రాణాలకే ప్రమాదం. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజలు ప్రాణ నష్టం జరగకుండా గొయ్యిని పూడ్చి వేయాలని కోరుతున్నారు.

1న సామూహిక సెలవులకు అనుమతి ఇవ్వాలని వినతి



ఎంఈవోకు వినతి పత్రం ఇస్తున్న పీఆర్టీయూ నాయకులు

భీమ్‌గల్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించ తలపెట్టిన సామూహిక సెలవులకు అనుమతి ఇవ్వాలని ఎంఈవో స్వామికి పీఆర్టీయూ నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 2004 నుంచి అమల్లోకి వచ్చిన సీపీఎస్ విధానాం సంక్లిష్టంగా, లోపభూయిష్టంగా, అభద్రత భావాన్ని కల్గించే విధంగా ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో పీఆర్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి. శర్మ, జిల్లా కార్యదర్శి కె. దేవరాజు, పీఆర్టీయూ మండల అధ్యక్ష కార్యదర్శులు వి. లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఉపాధ్యక్షుడు ఏ. రవీందర్, మహిళ నాయకులు ఏ. దివ్య, శ్యామల దేవి, మైఖేల్ ,విశాల్, సుదర్శన్ , మూర్తితో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: సీపీఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పెడుతున్నట్లు మండంలోని బషీరాబాద్ ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు తెలిపారు. ఈ మెరకు సోమవారం పాఠశాల ప్రధానోనాధ్యాయుడు గంగారాంకు వినతి పత్రం అందజేశారు. సెప్టెంబర్ 1న ఖిలాఫత్ దావస్ తెలంగాణ రాష్ట్ర కంట్రీబ్యూటరీ పెన్షన్స్ స్కీం ఎంప్లాయిస్‌అసోషియోషన్ ఆధ్వర్యంలో సెలవుతో నిరసన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేంగల్‌లో మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నిక

భీమ్‌గల్: భీమ్‌గల్ మండలంలోని చేంగల్‌లో సోమవారం మత్స్య పారిశ్రామిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి బాపురావు తెలిపారు. సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగిందన్నారు. అధ్యక్షుడిగా ధర్పల్లి బాల్ కిషన్, ఉపాధ్యక్షుడిగా కొండాపురం చిన్నగంగారాం, కార్యదర్శిగా బట్టు జనార్దన్, డైరెక్టర్లుగా మాడవేని చిన్నబాలయ్య, బట్టు సాయిలు, ధర్పల్లి జానార్ధన్, గోక శ్రీనివాస్, మాడవేని చిన్నాగంగారాం, బట్టు మహేందర్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు.

టీటీడీ సనాతన ధార్మిక పరీక్షలో తడపాకల్ విద్యార్థుల ప్రతిభ

ఏర్గట్ల: తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రతీ సంవత్సరం నిర్వహించే సనాతన ధార్మిక పరీక్షల్లో మండలంలోని తడపాకల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మొదటి, మూడో స్థానాలు సంపాదించారు. 34వ సనాతన ధార్మిక పరీక్షలో ధర్మ పరిచయ విభాగంలో ఎల్ రజిత మొదటి స్థానం, ఎమ్ జాహ్నవి మూడోస్థానాన్ని సంపాదించారు. దీనికి గాను జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం వీరికి బహుమతి ప్రధానం చేశారు. టీటీడీ ఈవో సీతారామ చంద్రమూర్తి చేతుల మీదుగా రజితకు రూ. 1000, వెండి కాస్యం, జాహ్నవికి రూ. 500, వెండి కాస్యం అలాగే ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీకె రామేశ్వర్, తెలుగు పండితుడు ప్రవీణ్ శర్మలు పాల్గొన్నారు.

‘ప్రభుత్వ పునరావాస చర్యలను సద్వినియోగం చేసుకోవాలి’

మోర్తాడ్: గుండుంబా విక్రయించిన వారు, తయారు చేసిన వారు మానుకొన్న ప్రభుత్వం తరపున అందిచనున్న పునరావస చర్యల క్రింద లబ్ధిదారులకు అందజేస్తున్న పునరావాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కల్లెడ చిన్నయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయ ఆవరణలో ముగ్గిరికి ఆటోలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ శేఖర్ మాట్లాడుతూ మోర్తాడ్‌కు చెందిన దండుగుల యాదగిరి, దొన్కల్‌కు చెందిన కైరి రవీ గౌడ్‌కు తిమ్మాపూర్‌కు చెందిన తోకల నరేష్‌లకు ఆటోలను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఎక్సైజ్ కార్యాలయ పరిధిలోని మోర్తాడ్, ఏర్గట్ల, కమ్మర్‌పల్లి, వేల్పూర్ మండలాలకు చెందిన పునరావాసం కింద 35 మందిని ఎంపిక చేసి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అందులో నుండి ఆరు గురికి ఆటోలు, 11 మందికి గొర్రెల యూనిట్‌లను ప్రభుత్వం మంజూరి చేసిందని సీఐ తెలిపారు. మిగతా వారికి త్వరలో మంజూరి అవుతాయని సీఐ అన్నారు. ప్రభుత్వం మంజూరి చేసిన ఆటోలను అమ్మడం కుదరదని తెలిపారు. ఇవి ఇతరుల పేరు మీద రిజిస్ట్రేషన్ కావని కేవలం ఉపాధి కల్పన కోసమే ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. లబ్ధిదారులు పునారావస చర్యలో భాగంగా ఉపాధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ హన్మాగౌడ్, స్థానిక సర్పంచ్ నవీన్, ఐకేపీ ఏపీఎం ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

‘ హాస్టళ్లలో ప్రభుత్వ మెనూను తప్పనిసరిగా అమలు చేయాలి’

బాల్కొండ: హాస్టల్‌లో తప్పని సరిగా ప్రభుత్వ మెనూను అమలు చేయాలని సర్పంచ్ తౌటు గంగాధర్ అన్నారు. సోమవారం బాల్కొండ మండల కేంద్రంలోని సమీకృత వసతి గృహంలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉన్నత విద్యా ప్రమాణాలు పెంపొందించుకోవాలని, అందుకు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాస్టల్‌లో కలిగే ఇబ్బందులకు అడిగి తెలుసుకున్నారు. అయితే హాస్టల్ నుంచి పాఠశాలకు కాలినడకన వెళ్లేందుకు తీవ్రఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలను వారి తల్లిదండ్రులకు వివరించారు.కార్యక్ర మంలో ఏబీసీడీవో సువర్ణ కిరీటీ, హాస్టల్ వార్డెన్లుప్రభాకర్, కమిటీ సభ్యులు,విద్యార్థులతల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో జిల్లా బాలికల జట్టు విజయ కేతనం

ఆర్మూర్ రూరల్ : ఈ నెల 19వ తేదీనుంచి 21 వరకు వరంగల్ జిల్లా వర్దన్నపేట్‌లో జరిగాయి. రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్టబాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా బాలికల జట్టు ప్రథమ స్థానంలో నిలిచినట్టు జిల్లా సాఫ్టబాల్ అసోసియేషన్ ఛైర్మన్ బద్దం లింగారెడ్డి , అధ్యక్ష , కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, గంగామోహన్ తెలిపారు. ఈ నెల 19వ తేదీ నుంచి 21 వరకు వరంగల్ జిల్లా వర్దన్నపేట్‌లో రాష్ట్ర స్థాయి సాఫ్టబాల్ పోటీలు నిర్వహించారు. ఫైనల్‌లో నిజామాబాద్, మెదక్ జట్లు తలపడగా జిల్లా జట్టు 5-0 స్కోరు తేడాతో విజయం సాధించిందన్నారు. అదే విధంగా బాలుర జట్టు టోర్నిలో మూడో స్థానంలో నిలిచింది. విజేతలకు వర్ధన్నపేట ఏసీపీ దుర్గాయాదవ్, రాష్ట్ర సాఫ్టబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. సాంబశివరావు, కార్యదర్శి శోభన్ బాబు, బహుమతులు అందజేశారు.

శిక్షణలో తెలుసుకున్న విషయాలపై టీచర్లు దృష్టి సారించాలి : ఎంఈవో

కమ్మర్‌పల్లి: ఇటీవల ఎమ్మార్సీలో తీసుకున్న శిక్షణ ప్రకారం ప్యాథ్యాంశ ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎల్ ఈపి, త్రీఆర్ ఎస్ లో భాగంగా చవడం, రాయడంలో మెలుకువలు నేర్పించాలని కమ్మర్‌పల్లి ఎంఈవో ఆంద్రయ్య అన్నారు. సోమవారం మండంలోని బషీరాబాద్ ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో హరితహారం అమలు, ఎల్ఈపి, త్రీఆర్ ఎస్ లో విద్యార్థుల ప్రగతి, మధ్యాహ్న భోజన అమలు తీరును ఆయనపరిశీలించారు. మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఎస్ఎంసి చైర్మన్ అశోక్, విడిసి విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రతీవిద్యార్థి మీజిల్స్, రూబెల్లా టీకాలు తీసుకోవాలి'



హసాకొత్తూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూబెల్లా టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది



భీమ్‌గల్ ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు వేస్తున్న డాక్టర్ సందీప్



ఆదర్శ పాఠశాలలో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

కమ్మర్‌పల్లి: తట్టు, రూబెల్లావ్యాధి నిరోధక టీకాలు 9 నుండి 15 సంవత్సరాల వయస్సున్న ప్రతీ విద్యార్థి తీసుకోవాలని కమ్మర్‌పల్లి మండల విద్యాధికారి ఎన్ ఆంద్రయ్య అన్నారు. సోమవారం మండంలోని హసాకొత్తూర్ ఉన్నత పాఠశాలలో రూబెల్లా వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఈ టీకాల వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. అనంతరం ఈ పాఠశాలకు చెందిన 84 మంది విద్యార్థులకు చౌట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్‌వైజర్ సత్యనారాయణ అద్వర్యంలో స్థానిక ఏఎన్ఎం మమత వ్యాధినిరోధక టీకాలు వేశారు. కాగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, మారుతినగర్ ప్రాథమిక పాఠశాలలో టీకాలు వేసినట్లు సూపర్‌వైజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తెడ్డు రాజన్న, ఎస్ఎంసీ చైర్మన్ అశోక్, వీడీసీ అధ్యక్షుడు కిషన్‌గౌడ్, కార్యదర్శి రాజారాం, ప్రధానోపాధ్యాయుడు,టీచర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఉప్లూర్‌లో..

మండంలోని ఉప్లూర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన 72 మంది విద్యార్థులకు స్థానిక ఎఎన్ఎంలు కృష్ణవేణి, శమంత రూబెల్లా వ్యాధినిరోధిక టీకాలు వేసినట్లు ప్రధానోపాధ్యాయుడు పి విజయ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్‌లు తిరుమల, రాధా, శాంత, వినీల, శారద, పద్మా పాల్గొన్నాట్లు తెలిపారు.

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్ : బీమ్‌గల్ మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో సోమవారం ఎంఆర్ టీకాలను డాక్టర్ సందీప్ ఇచ్చారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రతి ఒక్కరు ఈ టీకాలు ఇప్పించాలని డాక్టర్ సందీప్ తెలిపారు. ఈ టీకాల ద్వారా మీజిల్స్, రుబెల్లా వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్స్‌ఫర్డ్ స్కూల్ డైరెక్టర్ లక్ష్మీనర్సయ్య, వెంకట రమణ, లింబాద్రి, కనక నర్సయ్య, ప్రిన్సిపాల్ సాగర్‌తో పాటు బోధన సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వేల్పూర్‌లో:

వేల్పూర్ : వేల్పూర్‌లో ముస్లిం మైనార్టీలకు చెందిన మదర్స్ పాఠశాలలో సోమవారం ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని పీహెచ్‌సీ డాక్టర్ అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టిన ఎంఆర్ వ్యాక్సిన్‌ను పిల్లలందరు తప్పకుండా తీసుకోవాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 25 వ తేదీవరకు కొనసాగే ఈ కార్యక్రమంలో 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు లోపు పిల్లలకు ఈ టీకా తీసుకోవాలన్నారు. పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించడంలో తల్లిదండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశా లతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలలో ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్ వైజర్లు ప్రభాకర్, నీరక్షణ, ఆరోగ్య కార్యకర్తలు వేణు, ధర్మపూరి, బాబురావ్, ఏఎంలు, ఆశవర్కర్లు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ:మీజిల్స్, రూబెల్లా నివారణ కోసం ప్రభుత్వం చేపడుతున్న టీకాల నిర్వహణ బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సోమవారం 5వ రోజు కొనసాగింది. బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు వైద్య సిబ్బంది మీజిల్స్, రూబెల్లా టీకాలను వేశారు. అదే విధంగా బాల్కొండలోని నవీన్‌విద్యానికేతన్‌లో ఆశా వర్కర్లు టీకాలు ఇచ్చారు. బోదెపల్లి ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ గుర్రం నారాయణ టీకాలను ప్రారంభించారు. మీజిల్స్, రూబెల్లాను నివారించేందుకు ప్రభుత్వం ఉచితంగా నిర్వహించే టీకాల నిర్వహణను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు అన్నారు. ప్రతి 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు పిల్లలు తప్పని సరిగా టీకాలు వేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు అజయ్ పవర్, సూపర్‌వైజర్ శంకర్, పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్, కరస్పాండెంట్ ఆకుల నరేంధర్, ఎఎన్ఎం వనజ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు, టీచర్లువిద్యార్థులు పాల్గొన్నారు.

'మట్టి గణపతులనే వాడాలి'

భీమ్‌గల్: ప్రతి ఒక్కరు మట్టి గణపతులనే పూజించాలని భీమ్‌గల్ మండల కేంద్రంలోని నారాయణ హైస్కూల్ విద్యార్థులు పట్టణంలో ప్లేకార్డు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. పీవోపీ గణపతులను వాడవద్దని మట్టి గణపతులనే వాడాలని , ఎత్తపెద్ద విగ్రహం పెట్టామన్నది ముఖ్యమైన కాదని కాలుష్య రహితమైన విగ్రహాన్ని పెట్టుకోవాలని నినాదాలు చేశారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు గత మూడేళ్లుగా శ్రీనారాయణ స్కూల్‌లో ఉచితంగా మట్టి గణపతులు అందజేస్తున్నామని ఇందులో భాగంగానే ఈ నెల 24వ తేదీ సాయంత్రం నుంచి 25వ తేదీ రోజున ఉచితంగా మట్టిగణపతులను పంపిణీ చేయడం జరుగుతుందని కరస్పాండెంట్ ప్రసాద్‌రావ్ తెలిపారు.

వేల్పూర్‌లో..

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సోమవారం మట్టితో గణపతులను తయారు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం జంగం అశోక్, ఉపాధ్యాయులు , విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడారు. మట్టి గణపతులు అన్ని విధాల శ్రేయస్కారమన్నారు. ప్లాస్టరప్ ప్యారిస్‌తో తయారు చేసిన గణపతులు వాడరాదని వాటి వల్ల వాతావరణ సమతుల్యం దెబ్బతినే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ లక్ష్మీకిషన్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డిలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు గిరిధర్, శంకర్, పుష్ప, పాల్గొన్నారు.

హాస్టల్ రికార్డులను పరిశీలించిన జిల్లా అధికారి

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సోమవారం జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి మోహన్‌రెడ్డి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సోమవారం మధ్యాహ్నం హాస్టల్‌కు వచ్చిన అధికారి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్‌ను విద్యార్థుల సంఖ్య, మెనూ ప్రకారం భోజనం ఇస్తున్నారా , లేదా అని తెలుసుకున్నారు. రికార్డులు ఎలా రాస్తున్నారు, సరుకుల నాణ్యత ఎలా ఉంది అనే విషయాలను పరిశీలించారు. వీరి వెంట ఏఎస్‌డబ్ల్యూవో రాజ్‌గంగారాం, వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ ఉన్నారు.

సెమిస్టర్ విధానానికి అంబేద్కర్‌వర్సిటీ శ్రీకారం

మోర్తాడ్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ యేడాది నుండి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నదని మోర్తాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని అంబేద్కర్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ బి తులసీదాస్ తెలిపారు. నూతన విద్యా విధానం విద్యార్థులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సీబీసీఎస్ విధానానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. సెమిస్టార్ విధానం వల్ల సెలబస్ తగ్గుతుదని అన్నారు. విశ్వవిద్యాలయంలోని అన్నీ డిగ్రీ, పీజి కోర్సులలో ఈ నెల 24 వరకు అడ్మిషన్‌ల గడువు ఉందని తులసీదాస్ తెలిపారు.ఈ తేదిలోగా ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫీజు చెల్లించి అడ్మిషన్ తీసుకోవచ్చని తులసీదాస్ తెలిపారు.

కస్తూర్బాలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలకేంద్రంలోని కస్తూర్భాగాంధీ గిరిజన బాలికల పాఠశాలలో ఖాలీల భర్తీకోసం విద్యార్థులు దరకాస్తులు చేసుకోవాలని పాఠశాల ప్రత్యేక అధికారిని గంగామణి కోరారు. ఈ పాఠశాలలో 6 వ తరగతిలో 18, 7వ తరగతిలో 12 , 8 వ తరగతిలో 8, 9వ తరగతిలో 2, 10వ తరగతిలో 5 ఖాళీలు ఉన్నాయని ఆసక్తిగల విద్యార్థులు దరకాస్తులు చేసుకోవాలన్నారు ఇంకా అదనపు సమాచారం నిమిత్తం 8106590299 నెంబర్‌కు సంప్రదించాలని ఆమె సూచించారు.

'మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అందించాలి'

వేల్పూర్: ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంపీడీవో ఆజ్‌వీర్, తహసీల్దార్ సూచించారు. సోమవారం వేల్పూర్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న మధ్యాహ్న భోజనం పథకం పనితీరును వారు పరిశీలించారు. భోజనాన్ని వండే పాత్రలు, కూరగాయలు, పప్పు దినుసులు పరిశీలించారు.కార్యక్రమలో హెచ్ఎం రేణుక, టీచర్లు, వీఆర్వో ఉన్నారు.

ముప్కాల్ పడి లేచిన మర్రిచెట్టు వద్ద భక్తుల పూజలు

బాల్కొండ: శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో ముప్కాల్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాయల పడిలేచిన మర్రి చెట్టు వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అదే విధంగా బాల్కొండ, ముప్కాల్ మండలాల్లోని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉపవాస దీక్షలతో ఆలయాలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు.

'వినాయక మండపాలలో విద్యుత్ సరఫరాకు అనుమతులు తప్పనిసరి'

కమ్మర్‌పల్లి: వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసే నిర్వహకులు విద్యుత్ సరఫరా నిమిత్తం తప్పని సరిగా విద్యుత్ అధికారులు అనుమతులు పొందాలని కమ్మర్‌పల్లి మండల విద్యుత్ ఏఈ శివకుమార్ తెలిపారు. మండలంలోని వివిద గ్రామాలలో వినాయక మండపాల నిర్వహకులు విద్యుత్ కనెక్షన్‌లకోసం ముందుగానే మండల కరెంటు సెక్షన్‌లో మీటర్ కోసం దరకాస్తులు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. మీటర్లకు సంభందించి పూర్తి వివరాలకోసం సంభందిత విద్యుత్‌శాఖ అధికారులు లేదా 9440811640, 9704456775, 8333995131 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

పోలీసుల అనుమతి పొందాలి..

మండంలో వినాయక మండపాల నిర్వహనకు నిర్వహకులు పోలీసుల అనుమతులు పొందాలని ఎస్సై ప్రభాకర్ సూచించారు. డీజేలకు ఎట్టిపరిస్థితులలో అనుమతులు ఇవ్వబడవని, ఇతరలకు ఇబ్బందుల కలుకుండ శాంతియుత వాతావరణంలో నవరాత్రులు జరుపుకోవాలని నవరాత్రుల అనంతరం ఏక కాలంలో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు. మండపాలవద్ద రాత్రిళ్లు కావలి ఉండాలని ఇంకా అదనపు సూచనలకోసం తమను సంప్రదించాలని అన్నారు.

ప్రొటోకాల్‌పై ఇన్‌చార్జి కలెక్టర్‌కు ఫిర్యాదు

బాల్కొండ: ఈ నెల 10 ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రివర్స్ పంపింగ్ పైలాన్ ప్రోటోకాల్‌పై సోమవారం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డికి ముప్కాల్ ఎంపీటీసీ గంగాధర్ ఫిర్యాదు చేశారు. ఎంతో బృహత్తర పథకమైన కాళేశ్వరం నుంచి ఎస్సారెస్పీ నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1067 కోట్లతో చేపట్టే రివర్స్ పంపింగ్ పైలాన్ ముప్కాల్ మండల కేంద్రం శివారులో ఏర్పాటు చేసినప్పటికీ శిలా ఫలకంపై తమ పేరు లేదని, ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. శిలాఫలకంపై అందరి పేర్లు ముద్రించి తన పేరును మాత్రమే చేర్చకపోవడం అవమానపర్చడమేనని అన్నారు. ఇదే విషయంపై పలు మార్లు అధికారులను సంప్రదించినప్పటికీ మా పైఅధికారులు పంపిన పేర్లు మాత్రమే చేర్చామని దాటవేసే ధోరణి అవలంభిస్తున్నారని, ఇద్దరు ఎంపీటీసీలు ఉన్న ముప్కాల్‌లో తన పేరును ఎందుకు మర్చినారో విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య

మెండోర : మండలంలోని రైతులు ఎడ్ల పొలాల అమావాస్యను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బుస్సాపూర్, కోడిచర్ల, సావెల్, చాకిర్యాల్, దూదిగాం, గ్రామాలల్లో రైతులు ఉదయం ఎడ్లను శుభ్రంగా కొడిగి కొమ్ములకు రంగులు వేసి ఎడ్లను రంగురంగుల కన్నెలు, గజ్జెలు, మువ్వలు, కుచ్చులు తాళ్లతో అలంకరించారు. ఎడ్ల పొలాల అమావాస్యను పురస్కరించుకుని మంగళవారం మండలంలో గ్రామాలలో అన్నదాన కార్యక్రమం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు నిర్వహిస్తారు.

గోదారమ్మకు రైతుల పూజలు

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టుపై ఆశలు వదులుకున్న తరుణంలో వరుణుడు కరుణించడం, ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తూ ఆయకట్టు రైతులు సోమవారం గోదారమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సీజన్‌లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో పంటల సాగు ఇక గగణమే అనుకున్న సమయంలో గోదారమ్మ కరుణించిందని రైతులు గంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రావడంతో ప్రాజెక్టు పూర్తి స్థాయికి చేరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. మరిన్న రోజులు వర్షాలు కురిస్తే ప్రాజెక్టు జళకళను సంతరించుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు బుల్లెట్ రాంరెడ్డి, లక్ష్మి లిఫ్ట్ చైర్మన్ ముత్యంరెడ్డి, గడ్డం రమేష్, శేషాద్రి, తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్నభోజనానికి సన్నరకం బియ్యమే వాడాలి'

కమ్మర్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సన్నరకం బియ్యాన్ని సరఫరాచేస్తున్నందున మధ్యాహ్న భోజనానికి సన్నరకం బియ్యాన్నే వినియోగించాలని కమ్మర్‌పల్లి తహసీల్దార్ అర్చన ఎండీఎం నిర్వహకులకు సూచించారు. సోమవారం మండంలోని ఉప్లూర్, బషీరాబాద్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్నభోజననానికి వినియోగిస్తున్న బియ్యాన్ని, వంటలను ఆమె పరిశీలించారు. మధ్యాహ్నా బోజన విషయంలో ఉపాధ్యాయులు దృష్టి సారించాన్నారు. ప్రభుత్వం నిర్ధేశించిన మెనూప్రకారం విద్యార్థులకు నాణ్యమై భోజనం అందేలా చూడాలని, ప్రతీరోజు బియ్యాన్ని పరిశీలించాలని కోరారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ భిక్షపతి, వీఆర్వోలు, పాఠశాల హెచ్ఎం టీచర్లు ఉన్నారు.

India's largest trade partner?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Justice Deepak Mishra, 45th Chief Justice of India, will assume office on…..
1) 27 August 2017 2) 28 August 2017
3) 29 August 2017 4) 30 August 2017
5) 31 August 2017

2. Who is the President of Kenya re-elected for second term in the August 2017 general elections?
1) Uhuru Kenyatta
2) Muhammadu Buhari 3) Jacob Zuma
4) Robert Mugabe 5) None of these

3. Ruth Pfau, popularly known as Pakistan's Mother Teresa has passed away. She hailed from which country?
1) Switzerland 2) South Sudan
3) South Africa 4) Saudi Arabia
5) Germany

4. Name the countries for first time are going to conduct Indra tri-services exercise, involving their armies, navies and the air forces in October 2017 to further ramp up military ties?
1) India and USA 2) India and UK
3) India and Russia 4) India and China
5) India and Japan

5. Usain Bolt announced retirement to athletics recently. He is widely considered to be the greatest sprinter of all time. He belongs to ……
1) Jamaica 2) Kenya 3) Zimbabwe
4) Brazil 5) None of these

6. Who was served as the Returning Officer for the 15th Presidential election held on 17 July 2017?
1) Anoop Mishra 2) Shumsher K. Sheriff
3) Hamid Ansari 4) Sumitra Mahajan
5) None of the above

7. Which of the following lines forms border between North Korea and South Korea?
1) 18th Parallel north
2) 28th Parallel north
3) 38th Parallel north
4) 48th Parallel north
5) None of the above

8. Which of the following statements correct regarding Asian Infrastructure Investment Bank (AIIB)?
1) AIIB started operation after the agreement entered into force on 25 December 2015 and opened for business on 16 January 2016.
2) The Headquarters of AIIB is in Beijing, China.
3) Jin Liqun (China) is currently President of AIIB.
4) AIIB is an multilateral development bank that aims to support the building of infrastructure in the Asia-Pacific region.
5) All of the above

9. Which of the following bank has introduced biometric attendance in the place of the existing system of signing attendance in the attendance register?
1) State Bank of India
2) Punjab National Bank
3) Corporation Bank
4) Bank of India 5) None of these

10. The Senior IAS officer from Gujarat S. Aparna is appointed as Executive Director of the …….
1) World Bank
2) International Monetary Fund
3) World Trade Organisation
4) SAARC 5) None of these

11. Who defeated China's Zulpikar Maimaitiali in the unified WBO Asia Pacific and Oriental Super Middle weight title?
1) Vijender Singh 2) Manoj Kumar
3) Jitender Kumar 4) Gurcharan Singh
5) None of these

12. Match the following?

Author	Book
A. Y.V.Reddy	(i) A Life in Science
B. C.N.R.Rao	(ii) Advice and Descent : My Life in Public Service
C. Arundhati Roy	(iii) Matoshree
D. Sumitra Mahajan	(iv) The Ministry of Utmost Happiness

	A	B	C	D
1)	(i)	(ii)	(iii)	(iv)
2)	(iv)	(iii)	(ii)	(i)
3)	(i)	(iii)	(ii)	(iv)
4)	(ii)	(i)	(iv)	(iii)
5)	(iv)	(i)	(iii)	(ii)

13. The 75th anniversary of the Quit India Movement was observed across the country on ……
1) 7th August 2017 2) 8th August 2017

FOR ALL COMPETITIVE EXAMS

3) 9th August 2017 4) 10th August 2017
5) None of these

14. The Eighth Mekong-Ganga Cooperation Ministerial Meeting (8th MGCMM) was held on 7 August 2017 in..
1) Manila, Philippines
2) Bangkok, Thailand 3) Hanoi, Vietnam
4) Phnom Penh, Cambodia
5) None of these

15. Find the Arundhati Roy's first novel?
1) The God of Small Things
2) The End of Imagination
3) The Cost of Living
4) The Greater Common Good
5) The Algebra of Infinite Justice

16. Usain Bolt, greatest sprinter, belongs to …..
1) South Africa 2) South Sudan
3) South Korea 4) Sierra Leone
5) None of these

17. World's largest Crude Oil importer?
1) China 2) USA 3) India 4) Japan
5) None of these

18. World's largest Crude Oil exporter?
1) Saudi Arabia 2) Russia 3) Iraq
4) Canada 5) None of these

19. India's largest trade partner?
1) China 2) USA 3) UAE
4) Saudi Arabia 5) None of these

20. NABARD has conferred the 'best performance award' for 2016-17 to which regional rural bank?
1) Andhra Pragathi Grameena Bank
2) Karnataka Vikas Grameena Bank
3) Telangana Grameena Bank
4) Kaveri Grameena Bank
5) None of these

21. Who is the author of book "The Adivasi Will Not Dance"?
1) Arundhati Roy
2) Hansda Sowvendra Shekhar
3) Chetan Bhagat 4) Amitav Ghosh
5) None of these

22. Which state has the highest number of elephants, as per the Elephant census report 2017, released by the Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) Karnataka 2) Assam 3) Kerala
4) Tamil Nadu 5) None of these

23. Who is the Union Minister for Environment, Forests and Climate Change?
1) Suresh Prabhu 2) Prakash Javadekar
3) Harsh Vardhan
4) Thawar Chand Gehlot
5) Radha Mohan Singh

24. India's Elephant population as per Elephant Census 2017 released by Union Ministry of Environment, Forests and Climate Change (MoEFCC)?
1) 27,312 2) 37,312 3) 47,312
4) 57,312 5) None of these

25. What is the nation wide campaign to protect elephants, launched by Union Ministry of Environment and Forests on the occasion of World Elephant Day observed on 12th August 2017?
1) Project Elephant
2) Project Heritage Animal
3) Project Gaja Raja 4) Gaj Yatra
5) None of these

26. Which of the following is the India's largest Regional Rural Bank (RRB)?
1) Andhra Pragathi Grameena Bank
2) Prathama Bank
3) Allahabad UP Gramin Bank
4) Maharashtra Gramin Bank
5) Kerala Gramin Bank

27. Mercosur is a sub-regional bloc between countries of which of the following continents?
1) North America
2) South America
3) Africa 4) Asia 5) None of these

28. McMohan Line represents boundary between which following two countries?
1) India and Afghanistan
2) India and Pakistan 3) India and China
4) India and Bangladesh 5) None of these

29. Which company occupies No.1 position in Fortune Global 500 list 2017, which ranks companies by their revenues in 2016?
1) Walmart 2) State Grid
3) Sinopec Group
4) China National Petroleum
5) Toyota Motors

30. How many Indian companies listed in Fortune Global 500 companies list?
1) 6 2) 7 3) 8 4) 9 5) None of these

31. SBI's rank in the Fortune Global 500 companies list?
1) 117 2) 217 3) 317 4) 417
5) None of these

32. Match the following?

Company	Country
A. Toyota Motors	(i) USA
B. Berkshire Hathaway	(ii) Germany
C. Volkswagen	(iii) South Korea
D. Samsung Electronics	(iv) France
E. AXA	(v) Japan

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(iii)	(iv)	(ii)	(i)	(v)
3)	(iv)	(iii)	(i)	(ii)	(v)
4)	(i)	(ii)	(iii)	(iv)	(v)
5)	(v)	(i)	(ii)	(iii)	(iv)

33. First bank to introduce ATM in India was HSBC in…
1) 1957 2) 1967 3) 1977 4) 1987
5) None of these

Answers

			16) 5	22) 1	28) 3
			17) 1	23) 3	29) 1
1) 2	6) 1	11) 1	18) 1	24) 1	30) 2
2) 1	7) 3	12) 4	19) 1	25) 4	31) 2
3) 5	8) 5	13) 3	20) 2	26) 5	32) 5
4) 3	9) 2	14) 1	21) 2	27) 2	33) 4
5) 1	10) 1	15) 1			

Jobs ఉద్యోగాలు

బిఇసిఐఎల్

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బిఇసిఐఎల్) - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 42

- **కంటెంట్ ఆడిటర్**

ఖాళీలు: 1
అర్హత: పీజీ డిప్లొమా(జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) + విజువల్ మీడియా లేదా న్యూస్ ఏజెన్సీ(ఎఎన్ఐ/ పిటిఐ/ యుఎన్ఐ)ల్లో మూడేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ డిప్యూటీ డైరెక్టర్ (న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **సీనియర్ మానిటర్**

ఖాళీలు: 3
అర్హత: పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం ఉత్తీర్ణత + మీడియా / న్యూస్ ఏజెన్సీల్లో రెండేళ్ల అనుభవం ఉండాలి. లేదా న్యూస్ ఎడిటర్/ అసిస్టెంట్ డైరెక్టర్(న్యూస్) గా పనిచేసి రిటైర్ అయి ఉండాలి.

- **మానిటర్**

ఖాళీలు: 38
అర్హత: గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. పీజీ డిప్లొమా(జర్నలిజం)/డిగ్రీ(జర్నలిజం / మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.becil.com

సిఎస్ఐఆర్ నెట్

కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్(సిఎస్ఐఆర్)- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్(నెట్)కు ప్రకటన విడుదల చేసింది.
విభాగాలు: కెమికల్ సైన్సెస్/ ఎర్త్, అట్మాస్ఫియరిక్/ ఓషన్/ ప్లానెటరీ సైన్సెస్/ లైఫ్ సైన్సెస్/ మేథమెటికల్ సైన్సెస్/ ఫిజికల్ సైన్సెస్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఎమ్మెస్సీ / తత్సమాన పరీక్ష/ ఇంటిగ్రేటెడ్ బిఎస్- ఎంఎస్/ నాలుగేళ్ల బిఇ/ బిటెక్/ బిఫార్మసీ/ ఎంబిబిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: జెఆర్ఎఫ్‌లకు జూలై 1 నాటికి 28 ఏళ్లు మించరాదు. లెక్చరర్‌షిప్‌నకు వయోపరిమితి నిబంధన లేదు.
సిఎస్ఐఆర్ - యుజిసి టెస్ట్ జరిగే తేదీ: డిసెంబరు 17
పరీక్ష కేంద్రాలు: గుంటూరు, హైదరాబాద్
పరీక్ష ఫీజు: రూ.1000(ఒబిసిలకు రూ.500, ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 23 నుంచి
ఫీజు డిపాజిట్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
ఆన్‌లైన్ దరఖాస్తునకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 16
ఆన్‌లైన్ దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 23
వెబ్‌సైట్: www.csirhrdg.res.in

పీజెటిఎస్ఎయు

హైదరాబాద్, రాజేంద్ర నగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ (పీజెటిఎస్ఎయు)- **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 224
విభాగాలు: అగ్రికల్చర్ 186(6 పోస్టులను లైబ్రరీ సైన్స్‌కు కేటాయించారు), అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ 22, హోం సైన్స్ 16
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 29
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?

విద్యుత్

1. విద్యుత్ ప్రవాహం ------
ఎ) సదిశ రాశి   బి) అదిశ రాశి
సి) ఎ, బి   డి) ఎ, బి లు కావు

2. ఓం, వెబ్ ఓంల మధ్య సంబంధం?
ఎ) $1\ \Omega = 10^{10}$ ab Ω   బి) $1\ \Omega = 10^{8}$ ab Ω
సి) $1\ \Omega = 10^{9}$ ab Ω   డి) $1\ \Omega = 10^{7}$ ab Ω

3. మూడు నిరోధాలను శ్రేణిలో కలిపితే ఫలిత నిరోధం R_1, సమాంతరంగా కలిపితే ఫలిత నిరోధం R_2 అయితే R_1 / R_2 విలువ?
ఎ) 3   బి) 9   సి) 1/9   డి) 1/3

4. ఒక ఆదర్శ అమ్మీటర్ నిరోధం?
ఎ) సున్నా బి) అనంతం సి) 1000 Ω డి) 10 Ω

5. ఓం నియమం అనువర్తించకూడనిది?
ఎ) ఎసి వలయం
బి) అధిక ఉష్ణోగ్రత ఉన్న వాహకాలు
సి) వాహకాలు   డి) అర్థ వాహకాలు

6. ఒక నిరోధం పొడవును రెట్టింపు చేస్తే నిరోధం?
ఎ) సగమవుతుంది   బి) రెట్టింపవుతుంది
సి) నాలుగోవంతవుతుంది   డి) మారదు

7. ప్రామాణిక నిరోధాలు తయారుచేయడానికి వాడే పదార్థం?
ఎ) రాగి బి) కాన్‌స్టంటన్ సి) వెండి డి) టంగ్‌స్టన్

8. 1 KWH విలువ =
ఎ) 36×10^{5} J   బి) 36×10^{5} ev
సి) 36×10^{6} J   డి) 36×10^{3} J

9. వివిధ సంయోగాలతో రెండు ఫలిత నిరోధాలు 18 Ω, 4 Ω . అయితే ఆ నిరోధాలు Ω లలో
ఎ) 9, 9   బి) 11, 7   సి) 6, 12   డి) 10, 8

10. ఒక వాహకం ద్వారా 0.5 ఆంపియర్ విద్యుత్ ప్రవహిస్తుంది. అయితే ఒక నిముషంలో దాని ద్వారా ప్రవహించిన ఆవేశం?
ఎ) 3C   బి) 0.3C   సి) 33C   డి) 30C

11. విద్యుత్ ప్రవాహం వల్ల అయస్కాంత ఫలితం కలుగుతుందని కనుగొన్నది?
ఎ) మాక్స్‌వెల్ బి) ఆయిర్‌స్టెడ్ సి) ఫెర్మి డి) ఫ్లెమింగ్

12. ప్రేరిత విద్యుచ్ఛాలక బలం దిశను తెలుసుకోవడానికి ఉపయోగించే నియమం?
ఎ) ఆంపియర్ ఎడమచేతి నిబంధన
బి) మాక్స్‌వెల్ నిబంధన
సి) ఫ్లెమింగ్ ఎడమచేతి నిబంధన
డి) ఫ్లెమింగ్ కుడి చేతి నిబంధన

13. స్వయం ప్రేరణ గుణకానికి, అన్యోన్య ప్రేరణ గుణకానికి ఎస్ఐ ప్రమాణాలు వరసగా?
ఎ) హెన్రీ, ఫారడ్   బి) ఫారడ్, ఫారడ్
సి) హెన్రీ, హెన్రీ   డి) ఫారడ్ హెన్రీ

14. ఒక తీగచుట్ట నుంచి నిలువుగా వదలిన దండయస్కాంతం తీగచుట్టలో నుంచి కిందికి పడుతోంది. దాని త్వరణం?
ఎ) g కంటే ఎక్కువ   బి) g కంటే తక్కువ
సి) g కి సమానం   డి) పైవేవీ కావు

15. పాస్పర్ - బ్రాంజ్ ధర్మం?
ఎ) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం తక్కువ
బి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
సి) యంగ్ గుణకం ఎక్కువ, ధృఢతా గుణకం ఎక్కువ
డి) యంగ్ గుణకం తక్కువ, ధృఢతా గుణకం తక్కువ

16. ఫ్యూజ్ వైర్ ముఖ్య ధర్మాలు
ఎ) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
బి) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం
డి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

17. 'గాస్' కు సమానమైన విలువ?
ఎ) 10^{4} T   బి) 10^{3} T సి) 10^{2} T   డి) 10T

18. రెండు ఎలక్ట్రానిక్ పుంజాలు సమాంతరంగా ఒకే దిశలో ఉన్నాయి. అవి
ఎ) వికర్షించుకొంటాయి   బి) ఆకర్షించుకొంటాయి
సి) వాటి వేగాలు తగ్గుతాయి
డి) ఎటువంటి అన్యోన్య ప్రభావం ఉండదు

19. అయస్కాంత అభివాహంలో మార్పు ఆగిపోయినపుడు ప్రేరిత విద్యుచ్ఛాలక బలం?
ఎ) తగ్గుతుంది   బి) స్థిరం
సి) శూన్యం   డి) పెరుగుతుంది

20. సమాంతరంగా షంట్ నిరోధాన్ని కలిపిన గాల్వనోమీటర్‌ను వలయంలో శ్రేణిలో కలిపితే ఆ అమరిక పేరు?
ఎ) వోల్టుమీటరు   బి) అమ్మీటరు
సి) మల్టిమీటరు   డి) ఓం మీటరు

21. B, H, I ల సంబంధం?
ఎ) $B = u_0 H$
బి) $B = u_0 (H + I)$
సి) $B = u_0 I + H$ డి) $B = uH$




శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

22. కండెన్సర్ పలకల మధ్య నిరోధకాన్ని ఉంచితే స్థితి శక్తి?
ఎ) పెరుగుతుంది   బి) తగ్గుతుంది
సి) మారదు   డి) మారుతుంది.

23. ఒక కండెన్సర్‌లో నిలువ ఉండే శక్తి?
ఎ) QV   బి) QC / 2 సి) QV/2   డి) 1/2 CV/2

24. సబ్బు బుడగను ఆవేశ పరిస్తే?
ఎ) వ్యాకోచిస్తుంది   బి) సంకోచిస్తుంది
సి) పేలిపోతుంది
డి) ఎటువంటి మార్పునకు లోను కాదు

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్



25. ఎలక్ట్రాన్ల శక్తిని పెంచాలి అంటే వాటిని -------
ఎ) బాగా ఎత్తునుంచి కిందికి పడవేయాలి
బి) సీసం దిమ్మె ద్వారా పంపాలి
సి) విద్యుత్ పొటెన్షియల్ ద్వారా ప్రయాణం చేయించాలి
డి) అధికంగా వేడిచేయాలి.

26. ఒక వస్తువు ఆవేశానికి, పొటెన్షియల్‌కు గల నిష్పత్తి?
ఎ) వాహకత్వం   బి) కెపాసిటెన్స్
సి) ప్రేరకత్వం   డి) నిరోధం

27. ఒక సర్పిలాకారపు స్ప్రింగ్ ద్వారా ఏకముఖ విద్యుత్ ప్రవాహాన్ని పంపారు. ఆ స్ప్రింగ్ -----
ఎ) సాగుతుంది   బి) గుండ్రంగా తిరుగుతుంది
సి) సంకోచిస్తుంది   డి) ఏదీకాదు

28. 100 w, 200V బల్బు నిరోధం ------
ఎ) 200 Ω   బి) 100Ω   సి) 150Ω   డి) 400Ω

29. మానవుని నిరోధం సుమారు -------
ఎ) 10^{2} Ω   బి) 10^{4} Ω   సి) 10^{5} Ω   డి) 10^{6} Ω

30. ఒక అర్థ వాహకం ఉష్ణోగ్రతను పెంచినపుడు దాని నిరోధం
ఎ) పెరుగుతుంది   బి) తగ్గుతుంది
సి) మారదు   డి) పైవేవీ కాదు

31. 3Ω నిరోధం గల తీగను మూడు సమాన భాగాలుగా కత్తిరించారు. ఆ తరవాత ఈ మూడు భాగాలను వాటి చివరలు కలిసేటట్లు ముడిపెట్టారు. ఈ అనుసంధాన నిరోధం?
ఎ) 3 Ω   బి) 1/3 Ω   సి) 2/3 Ω   డి) 1Ω

32. శక్మాంతరాన్ని ------తో కొలుస్తారు?
ఎ) అమ్మీటర్   బి) గాల్వనా మీటర్
సి) ఓల్టు మీటర్   డి) కెపాసిటర్

33. మేఘాలలోకి గాలి పటాలను ఎగురవేసి అవి విద్యుదావేశంతో ఉంటాయని నిరూపించిన శాస్త్రవేత్త--------
ఎ) ఆంపియర్   బి) ఆయిర్‌స్టెడ్
సి) ఫ్లెమింగ్   డి) ఫ్రాంక్లిన్

34. రేడియో, టార్చిలైట్, టేపు రికార్డర్లలో ఉపయోగించే ప్రాథమిక ఘటం?
ఎ) వోల్టా ఘటం   బి) అనార్ద్ర ఘటం
సి) లెక్లాంచి ఘటం   డి) బైక్రోమేట్ ఘటం

35. టెలిగ్రాఫ్‌ల్లో ఉపయోగించే కోడ్?
ఎ) పిన్   బి) BCD   సి) మోర్స్   డి) టెలి

36. ఎలక్ట్రిక్ బల్బుల్లో నింపే వాయువు?
ఎ) హైడ్రోజన్   బి) ఆర్గాన్
సి) ఆక్సిజన్   డి) నైట్రోజన్

37. కరెంట్ ప్రయాణించడానికి అది ఏ మార్గాన్ని ఎంచుకొంటుంది?
ఎ) గరిష్ఠ నిరోధం   బి) మధ్యస్థ
సి) కనిష్ఠ నిరోధం   డి) పైవేవీ కాదు

38. షార్ట్ సర్క్యూట్ అయినపుడు వలయంలో కరెంట్?
ఎ) పెరుగుతుంది   బి) స్థిరంగా ఉంటుంది
సి) తగ్గుతుంది   డి) చెప్పలేం

39. విశిష్ట నిరోధానికి ప్రమాణం?
ఎ) ఓం/ మీటర్   బి) మో/ మీటర్
సి) ఓం మీటర్   డి) మీటర్ / మో

40. బల్బులోని ఫిలమెంటును దేనితో తయారు చేస్తారు?
ఎ) నిక్రోం   బి) టంగ్‌స్టన్
సి) మాంగనీస్   డి) క్రోమియం

41. విద్యుత్ప్రవాహం వల్ల ఉష్ణ ఫలిత అనువర్తనం?
ఎ) విద్యుత్ - ఇస్త్రీ పెట్టె   బి) ఇమ్మర్షన్ హీటర్
సి) ఎలక్ట్రిక్ స్టౌ   డి) పైవన్నీ

42. విద్యుత్ పని w, కరెంట్ i, నిరోధం R, కాలం t ల మధ్య సంబంధం?
ఎ) $w = iRt$ బి) $w = i^2 R/t$
సి) $w = i^2 Rt$ డి) $w = i^2 t/R$

43. ఒక విద్యుత్ సాధనం వాటేజ్(P)ను తెలిపే సమీకరణం?
ఎ) $p = vi$ బి) $p = v^2/R$
సి) $p = i^2 R$ డి) పైవన్నీ

44. ఇళ్లలోకి సరఫరా చేసే విద్యుత్ పొటెన్షియల్ భేదం?
ఎ) 220v   బి) 130v   సి) 240v   డి) 180v

45. నిత్య జీవితంలో విద్యుత్ శక్తిని కొలిచేందుకు ఉపయోగించే పెద్ద ప్రమాణం
ఎ) వాట్ - గంట   బి) కిలోవాట్ - గంట
సి) వాట్ - సెకను   డి) జౌల్ / సెకను

46. విద్యుత్ ప్రవాహం వల్ల ఉత్పత్తి అయ్యే ఉష్ణరాశిని కొలిచే సూత్రం?
ఎ) $Q = mst$ బి) $Q = ms/t$
సి) $Q = m/st$ డి) $Q = ms$

47. విద్యుత్ రసాయన తుల్యాంకానికి ప్రమాణాలు?
ఎ) గ్రామ్/ కూలూమ్   బి) గ్రామ్ కూలూమ్
సి) కూలూమ్/ గ్రాం   డి) గ్రామ్ / ఆంపియర్

48. విద్యుద్విశ్లేషణం వల్ల కాపర్ సల్ఫేట్ ద్రావణం గాఢత-----
ఎ) పెరుగుతుంది   బి) మారదు   సి) తగ్గుతుంది
డి) పెరిగి తగ్గుతుంది

49. విద్యుత్ప్రవాహం వల్ల ఏదైనా బిందువు వద్ద ఏర్పడిన అయస్కాంత క్షేత్ర (B) దిశ ఆ బిందువు వద్ద గీసిన ------- దిశలో ఉంటుంది.
ఎ) అభిలంబ రేఖ   బి) సరళరేఖ
సి) స్పర్శ రేఖ   డి) ఏదీకాదు

50. ప్రాంతీయ ట్రాన్స్‌ఫార్మర్లు------
ఎ) స్టెప్ అప్ ట్రాన్స్‌ఫార్మర్
బి) స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
సి) స్టెప్ అప్, స్టెప్ డౌన్ ట్రాన్స్‌ఫార్మర్
డి) ఏదీ కాదు

సమాధానాలు

1) బి	9) సి	17) ఎ	25) సి	34) బి	43) డి
2) సి	10) డి	18) బి	26) బి	35) సి	44) సి
3) బి	11) బి	19) సి	27) సి	36) బి	45) బి
4) ఎ	12) డి	20) బి	28) డి	37) సి	46) ఎ
5) డి	13) సి	21) బి	29) సి	38) ఎ	47) ఎ
6) బి	14) బి	22) బి	30) బి	39) సి	48) బి
7) బి	15) ఎ	23) ఎ	31) బి	40) బి	49) సి
8) ఎ	16) బి	24) ఎ	32) సి	41) డి	50) బి
			33) డి	42) సి	

ఉద్యోగాలు

డిఎంఇ

ఆంధ్రప్రదేశ్‌లోని డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) - **అసిస్టెంట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 198
విభాగాలు: అనాటమీ/ ఫిజియాలజీ/ ఫార్మకాలజీ/ మైక్రోబయాలజీ/ ఎమర్జెన్సీ మెడిసిన్/ ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్
అర్హత: (ఎమ్మెస్/ ఎండి)(అనాటమి)/ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (మెడికల్ అనాటమీ) + పిహెచ్‌డి(మెడికల్ అనాటమీ)/ (ఎమ్మెస్సీ + డిఎస్సీ)(మెడికల్ అనాటమీ)/ ఎండి(ఫిజియాలజీ)/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ (ఫిజియాలజీ)/ (ఎమ్మెస్సీ+ పిహెచ్‌డి)(మెడికల్ ఫిజియాలజీ)/ ఎండి(బయోటెక్నాలజీ/ మైక్రో బయాలజీ/ ఎంబిబిఎస్ + ఎమ్మెస్సీ(బ్యాక్టీరియాలజీ/ మెడికల్ బ్యాక్టీరియాలజీ) + పిహెచ్‌డి(మెడికల్ బ్యాక్టీరియాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: జూలై 1 నాటికి 40 ఏళ్లు మించరాదు
ఎంపిక: అకడమిక్ మెరిట్ లిస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా కానీ పర్సనల్‌గా గానీ కింది చిరునామాకు పంపుకోవాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Director of Medical Education, AP, Vijayawada
వెబ్‌సైట్: www.dme.ap.nic.in

అడ్మిషన్స్

టాటా మెమోరియల్ హాస్పిటల్

టాటా మెమోరియల్ హాస్పిటల్ - కేన్సర్ పేషెంట్లకు క్లినికల్ కేర్ & సైకో సోషల్ కేర్ అందించేందుకు ఉద్దేశించిన **'పేషెంట్ నేవిగేటర్ సర్టిఫికెట్ కోర్స్'**కు దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు కాల వ్యవధి: ఆరునెలలు
కోర్సు ఫీజు: రూ.18,000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: https://tmc.gov.in

యూనివర్సిటీ ఆఫ్ లక్నో

యూనివర్సిటీ ఆఫ్ లక్నో - **ఎంబిఏ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది
కోర్సు విభాగాలు: ఫైనాన్స్ & కంట్రోల్/ హెచ్‌ఆర్& ఐఆర్/ ఇంటర్నేషనల్ బిజినెస్/ మార్కెటింగ్
అర్హత: 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణ.
ఎంపిక: క్యాట్ 2017 స్కోరు ద్వారా
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా క్యాట్ 2017కు దరఖాస్తు చేసుకొని ఆ తరవాత లక్నో యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవాలి.
క్యాట్ రిజిస్ట్రేషన్: సెప్టెంబరు 20 వరకు
క్యాట్ 2017 ఎగ్జామ్: నవంబరు 26
యూనివర్సిటీకి దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ: 2018 జనవరి 31
వెబ్‌సైట్: www.lkouniv.ac.in

ఐఐటిబి - మోనాష్

ముంబైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటిబి), ఆస్ట్రేలియా మెల్‌బోర్న్‌లోని మోనాష్ యూనివర్సిటీ ఉమ్మడిగా నిర్వహిస్తున్న 'ఐఐటిబి - మోనాష్ రీసెర్చ్ అకాడమీ - **పిహెచ్‌డి ప్రోగ్రామ్‌**నకు దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: సైన్స్/ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్/ ఐటి/ ఇంజనీరింగ్/ హ్యూమానిటీస్/ సోషల్ సైన్సెస్/ డిజైన్ / మేథమెటిక్స్
అర్హత: ఫస్టు క్లాస్ మార్కులతో పీజీ/ బిఎస్సీ/ బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. గేట్/ జిఆర్ఇ/ సిఎస్ఐఆర్- నెట్ / జామ్ ఎగ్జామ్స్‌లో అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.iitbmonash.org



జడ్పీకి నిధుల్లేవ్ !

● మండలాలకు గ్రాంట్లు లేవు ● నిలిచిపోయిన బీఆర్‌జీ నిధులు

(నిజామాబాద్-ఆంధ్రజ్యోతి) : జడ్పీ పాలకవర్గం ఏర్పడి మూడేళ్లు గడిచిపోయింది. నిధులు లేవు. బడ్జెట్ లేదు. వచ్చే ఆదాయం లేదు. కేంద్రం నిధులు నిలిచి పోయాయి. జడ్పీకి ఎన్నికైన ప్రజాప్రతినిధులు మండల స్థాయిలో పనులు చేసే పరిస్థితి లేదు. రూపాయి ఖర్చు పెట్టేందుకు డబ్బులు లేవు. చివరకు ఎమ్మెల్యేలు, ఎంపీల చుట్టూ తిరిగి నిధులు మంజూరు చేయించుకునే పరిస్థితి జడ్పీటీసీలకు ఏర్పడింది. నిధులు లేక, వచ్చే పన్నులు రాక జడ్పీ చైర్మన్ సైతం జిల్లాలో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. పోయిన చోటల్లా అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరడంతో ఆయన ఏం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. చివరకు జడ్పీకి సాధారణంగా వచ్చే స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ నిధులను కూడా ఇవ్వడం లేదు. ప్రభుత్వ ఖాతాలో జమవుతున్నా, జడ్పీకి మాత్రం కేటాయింపులు చేయడం లేదు. నిజామాబాద్ పూర్వ జిల్లాల పరిధిలో ఎన్నికలు జరిగాయి. జిల్లా విభజనకు ముందున్న 36 మండలాలకు జడ్పీటీసీలను ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా బీఆర్‌జీఎఫ్ నిధులను నిలిపివేసింది. నేరుగా గ్రామ పంచాయతీలకే కేంద్రం నిధులను అందిస్తుంది. జడ్పీ, మండలాలకు ఎలాంటి నిధులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం కూడా జడ్పీలకు ఎలాంటి నిధులను కేటాయించడం లేదు. సాధారణ ఖర్చులకు కూడా జడ్పీలో వెతుక్కునే పరిస్థితి ఏర్పడింది. ఈ మూడేళ్లలో 13, 14 ఆర్థిక సంఘం నిధుల్లో కూడా జడ్పీకి కేటాయించలేదు. నిధులు మంజూరు చేయలేదు. మూడేళ్ల జడ్పీ పదవులను పూర్తిచేసిన జడ్పీటీసీలు కూడా ప్రస్తుతం నిరాశలో ఉన్నారు. గతంలో జడ్పీటీసీగా ఎన్నికైనవారు ప్రతీ సంవత్సరం జడ్పీకి వచ్చే బీఆర్‌జీఎఫ్, ఆర్థిక సంఘం నిధులు, సీనరేజ్ నిధులతో సంవత్సరానికి కనీసం ఆయా మండలాల్లో 50లక్షలకు పైగా పనులు చేసేవారు. వీటితో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇచ్చే ఫండ్‌ల ద్వారా మరిన్ని పనులు చేసేవారు. ఇప్పుడు జిల్లాలో ఆ పరిస్థితి లేదు. జిల్లా విభజన చేసిన నిధులను మాత్రం జడ్పీకి ఇప్పటివరకు కేటాయించలేదు. నిధులు కూడా రాలేదు. ఎన్నోసార్లు జడ్పీటీసీలు, ఎంపీపీలు జడ్పీ సమావేశంలోనే తీర్మానాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. కేంద్రానికి కూడా మంత్రి కేటీఆర్ ద్వారా విన్నవించారు. కానీ మార్పు రాలేదు. జడ్పీకి నిధుల కేటాయింపు జరగలేదు. కనీసం రాష్ట్ర ప్రభుత్వం కూడా జడ్పీల కోసం నిధులను కేటాయించడం లేదు. నిధులు రాకపోవడంతో పలు సమావేశాల్లో జడ్పీటీసీలు, ఎంపీపీలు తమ నిరసనలు తెలియజేస్తున్నారు. జడ్పీకి వచ్చే సాధారణ సీనరేజ్ నిధులను ఇచ్చినా కొంతమేర ఆయా మండలాల్లో పనులు జరిగా అవకాశం ఉంటుంది. నిజామాబాద్ జడ్పీకి సీనరేజ్ కింద గతంలో ప్రతి సంవత్సరం 5 నుంచి 7 కోట్ల వరకు వచ్చేది. వీటితోపాటు స్టాంప్ డ్యూటీ కింద ప్రతి మూడు నెలలకొకసారి 15 లక్షల నుంచి 20 లక్షల వరకు నిధులు వచ్చేవి. సంవత్సరానికి 80లక్షల వరకు స్టాంప్ డ్యూటీ నిధులు జడ్పీ ఖాతాలో జమయ్యేది. వీటితోపాటు వివిధ ఆర్థిక సంఘాల నిధుల కింద సుమారు 5 నుంచి 10 కోట్ల రూపాయల వరకు వచ్చేది. ఇవేకాకుండా బీఆర్‌జీఎఫ్ కింద 20 నుంచి 30 కోట్ల వరకు వివిధ అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చేవి. ఇవన్నీ ఒకేసారి ఆగిపోవడంతో జడ్పీ పరిధిలో ఏ పనులూ చేయలేని పరిస్థితుల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఇదే పరిస్థితి రాష్ట్రంలోని అన్ని జడ్పీల పరిధిలో ఉంది. చివరకు స్టాంప్ డ్యూటీ, సీనరేజ్ నిధులతోపాటు ప్రభుత్వం కొన్ని నిధులను జడ్పీకి విడుదల చేస్తే మండల పరిధిలో ఎంతో కొంత పనిచేసే అవకాశం ఉంటుందని ఆయా జడ్పీటీసీలు తమ అభిప్రాయాలను వ్యక్తం చే శారు. మొత్తం నిధులు ఆగిపోవడంతో జడ్పీ వ్యవస్థనే నిర్వీర్యమైపోతుందని వారు ఆందోళన చెందుతున్నారు. ప్రజల ఓట్లు, వారి నమ్మకంతో ఎన్నికైన తమకు ఏం చేయలేని పరిస్థితి ఎదురైందని వారు వాపోయారు. జిల్లా పరిషత్ వ్యవస్థ నిర్వీర్యమైతే గ్రామస్థాయిలో పనిచేసే అవకాశం లేకుండా పోతుందని పలువురు జడ్పీటీసీలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేయాలంటే జడ్పీకి, మండల పరిషత్‌లకు నిధులు కేటాయించాలని వారు కోరుతున్నారు. గత మూడేళ్లుగా ఎలాంటి నిధులు జడ్పీకి రాలేదని జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు తెలిపారు. గ్రామాల్లో పనుల కోసం ఎలాంటి మంజూరు ఇవ్వలేకపోతున్నామని ఆయన తెలిపారు. చివరకు గ్రామాలు తిరగలేకపోతున్నామని ఆయన అన్నారు. జడ్పీకి వచ్చే నిధులు యథాతదంగా వస్తే అందరూ పనిచేసే అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి కూడా తీసుకువెళ్లామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల కారణంగానే సమస్యలు ఏర్పడుతున్నాయని ఆయన తెలిపారు.

ఉప రాష్ట్రపతిని కలిసిన మంత్రి పోచారం, ఎంపీ బీబీ పాటిల్





ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ బీబీ పాటిల్ సోమవారం హైదరాబాద్‌లో కలిశారు. రాష్ట్ర ప్రభుత్వ పౌర సన్మాన కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన ఉప రాష్ట్రపతిని వీరు కలిసి రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు విమానాశ్రయంలో మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి వెంకయ్యనాయుడుకు స్వాగతం పలికారు. - ఇందూరు

ప్రపంచ స్విమ్మింగ్ క్రీడాకారుడికి సీపీ అభినందన



నవాతే శ్రీనివాస్‌ను అభినందిస్తున్న సీపీ కార్తికేయ

ఖిల్లా: లాస్‌ఏంజిల్స్‌లో ఈ నెల 7 నుంచి 16వ తేదీ వరకు జరిగిన ప్రపంచ పోలీస్ క్రీడలు-2017లో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ నుంచి స్విమ్మింగ్ 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్ విభాగంలో ప్రాతినిధ్యం వహించిన నవాతే శ్రీనివాస్ (5వ టౌన్, పీసీ నెంబర్ 1917) పోలీస్ కమిషనర్ కార్తికేయ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ప్రదానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నవాతే శ్రీనివాస్ 2015లో కూడా మాస్కోలో జరిగిన క్రీడల్లో పాల్గొన్నారన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాల క్రీడల్లో పాల్గొనడం ఎంతో అభినందనీయమన్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో జరిగే క్రీడల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి అనేక పతకాలు సాధించేందుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఏసీపీ ఎన్.శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.వెంకన్న, టౌన్ ఇన్‌స్పెక్టర్ సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో మహన్యాసపూర్వక అభిషేకాలు

● శ్రావణ సోమవారంతో రద్దీగా మారిన శివాలయాలు ● ఆలయాల్లో శివలింగానికి ప్రత్యేక అర్చనలు



నీలకంఠేశ్వరాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సహస్ర లింగార్చన నిర్వహిస్తున్న దృశ్యం

నిజామాబాద్ కల్చరల్: ఓం నమః శివాయా అంటూ భక్తులు బోలాశంకరునికి శ్రావణ మాస చివరి రోజు పూజలు చేసి తరించారు. జిల్లావ్యాప్తంగా శ్రావణ మాస చివరి సోమవారం భక్తుల పూజలతో శివాలయాలు రద్దీగా మారాయి. ఉమ్మడి జిల్లాల్లో ప్రముఖ శైవ క్షేత్రాలుగా విరాజిల్లుతున్న సిద్ధిరామేశ్వరాలయం, బోధన్ ఏకచక్రేశ్వరాలయం, ఇందూరు కంఠాభరణమైన నీలకంఠేశ్వరాలయం, పల్లిగుట్ట కేదారేశ్వరేశ్వరాలయం, అంక్సాపూర్ పాదరస, ఆర్మూర్ నవనాత సిద్ధులగుట్ట, శంభులింగేశ్వర ఆలయాల్లో భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ప్రధాన దేవాలయాలతోపాటు మండలాలు, గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు శివలింగానికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు జరిపారు. వేదపండితుల రుద్రనమక చమక మంత్రోచ్ఛరణల మధ్య శివలింగానికి శ్రావణ మాస చివరి సోమవారం అభిషేకాలు నిర్వహించారు. శంభోశంకర హరహర మహాదేవ, మాపై మీ దయచూపు తండ్రీ అంటూ వేడుకుంటూ పాలు, పెరుగు, తేనె, చెరకు రసం, నెయ్యిలతో భక్తులు అభిషేకాలు, బిల్వార్చనలు జరిపారు. పలు ఆలయాల్లో ధనుపాశుపతాభిషేకాలు, పాశుపతాభిషేకాలు, సహస్రలింగార్చనాలు, బిల్వార్చన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలతోపాటు ఆయా ఆలయాల్లో పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. శివునికి ఇష్టపూర్వకమైన పూజలతో రాత్రి వరకు శైవాలయాలు భక్తులతో సందడిగా మారాయి.

ఆంధ్రజ్యోతి
నిజామాబాద్ అర్బన్
5
నిజామాబాద్ । మంగళవారం 22 ఆగస్టు 2017
నిజామాబాద్ దక్షిణం । నిజామాబాద్ ఉత్తరం

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ ఏర్పాట్ల పరిశీలన

నిజామాబాద్ అర్బన్: మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమ ఏర్పాట్లను సోమవారం ఇంచార్జీ కలెక్టర్ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనే రైతుల సూచనలు, డిమాండ్‌లను వీడియో, ఆడియో రికార్డింగ్, స్టెనోగ్రాఫర్‌చే నమోదు చేయాలన్నారు. ప్రజలు అడిగిన సందేహాలకు నీటి పారుదలశాఖ అధికారులు జవాబు చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రాజెక్టు సంబంధిత వివరాలకు హాజరయ్యే రైతులకు, ప్రజాప్రతినిధులకు అంద జేయాలని ఇరిగేషన్ ఎస్‌ఈ ఆత్మరావ్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో వినోద్‌కుమార్, తహసీల్దార్ సుదర్శన్, ఇతర అధికారులు ఉన్నారు.

ప్రజావాణికి వినతుల వెల్లువ


వినతులు స్వీకరిస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్

- ధర్నాలతో దద్దరిల్లిన కలెక్టరేట్
- వినతులు స్వీకరించిన ఇన్‌చార్జి కలెక్టర్

నిజామాబాద్ అర్బన్: జిల్లా కలెక్టరేట్ ప్రతీ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం వినతులు వెల్లువల వచ్చాయి. ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 41 వినతులు వచ్చాయి. ప్రజావాణిలో నమోదయ్యే సమస్యల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలని ఇన్‌చార్జి కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

హనుమాన్ ఆలయానికి రక్షణ కల్పించాలని వినతి

నగరంలోని బోధన్ రోడ్డులోగల హనుమాన్ ఆలయానికి వినాయక చవితి, బక్రీద్ పండుగల నేపథ్యంలో రక్షణ కల్పించాలని శ్రీహనుమాన్ ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు ఇందల్వాయి కిషన్ ఆధ్వర్యంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు.

పట్టాలు ఇవ్వాలని..

సిరికొండ మండలం హుస్సేన్‌నగర్ గ్రామ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 836లో దళితులు, వెనుకబడిన వర్గాలు, మైనార్టీలకు చెందిన 70 మంది గత 15 ఏళ్లుగా సుమారు 130 నుంచి 150 ఎకరాలు సాగు చేసుకుంటున్నామని కానీ సైదర్ జంగ్ అనే వ్యక్తి మమ్మల్ని బెదిరిస్తూ భూమిని లాక్కోవాలని చూస్తున్నారని తమ ఆధీనంలో ఉన్న భూమికి పట్టాలు ఇప్పించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో పిట్ల రమ, గంగనర్సయ్య, రమేష్, లలిత, షేక్ అన్వర్, తదితరులు ఉన్నారు.

'సింగూరు నీటిని విడుదల చేయాలి'

సింగూరు నుంచి 10 టీఎంసీల నీటిని నిజాంసాగర్‌లోకి తక్షణమే విడుదల చేయాలని సింగూరు ఇందూరు హక్కు అని అఖిల భారత రైతు కూలీ సంఘం నాయ కులు ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. సింగూరు నీటిని విడుదల చేస్తామని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి నెల రోజుల క్రితం చెప్పారని కానీ ఇప్పటికి విడుదల చేయడం లేదన్నారు. సింగూరులో 18 టీఎంసీల నీరు ఉందని, నిజాంసాగర్‌లో కేవలం 1.75 టీఎంసీ ఉందని దాని కింద వేసిన వరినాట్లు ఎండిపోతున్నాయని కావున ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని సింగూరు నీటిని విడుదల చేయాలన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో నాయకులు ప్రభాకర్, గంగాధర్, రామకృష్ణ, సురేష్, పాపయ్య, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) ధర్నా

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. రైతుల రుణాలు మాఫీతో పాటు బీ ఎస్పీని ప్రకటించాలని, రైతులకు ఎంఎస్‌పీ ధరకే తమ ఉత్పత్తులు అమ్ముకునేలా చట్టాన్ని తేవడంలో బీజేపీ విఫలమైందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి గంగాధరప్ప, నాయకులు పెద్దివెంకట్రాములు, రమేష్‌బాబు, గోవర్దన్, నూర్జహాన్ తదితరులు అన్నారు.

క్రిస్టియన్ శ్మశాన వాటిక స్థలాన్ని రద్దు చేయాలి

మాక్లూర్ మండలం దాస్‌నగర్ గ్రామంలో హిందువుల శ్మశాన వాటిక పక్కనే క్రిస్టియన్ వారికి అలాట్‌మెంట్ చేశారని కావున దానిని రద్దు చేయాలని గ్రామస్తులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సీఎస్ఐ చర్చి వారు తప్పుడు నివేదికలతో స్థలం పొందారని కావున విచారణ జరిపి రద్దు చేయాలన్నారు.

రోడ్లు, మురుగు కాలువలు బాగు చేయాలి

నిజామాబాద్ నగరంలోని మురికి కాలువలు, రోడ్లు బాగు చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌తో పాటు రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని వాటిని బాగు చేయాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో గోదావరి, సంధ్య, సుధాకర్, కల్పన, తదితరులు ఉన్నారు.

ప్రొటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం పైలాన్ శిలాఫలకంపై స్థానిక ఎంపీటీసీ పేరును విస్మరించిన అధికారులపై చర్యలు తీసుకోవా లని ముప్కాల్-1 ఎంపీటీసీ పెంటు గంగాధర్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పైలాన్ శిలా ఫలకంపై స్థానిక ఎంపీటీసీ-1 పేరు చేర్చకుండా తనను అవమానపరిచిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బోధన్‌లోని గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

బోధన్ పట్టణంలో అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తోక పేర్లతో పాటు ఎలాంటి అనుమతులు లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల విజేతలకు బహుమతుల ప్రదానం

నిజామాబాద్ కల్చరల్ : హిందూ ధర్మప్రచార పరిషత్ నిర్వహించిన సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల విజేతలకు బహుమతి ప్రదానం చేసింది. సోమవారం జిల్లా కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కల్యాణ మండపంలో నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సన్మానించింది. ధార్మిక విజ్ఞాన పరీక్షలు 6,7 విద్యార్థులకు ధర్మ పరిచయం, 8,9,10 విద్యార్థులకు ధర్మ ప్రవేశిక పరీక్షలను నిలిచింది. ధర్మ పరిచయంలో మోర్తాడ్ మం డల్ తడపాకల్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎల్.రజిత జిల్లా స్థాయిలో మొద టి బహుమతిని, తిమ్మాపూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన రిష్వంత్ ద్వితీయ బహుమతిని తడపాకల్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన ఎం.జాహ్నవి తృతీయ బహుమతిని పొందారు. ధర్మ ప్రవేశికలోలో మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన బి.శ్రీదివ్య ప్రథమ బహుమతి, కామారెడ్డి జిల్లా బాన్సువాడ జిల్లా ప్రజా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన కె.సవిత ద్వితీయ స్థానాన్ని, డిచ్‌పల్లి మండల ఇందల్‌వాయి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలకు చెందిన జి.రవళి తృతీయ స్థానాన్ని సాధించారు. సనాతన ధార్మిక విజ్ఞాన పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రథమ స్థానంలో వారికి వెయ్యి రూపాయలు, ప్రశంసపత్రం, ద్వితీయ స్థానంలో విద్యార్థికి రూ.750 ప్రశంసపత్రం, తృతీయ స్థానం నిలిచిన విద్యార్థికి రూ.500లు ప్రశంసపత్రంను హిందు ధర్మప్రచార పరిషత్ కార్యక్రమ నిర్వహణ అధికారి వేదాంతం సీతరామచంద్రమూర్తి, మేనేజర్ రఘు, ఎలక్ట్రీక్ ఇంజనీర్ దేశయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సనాతన సంప్రదాయలను తెలియజేయడంలో భాగంగా ఇప్పటివరకు 34 ధార్మిక విజ్ఞాన పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వెంకటేశ్వరస్వామి వైభవాన్ని తెలియజేయడంలో భాగంగా పరిక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ విజ్ఞానపరీక్షల్లో జిల్లా స్థాయిలో 3100 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో జిల్లా స్థాయికి ముగ్గరిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభశాస్త్రీ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు

- శివనామస్మరణతో మార్మోగిన నగరం


భీమరాయ గుడిలో పూజలు చేస్తున్న భక్తులు

నిజామాబాద్ కల్చరల్: నగర వ్యాప్తంగా శివనామస్మరణతో భక్తులు పులకించారు. శ్రావణమాసం చివరి సోమవారం కావడం అదేరోజు పొలాల అమావాస్య రావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు శివాలయాలయాలకు తరలివచ్చారు. స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించడానికి క్యూలైన్‌లో గంటల తరబడి భక్తులు వేచి ఉన్నారు. ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చనలు చేశారు. తెల్లవారు జామున 4 గంటలకు ప్రారంభమైన అభిషేకాలు రాత్రి వరకు కొనసాగాయి.

భీమరాయ ఆంజనేయ స్వామి దేవాలయంలో..

గాయత్రీనగర్‌లోని భీమరాయ ఆంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితులు హరీష్ జోషీ, యోగేశ్వర్ జోషీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత మద్దుల నందన్‌రెడ్డి, నాగరాజు, ప్రశాంత్, లింగాల రవి, ప్రముఖ వ్యాపారి మార్గం తిరుపతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నీలకంఠేశ్వర ఆలయంలో..

నీలకంఠేశ్వర ఆలయంలో రుద్ర నమకం, చెమకంతో నీలకంఠశ్వరుడికి అభిషేకం నిర్వహించారు. అధికారులు, రాజకీయ నాయకులు కూడా శివుడికి అభిషేకాలు చేయించారు. అర్చకులు సుహాస్‌శాఖాయిలు, మక్రంద్ శాఖాయి నీలకంఠునికి వందకు పైగా అభిషేకాలను నిర్వహించారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం పల్లకీ సేవ జరిగింది. కార్యనిర్వహణ అధికారి మహేందర్ పాల్గొన్నారు.

శంభుని దేవాలయంలో..

పంచామృత అభిషేకం, బిల్వాపత్రాలతో అర్చనలు, హారతి, మంత్ర పుష్పం కార్యక్రమాలను అర్చ కులు దేవా శర్మ నిర్వహించారు. వినాయక్‌నగర్‌లోని శ్రీనగర్ కాలనీ బాలహనుమాన్ మందిరంలో అర్చకులు నారాయణ త్రిపాఠి సహస్త్ర లింగార్చన నిర్వహించారు. వేద పండితులు రాజు, గోవింద్, శంకర్, రాజారాం, ఎర్రన్న, మధుక్రిష్ణ, రాజేశ్వర్, సతీష్, దేవానంద, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయంలో..

శ్రద్దానంద్ గంజ్‌లోని ఉమామహేశ్వర ఆలయంలో ఉమా మహేశ్వరుడికి అర్చకులు క్రిష్ణ ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.

గుంతలు పూడ్చారు..

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్


రోడ్డుపై గుంతలను పూడ్చుతున్న దృశ్యం

నిజామాబాద్ అర్బన్: నగరంలో గుంతలకు మేమే రక్ష అనే కథనానికి కార్పొరేషన్ అధికారులు స్పందించారు. సోమవారం ఆంధ్రజ్యోతి పేపర్‌లో సుభాష్ నగర్‌లోని రోడ్లపై గుంతలకు రక్షణగా బెంచి, కూలర్ పెట్టిన వార్తకు అధికారులు స్పందించి గుంతలను మట్టితో పూడ్చారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కొరకు తవ్విన రోడ్లు గుంతలమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మట్టితో మరమ్మతుల వల్ల మళ్లీ గుంతలు పడే అవకాశం ఉందని కావున రోడ్లు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జెండా జాతరకు నేడు అంకురార్పణం

నిజామాబాద్‌కల్చరల్ : జిల్లాలోనే అతిపెద్ద జాతరగా పేరు పొందిన జెండా బాలాజీ జాతర ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభము కానున్నాయి. మంగళవారం నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలు వచ్చే నెల 6 వరకు కొనసాగుతాయి. ఇందూరు జిల్లా సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా జెండా బాలాజీ ఉత్సవాలు జరుగుతాయి. వంశపారంపర్య అర్చకులు అజయ్ సంగ్వాయి ఇంటి వద్ద ఉదయం జెండాకు పూజలు నిర్వహిస్తారు. అనంతరం నగరంలోని పెద్దబజార్, గాజుల్‌పేట్, శివాజీనగర్, కసాబ్‌గల్లి మీదగా జెండాగల్లిలోని జెండా బాలాజీ మందిరం వరకు ఊరేగింపు కొనసాగి జెండాబాలాజీ మందిరంకు అర్ధరాత్రి దాటిన తర్వాత చేరుతుంది.

బ్యాంకు ఉద్యోగుల ఆందోళన


బ్యాంకు ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

పెద్దబజార్: సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఈ నెల 22న దేశ వ్యాప్తంగా బ్యాంకులను బంద్ చేస్తున్నట్లు యునైటెడ్ ఫోరం బ్యాంకు యూనియన్ నాయకులు ఎంవీ రమేష్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఎస్‌బీఐ ఎదుట యునైటెడ్ బ్యాంకు ఫోరం ఆధ్వర్యంలో భోజన విరామం సమయంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులను అనుకూలంగా వ్యవహరిస్తూ బ్యాంకు చార్జీలు వేసి వినియోగదారులను మోసం చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి అరుణ్‌జెట్లీ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని అందుకని ఈ నెల 22న దేశవ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు తెలిపారు.

'జానపద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి'

నిజామాబాద్ అర్బన్: ఈ నెల 22న ప్రపంచ జానపద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఇన్‌చార్జి కలెక్టర్ రవీందర్‌రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లాకేంద్రంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో మంగళవారం రాత్రి 6 గంటల నుంచి 10గంటల వరకు జానపద జాతర నిర్వహిస్తున్నామన్నారు. వర్షంలేని పక్షంలో కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి ఆడిటోరియం వరకు ర్యాలీ నిర్వహించాలని ఆసక్తిగల కళాకారులు, కళాపోషకులు, అధికారులు హాజరుకావాలన్నారు.

పసుపు పంట ఎదుగుదలపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు

జక్రాన్‌పల్లి: పసుపు, మొక్కజొన్న పంట ఎదుగుదలపై సోమవారం రైతులకు అధికారులు అవగాహన కలిగించారు. పసుపు పంట ఎకరాకు 25కిలోల నత్రజని, 25కిలోల పోటాష్ ఎరువులను వేసినట్లైతే ఎదుగుదల ఎదుగుతుందని తెలిపారు. అలాగే మొక్కజొన్న గింజ బరువు, రంగు బాగు అవుతుందని సూచించారు. పసుపు పంటలో దుంపకుళ్ళ రోగ నివారణకు ఒక క్వింటాలు మాగిన పశువుల పేడలో రెండు కిలోల ట్రైకోధర్మ కలిపి వారం రోజుల తర్వాత తడి నెలపైన వేసుకున్నట్లైతే పసుపులో అడుగు రోగాన్ని నివారించవచ్చని వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కలిగించారు.

మంచిప్ప జలాశయ నిర్మాణానికి సర్వం సిద్ధం

- బోరుమంటున్న గిరిజనులు
- నేడు ముంపు బాధితులతో సమావేశం

మోపాల్: మండలంలోని మంచిప్పలో 3.5 జలాశయాన్ని నిర్మించేందు కు అధికారులు ప్రణాళికలు సర్వం సిద్ధం చేశారు. మంచిప్పలో జలాశయం నిర్మాణంతో అమ్రాబాద్ గ్రామ పంచాయతి పరిధిలోని అమ్రాబాద్, కోక్యతండా, వెంకటాపురంనాయక్‌తండా, కాల్పోల్ గ్రామ పంచాయతి పరిధిలోని భైరాపూర్, భైరాపూర్ తండా, మోతిరాంనాయక్‌తండా లలో సుమారు 709 నివాసపు ఇండ్లు ఉండగా ఇందులో 295 ఇళ్లకు అయా గ్రామ పంచాయతి అను మతులు లేవని అధికారులు పేర్కొన్నారు. అనుమతులులేని ఇళ్లకు వెంటనే గ్రామ పంచాయతీలలో అనుమతులు తీసుకుంటే నష్టపరిహారం వస్తుందని రెవెన్యూ అధికారులు గిరిజనులకు సూచించారు. ఈ ప్రాంతంలో సుమారుగా 12వందల ఎకరాల భూమి సాగులో ఉంది. మరో 800


కొండెర చెరువు ఇదే..

ఎకరాల ఫారెస్టు భూమిని తీసుకుని జలాశయాన్ని నిర్మాణం చేపడుతున్నట్లు అధికారులు పేర్కోన్నారు. సంవత్సరాల తరబడి ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన తమను అధికారులు ఖాళీ చేయమనడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. సర్వం కోల్పోతున్నామని అన్నివిధాలుగా ఆదుకుంటేనే తాము ఇక్కడి నుంచి ఖాళా చేస్తామని గిరిజనులు పేర్కొన్నారు. మంగళవారం అధికారులు ఏర్పాటు చేసే సమావేశానికి గిరిజనులందరు వస్తున్నామన్నారు.

నేడు ముంపు బాధితుల సమావేశం

- తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి

మంచిప్పలో 3.5 జలాశయం నిర్మిండంతో ముం పు గురవుతున్న బాధితులతో మంగళవారం నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఉన్నతాధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తహశీల్దార్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి బాధితులందరూ హాజరుకావాలని కోరారు.

మా బతుకులు ఎలా..



ఎన్నో ఏళ్ల నుంచి తండాల్లో జీవనం వెళ్ళదీస్తున్నామని తమను అధి కారులు జలాశయం పేరుతో ఖాళీ చేయించడం ఆశ్చర్యంగా ఉంది. తండాల్లో ఎంతో అభి వృద్ధి జరిగింది. తమకు ఇక్కడ ఉన్న ప్రశాంతత ఎక్కడ దోరకదు. ప్రస్తుతం మరోకసారి పునరాలోచన చేయాలి.

- రతన్‌సింగ్ నాయక్, అమ్రాద్

ఆవులు, మేకలు ఏమి కావాలి..



ఇంతకాలం అటవీ ప్రాంతాల్లో బ్రతికిన మేము ఆవులు, మేకల పరిస్థితి ఏమి కావాలి, తాము గుట్ట, చెట్ల పొంటి ఉంటేనే బ్రతుకగల్గుతాం, వేరే ప్రాంతానికి పోతే బ్రతకడం కష్టమవుతుంది.

- హీరాబాయి, అమ్రాద్

హోటల్ నడిపిస్తూ బతికాను..



ఇంతకాలం హోటల్ నిడిపిస్తూ కుటుంబాన్ని వెళ్ళదిశాను ఇప్పుడు తాండాపోతే బతకడం కష్టమవుతుంది. తమకు ఉన్న రెండు ఎకరాల సాగుభూమి కూడా పోతుంది. ముంపు బాధితులందరికి ప్రభుత్వం ఇంటికో ఉద్యోగాన్ని ఇవ్వాలి.

- దేవ, కోన్యనాయక్ తండా

మా తండానే మాకు మంచిది..



తండాలో అందరం కలిసిమెళసి ఉన్నాం. ఇప్పుడు ఇక్కడి జలాశయం నిర్మిస్తే మేము అందరం చెట్టుకో పుట్టకో వారం అవుతాం. తండాల్లో పుట్టి ఇళ్లను నిర్మించుకున్నాం. ఇప్పుడు తండాను విడిచిపోతుంటే బాధగా ఉంది. ప్రభుత్వం న్యాయబద్దంగా నష్టపరిహారం ఇవ్వాలి.

- అనూష, కోక్యనాయక్ తండా

రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై అధికారుల విచారణ

మోపాల్: మండలంలోని భైరాపూర్ గ్రామ రేషన్ డీలర్ సోమ్‌నాథ్ బియ్యా న్ని అక్రమ తరలింపుపై సోమవారం టాస్క్‌ఫోర్స్ ఉన్నతాధికారులు గ్రామానికి వెళ్లి విచారించారు. గ్రామంలో ఎవరికి బియ్యం పోయకుండా డీలర్ 52 క్వింటాళ్ల 63 కిలోల బియ్యాన్ని అక్రమంగా తరలించాడని


విచారిస్తున్న అధికారులు

గుర్తు తెలియని వ్యక్తులు తెలంగాణ టాస్క్‌ఫోర్స్ యూఎస్‌డికి ఫిర్యాదు చేయడంతో గ్రామానికి వచ్చి విచారించారు. రేషన్ డీలర్ తమకు బియ్యం పోశాడని మీకు తప్పుడు సమాచారం ఇచ్చారని భైరాపూర్ గ్రామస్థులు అధికారులకు వివరించారు. గ్రామంలో జరుగుతున్న ఆలయాన్ని గ్రామభివృద్ధి కమిటీ వా రు నిర్మించే ఆలయంకు డబ్బులు త క్కువ పడడంతో గ్రామస్తుల సూ,నల మేరకు రేషన్ బియ్యాన్ని మొత్తం అమ్మివేసి డబ్బులను గు డికి ఇచ్చినట్లు విశ్వనీయంగా తేల్చారు. వచ్చిన ఫిర్యాదుపై అధికారులు గ్రామంలో విచారించారు. యూఎస్‌డీ వెంట రఘునాథ్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, విజయలక్ష్మి, మోపాల్ నారాయణ ఉన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్

సిరికొండ: సిరికొండ హైస్కూల్లో సోమవారం సర్పంచ్ దేగం సంజీవ్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రభుత్వం సూచిం చిన మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదన్నారు. సన్న బియ్యం వంట చేస్తే ఉడికిన తర్వాత అన్నం దొడ్డుగా మారుతుందని విద్యార్థులు, ఉపాధ్యాయులు చెప్పారు. ఇదీ వారం పది రోజుల నుంచి మాత్రమే ఇలా అన్నం దొడ్డు అవుతుందన్నారు. బియ్యాన్ని పరిశీలిస్తే మాత్రం సన్నగానే కని పిస్తున్నాయని సర్పంచ్ సంజీవ్ చెప్పారు. ఆ తర్వాత తహసీల్దార్ సైతం భోజనాన్ని పరిశీలించారు.

చిన్నారుల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

ధర్పల్లి: ఆరోగ్య తెలంగాణనే ప్రభుత్వ ధ్యేయమని హొన్నాజిపేట్ సర్పంచ్ కృష్ణ అన్నారు. సోమవారం మండలంలోని హొన్నాజిపేట్ గ్రామంలో రూబెల్లా వ్యాక్సిన్‌ను ఆయన ప్రారంభించారు. 15ఏళ్లలోపు చిన్నారికి రూబెల్లా వ్యాక్సిన్‌ను తప్పకుండా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు.

టెన్త్ టాపర్‌కు రూ.10వేల చెక్కును అందించిన డి.శ్రీనివాస్

డిచ్‌పల్లి: మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన కంచెట్టి వైభవ్ ఇటీవల పదో తరగతి పరీక్షలో 9.7 ఉత్తీర్ణత సాధించి టాపర్‌గా నిలిచి నందుకు మున్నూరుకాపు సంఘం సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యుడు డి.శ్రీనివాస్ 10వేల రూపాయల చెక్కును అందజేసి విద్యార్థిని అభినందించారు. వైభవ్ ఇంటర్, డిగ్రీలో రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబర్చాలని డీఎస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆకుల లలిత, మే యర్ ఆకుల సుజాత, మున్నూరుకాపు సంఘం సభ్యులు దారం సాయిలు, శంకర్, కంచెట్టి గంగాధర్, వెంకులు, రఘు, తదితరులు పాల్గొన్నారు.

మాఫీ ఇనాం భూమిపై ఓఆర్‌సీ జారీ

నిజామాబాద్ రూరల్: మండలం సారంగపూర్‌లోని సర్వే నం. 25, 1.03 ఎకరాల మాఫీ ఇనాం భూమిని సారంగపూర్‌వాసి ఎండీ మన్సూర్ అహ్మద్‌కు ఓఆర్‌సీ జారీ చేయాలని ప్రతిపాదనలు సమర్పించారు. ఎవరికైన అభ్యంతరాలుంటే 15 రోజుల్లో ఓఆర్‌సీ కార్యాలయం నిజామాబాద్‌లో ఫిర్యాదు చేయాని ఆర్‌డీవో తెలిపారు.

బ్రహ్మంగారి ఆలయంలో ప్రత్యేక పూజలు

డిచ్‌పల్లి: మండలంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంతో పాటు శివాలయంలో సోమవారం శ్రావణమాసం అమావాస్య చివరి సోమవారం కావడంతో ఆలయంలో భక్తులు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి ఆలయ చైర్మన్ రావుల బ్రహ్మానందం, సర్పంచ్ ఈదర కస్తూరి, ఉపసర్పంచ్ సోమనాథ్, నాయకులు నాగార్జున, నాయుడు ఆంజ నేయులు, నాగేశ్వర్‌రావు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య

మోపాల్: మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఎడ్లపొలాల అమావాస్య పండుగను రైతులు ఘనంగా జరుపుకున్నారు. ఎడ్లకు శుభ్రంగా స్నానం జరిపించారు. కొత్త దుస్తులను ధరింపజేసి వాటికి వివిధ రంగాలతో అలంకరించారు. ఎడ్లకు జోళ్ల, ముక్కుతాడు, గజ్జెలు, మెడకు జోళ్లతో ముస్తాబు చేశారు. అనంతరం గ్రామంలో ఎడ్లను ఊరేగించారు. పలు గ్రామాల్లో ఎడ్లకు వేడుకగా కల్యాణాలు జరిపారు. ఎడ్లకు ప్రీతికరమైన నైవేద్యాలను సమర్పించుకున్నారు. పశుపాడి పంటలతో చల్లగా ఉండాలని వేడుకుంటూ బసవన్నలను వేడుకున్నారు.

రూరల్‌లో..

నిజామాబాద్ రూరల్: రూరల్ మండల పరిధిలోని గ్రామాల్లో ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య పూజలను నిర్వహించారు. పొలంపనుల్లో ఎంతో సహాయపడిన బసవన్నలకు ప్రత్యేక పూజలు చేశారు. బసవన్నలకు స్నానాలు చేయించి కొత్తదుస్తులు, రంగులతో ముస్తాబు చేశారు. గ్రామాల్లో బసవన్నలను ఊరేగింపు చేశారు.

గిరిజన తండాలో ఘనంగా తీజ్ పండుగ

మోపాల్: మండలంలోని అమ్రాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొక్యనాయక్ తాండా, అమ్రాబాద్ గ్రామాలలో సోమవారం గిరిజన యువతులు తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. వారం రోజుల పాటు గిరిజన యువతులు భక్తిశ్రద్దలతో సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాతాలను పూజిస్తారు. వారం రోజుల అనంతరం బుట్ట మొలకెత్తిన వరి మొక్కలను తండాలో ఉన్న చెరువులో నిమజ్జనం చేశారు. గిరిజన యువతులు నిర్వహించే ఈ పండుగలో వారి కుటుంబ సభ్యులందరూ పాల్గొంటారు. వర్షా లు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండడంతో అందరూ సంతోషంగా ఉండా లని, భక్తిశ్రద్ధలతో పూజిస్తారని తండా పెద్దలు పేర్కొన్నారు.

వర్షానికి కూలీపోయిన పెంకుటిల్లు

మోపాల్: మోపాల్ గ్రామంలో భారీ వర్షంతో గ్రామానికి చెందిన రవి పెంకుటిల్లు ఆదివారం రాత్రి కూలీపోయిందని బాధితుడు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశాడు. రెండు, మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలతో పెంకుటిల్లు కూలీపోయిందని అధికారులకు రవి వివరించారు. ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చేవిధంగా చూడాలని కోరారు.


వర్షానికి కూలిపోయిన పెంకుటిల్లు

హలో..హలో.. వర్ని అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036919	ఏవో	8886613142	పశువైద్యాధికారి	7801080570
ఎంపీడీవో	9989050851	ప్రత్యేకాధికారి	9492555341	ఎస్ఐ	9440795432
ఏడీఏ	8886612719	వైద్యాధికారి	9912075239	ట్రాన్స్‌కో ఏఈ	9440811651
ఏపీఎం	8790990141	పీహెచ్‌సీ	9963306050	ట్రాన్స్‌కో ఏఈ (చందూరు)	9440814943

‘తట్టు, రూబెల్లాను తరిమికొట్టాలి’

రుద్రూరు: తట్టు, రూబెల్లా టీకాలపై వదంతులను నమ్మొద్దని స్థానిక ఆసుపత్రి డాక్టర్ అబ్దుల్ అజీమ్ అన్నారు. స్థానిక ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులకు సోమవారం తట్టు, రూబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీకాలు వేసుకున్నవారికి పిల్లలు పుట్టరని కొన్ని వర్గాల నుంచి వస్తున్న వదంతులను నమ్మొద్దని, టీకాలు వేసుకోకుంటే భవిష్యత్‌లో పిల్లలు రోగాలబారిన పడే అవకాశముంటుందన్నారు. తట్టు, రూబెల్లా వ్యాధిని తరిమికొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. దీంతోపాటు అంబం (ఆర్) గ్రామంలో పిల్లలకు టీకాలను వేశారు. సర్పంచ్ ఇందూరి చంద్రశేఖర్, డబ్ల్యూహెచ్‌వో పర్యవేక్షణాధికారి కృష్ణయ్య, ఆసుపత్రి సూపర్‌వైజర్ రవి, ఉర్దూ మీడియం పాఠశాల హెచ్‌ఎం ఆయేషా, అంబం పాఠశాల హెచ్‌ఎం శ్రీరాం, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, ప్రతిమ, హీరా పాల్గొన్నారు.

కోటగిరి: మండలంలోని కొడిచర్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా టీకాలను వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఈర్వంత్ మాట్లాడుతూ, పాఠశాలలో వందమంది విద్యార్థులకు టీకాలను వేశామన్నారు. అంగన్‌వాడీ కేంద్రం, గ్రామంలో పదిహేనేళ్లలోపు విద్యార్థులకు ఈ టీకాలను వేస్తున్నామని తెలిపారు. హెచ్‌ఎం నరేందర్, కార్తీక్, ప్రభాకర్‌రావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

‘లయన్స్ సేవలు అభినందనీయం’

బోధన్ టౌన్: లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా నిరోధక టీకాలను వేయించేందుకు చేస్తున్న సేవలు అభినందనీయమని మున్సిపల్ చైర్మన్ నంపల్లి ఎల్లమయ్య అన్నారు. పట్టణంలోని సాయిప్రసన్న పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి, వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మీజిల్స్, రూబెల్లా నిరోధక టీకాలను వేశారు. పదిహేనేళ్లలోపు ప్రతీఒక్కరికి ఈ టీకాలను వేయించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విద్య, హెల్త్ సూపర్‌వైజర్ నిర్మల, లయన్స్ ప్రతినిధులు ఐఆర్.చక్రవర్తి, ఎంవీ.రమణారావు, ప్రకాష్, మొయినొద్దీన్, ముత్తయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు సాలూరకు ఎంపీ కవిత రాక

బోధన్: మండలంలోని సాలూరకు ఈ నెల 23న ఎంపీ కల్వకుంట్ల కవిత రానున్నారని టీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి షకీల్ తెలిపారు. సాలూరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొననున్నారన్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులు, గోదాం ప్రారంభోత్సవం, రీడింగ్ రూమ్, ఇతర అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొననున్నారని ఆయన చెప్పారు. ఎంపీతో పాటు ఎమ్మెల్యే షకీల్ హాజరవుతారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరుకావాలని కోరారు.

స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

● డీఆర్‌డీఏ పీడీ వెంకటేశం

బోధన్ రూరల్: డ్వాక్రా సంఘాల మహిళలు స్త్రీనిధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ వెంకటేశం అన్నారు. స్థానిక మండల పరిషత్‌లోని మహిళా సమాఖ్య భవనంలో సోమవారం ఏర్పాటుచేసిన డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. అనంతరం గ్రామస్థాయి రికార్డులను పరిశీలించి గ్రేడింగ్‌పై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రాచయ్య, బోధన్, ఎడపల్లి, రెంజల్, నవీపేట, కోటగిరి, వర్ని, రుద్రూరు మండలాల ఏపీఎంలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

వాటర్‌గ్రిడ్ పనులతో తాగునీటి పైపులైన్లు ధ్వంసం



కోటగిరిలో ధ్వంసమైన తాగునీటి పైపులైన్

కోటగిరి: మిషన్ భగీరథ పథకం కింద చేపడుతున్న పైపులైన్ పనులు ఇష్టారాజ్యంగా కొనసాగుతున్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయి. వాటర్‌గ్రిడ్ పనులతో గ్రామంలో ఉన్న తాగునీటి పైపులైన్లు ధ్వంసమవుతున్నాయి. మండల కేంద్రంలో గత వారం రోజులుగా వాటర్‌గ్రిడ్ పనులు ఇష్టారాజ్యంగా చేపడుతుండడంతో మిర్జాపూర్‌కాలనీలో పంచాయతీ పైపులైన్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో పదిరోజులుగా కాలనీవాసులకు తాగునీటి సమస్య ఏర్పడింది. ఇటు గ్రామపంచాయతీ అధికారులు సైతం తాగునీటి సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ కాలనీవాసులు ఆరోపించారు. సోమవారం ఈ విషయమై కాలనీవాసులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లగా, వాటర్‌గ్రిడ్ పనులు తమకు సమాచారం లేకుండానే ఇష్టారాజ్యంగా చేపడుతున్నారని, ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ స్వరూప కాలనీవాసులకు వివరించారు. తమకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కాలనీవాసులు కోరారు. సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

బోధన్ రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం 51వేల రూపాయల కల్యాణలక్ష్మి చెక్కును రేణుకకు డిప్యూటీ తహసీల్దార్ రాంబాబు, కౌన్సిలర్ మీర్‌నజీర్ అలీ అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంజీవ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

బోధన్ సెషన్స్ కోర్టు అడిషనల్ పీపీగా శ్రీనివాస్‌రావు



బోధన్: బోధన్ సెషన్స్ కోర్టు అడిషనల్ పీపీగా ఎం.శ్రీనివాస్‌రావును నియమిస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన మూడేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు. శ్రీనివాస్‌రావును అడిషనల్ పీపీగా నియమించినందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావుదేశాయ్ అభినందనలు తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన ఎంపీ కవిత, ఎమ్మెల్యే షకీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎత్తొండలో రెవెన్యూ గ్రామసభ

కోటగిరి: మండలంలోని ఎత్తొండలో సోమవారం రెవెన్యూ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ విఠల్ మాట్లాడుతూ, గ్రామంలో మొత్తం 992 మంది రైతులు పట్టాదారులు ఉండగా, 912 మంది రైతుల రికార్డులను పరిశీలించామన్నారు. రెవెన్యూ రికార్డుల్లో 196 తప్పులను గుర్తించామని పేర్కొన్నారు. రెవెన్యూ రికార్డులను సరిచేసేందుకు రైతులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్, రెవెన్యూ కార్యదర్శి పండరి, రైతులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలీసాగర్‌లో ప్రేమజంటకు కౌన్సెలింగ్

ఎడపల్లి: మండలంలోని అలీసాగర్ ఉద్యానవనానికి సోమవారం వచ్చిన ఇరువర్గాలకు చెందిన ఓ ప్రేమజంట విషయమై స్థానిక యువకులు అభ్యంతరం వ్యక్తం చేసి, పోలీసులకు అప్పగించారు. విషయం తెలుసుకుని అక్కడికి చేరుకున్న ఎడపల్లి పోలీసులు రెండు వర్గాలకు చెందిన ప్రేమజంటను స్టేషన్‌కు తరలించారు. అమ్మాయి తండ్రిని పిలిపించి బోధన్ రూరల్ సీఐ, ఎస్ఐలు ప్రేమజంటకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇరువర్గాల పెద్దలతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరించామని ఎస్ఐ ఆసిఫ్ వివరించారు.

‘రైతు సమగ్ర సర్వే వివరాలను అప్‌లోడ్ చేయాలి’

బోధన్ రూరల్: రైతు సమగ్ర సర్వే వివరాలను అప్‌లోడ్ చేయించాలని జిల్లా వ్యవసాయాధికారులు కిరణ్మయి, వాజిద్ హుస్సేన్ అన్నారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సోమవారం బోధన్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, భూసార పరీక్షా ఫలితాలను రైతులకు అందించాలన్నారు.

ఘనంగా ఎడ్ల పొలాల అమావాస్య



బోధన్‌లో ఎడ్ల పొలాల అమావాస్య పండుగ నిర్వహిస్తున్న స్థానికులు

బోధన్/బోధన్ రూరల్: స్థానిక హనుమాన్ ఆలయ ప్రాంగణంలో సోమవారం ఎడ్ల పొలాల అమావాస్యను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఎడ్లను అలంకరించి బాజాభజంత్రీలతో ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చి, పూజల అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. వేదపండితులు ప్రవీణ్ మహరాజ్ ఆధ్వర్యంలో కొనసాగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుమ్ముల అశోక్‌రెడ్డి, శివాలయం కమిటీ చైర్మన్ పాలేవార్ సాయినాథ్, ఈవో వేణు, సిబ్బంది సుధాకర్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని సాలూర, సాలూరక్యాంపు, ఆచన్‌పల్లి, చిన్నమావంది, పెద్దమావంది, పెగడాపల్లి, సంగం, మినార్‌పల్లి, భవానీపేట, కొప్పర్గ, హంగర్గ, ఊట్‌పల్లి, అమ్దాపూర్ గ్రామాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. అల్లె రమేష్, ఇల్తెపు గంగారాం, రాజేశ్వర్‌పటేల్, ఇల్తెపు రమేష్, బుద్దె లక్ష్మణ్, డీ.సంతోష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

వర్ని: మండలంలో సోమవారం పొలాల అమావాస్యను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా ఎద్దులను అలంకరించి హనుమాన్ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మట్టితో చేసిన ఎద్దులు ఆకట్టుకున్నాయి.

కోటగిరి: మండలంలో సోమవారం పొలాల అమావాస్యను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సంప్రదాయబద్ధంగా ఎద్దులను అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. హనుమాన్ ఆలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయించారు.

ఎడపల్లి: ఎడ్లపొలాల అమావాస్యను మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎడ్లను అలంకరించి స్థానిక హనుమాన్ మందిరాల చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. అనంతరం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు.

రుద్రూరు: మండలంలోని అంబం(ఆర్) గ్రామంలో సోమవారం పొలాల అమావాస్యను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. రైతులు తమ ఎడ్లను అలంకరించి గ్రామంలో ఊరేగించి, హనుమాన్ మందిరం వద్ద ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో కూడా ఘనంగా వేడుకలు నిర్వహించారు. అంబం(ఆర్)ఎంపీటీసీ పట్టెపు రాములు, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శానం భీంరావు, ఉపాధ్యక్షుడు కోర్వ సాయిలు, గొల్ల సాయిలు, కుర్లెపు గంగాధర్, పట్టెపు హన్మాండ్లు, మంత్రి నర్సయ్య పాల్గొన్నారు.

మట్టి ఎద్దులతో ఊరేగింపు

నవీపేట: గతంలో పొలాల అమావాస్య రోజున సాయంత్రం వేళ నవీపేటలో వందకు పైగా ఎద్దుల జతలతో ఊరేగింపు జరిపేవారు. ప్రస్తుతం గ్రామంలో ఒక్క ఎద్దుల జతకూడా అందుబాటులో లేకపోవడంతో ఆనవాయితీని కోల్పోకుండా గ్రామపెద్దలు మట్టి ఎద్దులను ఊరేగించారు. ఎద్దుల పోషణ భారంగా మారడంతో క్రమంగా రైతులు తమ ఎద్దులను అమ్ముకోవడంతో గ్రామంలో ప్రస్తుతం ఒక్క ఎద్దుల జత కూడా అందుబాటులో లేకుండా పోయింది. ఆనవాయితీ కోల్పోకుండా గ్రామపెద్దలు మట్టి ఎద్దులను ఊరేగించి హనుమాన్ మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. ఉప సర్పంచ్ తెడ్డు పోశెట్టి, ఎంపీటీసీ సూరిబాబు, ఏఎంసీ డైరెక్టర్ పృథ్వీరాజ్, రాంరెడ్డి, రాజరెడ్డి, లోకం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

కోటగిరి: మండలంలోని ఎత్తొండ ప్రాథమిక పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజనాన్ని తహసీల్దార్ విఠల్ తనిఖీ చేశారు.

పోస్టల్ సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు

పెద్దబజార్: జిల్లాలో గ్రామీణ డాక్ సేవకుల సమ్మె సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు పోస్టల్ సేవల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశామని తపాల శాఖ సీనియర్ సూపరింటెండెంట్ సుచిస్మిత్ స్వెయిమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాతాదారులు, ప్రజలు తమ గుర్తింపు కార్డులను చూపించి, వారి పిన్‌కోడ్ ఆధారంగా ప్రధాన తపాల కార్యాలయంలో వారికి వచ్చే రిజిస్టర్ పోస్టులను తీసుకోవచ్చునని తెలిపారు. స్పీడ్ పోస్ట్ ఉత్తరాల బట్వాడా పొందవచ్చునని ఆమె తెలిపారు. తపాల శాఖ లో ఎస్‌బీ, సుకన్య సమృద్ధి ఖాతాలకు సంబంధించిన లావాదేవీ లన్నీ ఆన్‌లైన్‌లో చేసుకోవాలని తెలిపారు. ఖాతాదారులు ఉప తపాల కార్యాలయంలో గానీ, ప్రధాన తపాల కార్యాలయంలోగానీ డబ్బులు జమ చేసుకోవచ్చునని తెలిపారు.



నగరంలో గుంతలమయంగా మారిన రహదారులు



జర దేఖో..



ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నరకానికి నకల్లుగా నగర రోడ్లు

- కొద్దిపాటి వర్షానికే రోడ్లపైకి నీరు
- బురదమయంగా మారిన రోడ్లు
- పట్టించుకోని అధికారులు

సుభాష్‌నగర్: నగర రోడ్లు నరకానికి నకల్లుగా మారాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పుణ్యమా అని రోడ్లన్నీ గుంతలుగా మారాయి. వాహనదారులు ఈ గుంతలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గుంతల్లో నీరు చేరి గుంతలు కనబడకుండా వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులు కొన్ని ప్రదేశాల్లో పూర్తిచేసి చాలా రోజులు అవుతున్న ఆరోడ్లను అలాగే వదిలేశారు. వర్షం వచ్చినప్పుడు గుంతల్లో నీరుచేరి ఇబ్బందులు పడుతుంటే మాములు సమయాల్లో రోడ్లపై పోసిన సిమెంట్ మొరం కళ్లలో పడి ప్రయాణికులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇలా చాలా రోజులుగా కొనసాగుతున్న మున్సిపల్ అధికారులుకాని, రోడ్డు భద్రత అధికారులుగాని పట్టించుకోవడంలేదు. పనిపూర్తయిన రోడ్లలో ట్రాఫిక్ ఇబ్బందులు అలాగే కొనసాగుతున్నాయి. ప్రయాణికుల ఇబ్బందులను పట్టించుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీనివల్ల అనారోగ్యాల పాలవుతున్న పాలకులు, అధికారులు మాత్రం తమకు ఏమీ పట్టదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కాలనీలు కొద్దిపాటి వర్షానికే రోడ్లన్నీ వర్షంతో నిండిపోతున్నాయి. మోకాలు లోతు నీరు వచ్చి వాహనదారులను, పాదాచారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. డ్రైనేజీల నుంచి వచ్చిన నీరుకావడంతో మురికినీటిలో నడవాల్సి వస్తుంది. దీంతో ప్రజలు ఆనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఉంది. మురికినీరు వదిలిన బురదమొత్తం రోడ్లమీద ఉండడంతో కాలినడకన పోయేవారికి ఇబ్బందిగా మారింది. డ్రైనేజీ సమస్యలు చాలా రోజులుగా ఉన్న అధికారులు పట్టించుకోవడంలేదు. కొద్దిపాటి వర్షానికే రోడ్లు రహదారులపైన మోకాలులోతు నీరు నిలుస్తుంది. ముఖ్యంగా నగరంలోని తిరుమల థియేటర్ రోడ్డులోని వైన్స్‌షాప్ వద్ద, తిరుమల, నిఖిల్ సాయి వైన్స్‌ల వద్ద, ప్రగతి ఆసుపత్రి వద్ద, ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోతుంది. ఒక్క రోజు వరకు ఈ నీరు వెళ్ళడంలేదు. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్‌కూడా అంతరాయం ఏర్పడుతుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయిన రోడ్లను బాగుచేయాలని నగర ప్రజలు కోరుతున్నారు. వర్షం నీరు రోడ్లపైన ఆగకుండా డ్రైనేజీ వ్యవస్థను బాగుచేస్తేతప్ప నగర ప్రజల అవస్థలు తీరవని వెంటనే అధికారులు వీటిపై దృష్టి సారించి రోడ్లను, డ్రైనేజీని బాగుచేయాలని కోరుతున్నారు.

రోడ్లను వెంటనే బాగు చేయండి

- రమేశ్, ప్రైవేటు ఉపాధ్యాయుడు

నగరంలో రోడ్లు అధ్వానంగా మారాయి. ఈ రోడ్లపైన ప్రయాణించాలంటే ఇబ్బందిగా ఉంది. నగర రోడ్లను వెంటనే బాగుచేయాలి. చిన్నపాటి వర్షానికే నీరు, బురద చేరుతుంది. నడవాలంటే ఇబ్బందిగా ఉంది. డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి. తరచూ వాహనాలు పంక్చర్లు అవుతున్నాయి. వర్షాకాలం కావడంతో నడవడానికి కూడా పాదచారులు ఇబ్బంది ఏర్పడుతుంది.

'విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా

బస్సు సౌకర్యం కల్పించాలి'

సుభాష్‌నగర్: విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వ ర్యంలో ఆర్టీసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కళాశాల సమయాలు ఉదయం, సాయంత్రం పూటా సమయాల్లో బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు కల్పన, సురేశ్, సాయితేజ, తారాచంద్, అనిల్, ప్రణయ్, లక్ష్మీ, రమేశ్‌చారి, సౌజన్య, సుశీల్, అమూల్య పాల్గొన్నారు.

రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించాలని వినతి

నిజామాబాద్ అర్బన్: ప్రస్తుతం ప్రాధాన్యత ఉన్న కోర్సుల్లో ఐ టీఐకి ఉన్న డిమాండ్ దృశ్యా సీట్లను పెంచి రెండో కౌన్సిలింగ్ ని ర్వహించాలని ఐటీఐ ప్రిన్సిపాల్‌కు సోమవారం గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో 12 కోర్సులకు 2వేల సీట్లు మాత్రమే కేటాయించారని ఇంకా ఆసక్తిగల విద్యార్థులు ఉన్నారన్నారు. మొదటి దశ కౌన్సిలింగ్ నిర్వహించి దాదాపు 20 రోజులు గడుస్తున్నా రెండవ విడత కౌన్సిలింగ్ నిర్వహించకపోవడం బాధాకరమన్నారు. ప్రిన్సిపాల్‌ను కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసునాయక్, నగర నాయకుడు సర్దార్, వినోద్, రమేష్ పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యూఐ జాతీయ శిబిరానికి హాజరైన విపుల్‌గౌడ్

నిజామాబాద్ అర్బన్: ఎన్ఎస్‌యూఐ జాతీయ స్థాయి శిక్షణ శిబిరానికి సోమవారం జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు విపుల్ గౌడ్ హాజరయ్యారు. న్యూఢిల్లీలో జరిగిన శిక్షణ శిబిరానికి దేశ వ్యాప్తంగా ఉన్న ఎన్ఎస్‌యూఐ నాయకులు హాజరయ్యారు. విద్యారంగ సమస్యలు, సంఘాన్ని ఏ విధంగా బలోపేతం చేయాలనే అంశాలపై రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు.

23న కబడ్డీ, ఖో ఖో పోటీలు



మాట్లాడుతున్న రాజేష్

పెద్దబజార్: భారతీయ జనతా యువమోర్చ నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలోని కలెక్టర్‌గ్రౌండ్‌లో ఉదయం 8గంటలకు కబడ్డీ, ఖోఖో పోటీలను నిర్వహిస్తున్నట్లు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేశ్ అన్నారు. సోమవారం నగరంలోని ప్రగతినగర్‌లోగల బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కబడ్డీ, ఖోఖో పోటీలను పండిత్ దీన్‌దయాల్, ఉపాధ్యాయ శతజయంతి సం దర్భంగా క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం బీజేవైఎం జాతీయ అధ్యక్షురాలు పూనమ్ మహాజన్ పిలుపుమేరకు జిల్లాలో పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం నగర అధ్యక్షుడు రోషన్‌లాల్‌బోరా అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర ప్రధాన కార్యదర్శి పబ్బ సాయిప్రసాద్, అసెంబ్లీ కన్వీనర్ చిన్నకారి నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

'షోయాబుల్లాఖాన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి'

ఇందూరు: నిజాం నిరంకుశ పాలనను ఎదిరించి తన పత్రిక ద్వారా ప్రజలకు అన్యాయాలను నిష్పక్షపాతంగా తెలియజెప్పిన జర్నలిస్టు షోయాబుల్లాఖాన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నరాల సుధాకర్ అన్నారు. తెలంగాణ జాగృతిఆధ్వర్యంలో సోమవారం షోయాబుల్లాఖాన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సుధాకర్ మాట్లాడుతూ నిజాం పరిపాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఉక్కుపాదం మోపి ప్రజలను హింసిస్తున్న తీరును తన పత్రికలైన రయ్యత్,ఇమేజ్, తేజ్‌ల ద్వారా ప్రజలకు తెలియజెప్పారన్నారు. తొలితరం జర్నలిస్టుగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఆయన స్ఫూర్తిని పత్రిక రంగంలో కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు అవంతి, లక్ష్మినారాయణ భరద్వాజ్, అపర్ణ,కులదీప్‌కుమార్, అనిల్‌కుమార్, హరీష్‌యాదవ్, శ్రీకాంత్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ ధర్నా

సుభాష్‌నగర్: విద్యార్థులకు సంఖ్యకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆర్టీసీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆర్టీసీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకుడు సుధాకర్ మాట్లాడుతూ ప్రతీ గ్రామం లో బస్సు సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కేజీ నుంచి పీజీ వరకు విద్యార్థులందరికి ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. కళాశాల సమయాలు ఉదయం, సాయంత్రంపూటా సమయాల్లో బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షురాలు కల్పన, సురేశ్, సాయితేజ, తారాచంద్, అనిల్, ప్రణయ్, లక్ష్మీ, రమేశ్‌చారి, సౌజన్య, సుశీల్, అమూల్య, తదితరులు పాల్గొన్నారు.

'పవన్ కల్యాణ్ అభిమానులు నిస్వార్థ సేవలు చేయాలి'



మాట్లాడుతున్న సంతోష్

పెద్దబజార్ : పవన్ కళ్యాణ్ అభిమానులు నిస్వార్థ సేవలు చేయాలని రాజకీయాల్లో పాల్గొనాలని మేధావులు, యువతీ, యువకులు ముందుకు రావాలని జన సేనాపార్టీ అధ్యక్షుడు పవన్ పిలుపునిచ్చారని పవన్ కల్యాణ్ జిల్లా యూత్ జనసేన పార్టీ సంతోష్ అన్నారు. సోమవారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 23న నగరంలోని శ్రావ్యగార్డెన్‌లో పవన్ కళ్యాణ్ అభిమానులు ని స్వార్ధ సేవలు చేయాలన్నారు. జిల్లాలో భాగంగా మేధస్సును వెలికితీసేందు కు వాళ్లకి వ్రాత పరిక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. స్పీకర్లు కంటెంట్‌తో రైటర్స్ ఆనలిసిస్ట్ విభాగంలో పనులు ఉంటాయన్నారు. వ్రాత పరీ క్షకు రానివారు ఏదైన విభాగంలో పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, అభిషేక్, ఆదిత్య, అన్వేష్, చారి, శ్రీధర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

అనాథకు దుప్పట్లు అందజేత

నిజామాబాద్ కల్చరల్: దీనస్థితిలో ఉన్న అనాథకు ఇందూరు యువత అండగా నిలబడి దుప్పట్లు, ప్లేట్లు అందజేసింది. సోమవారం నిజామాబాద్ నగరంలోని దుబ్బ కాలనికి చెందిన ఎన్‌టీఆర్ చౌరస్తా వద్ద ఉన్న దీన స్థితిలో ఉన్న అనాథలకు దుప్పట్లు, ప్లేట్లు, మందులను ఇందూ రు యువత అధ్యక్షులు సాయిబాబా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఆకాష్, ఆలూరి భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యనగర్‌లో షార్ట్ సర్క్యూట్.. పాడైన ఫ్రిడ్జ్‌లు, టీవీలు

సుభాష్‌నగర్: నగరంలోని ఆర్యనగర్‌లో సుమారు 9గంటల సమయంలో న్యూటల్ 11కెవి వైర్లు రెండు ఒక్కసారిగా తగలడంతో ఆర్యనగర్‌లోని ప్రాంతం అంతా చిమ్మచీకటి అయింది. ఒక్కసారిగా కరెంట్‌పోయి ఆ ఏరియాలో ఉన్న టీవీలు, ఫ్రిడ్జ్‌లు పాడైపోయాయి.